ఆంధ్ర సచిత్ర వారపత్రిక


11-7-80
90 పైసలు



విపుల కథా సాగరం

అపార సాగర జలధి అడుగున దాగివుండే ఆల్చిప్పలలోని ఆణిముత్యాల్ని సేకరించినట్లు ఈ విశాల విశ్వంలోని విభిన్న భాషల విశిష్ట కథలను సేకరించి ప్రచురిస్తుంది 'విపుల'. తెలుగు పాఠకులకు కథానికా ప్రపంచంలోని కొత్త కోణాలను పరిచయం చేస్తుంది విపుల. సరికొత్త రుచులను ఆస్వాద యోగ్యం చేస్తుంది విపుల. ఇంతవరకూ వెలువడిన 30 సంచికల లోనూ దాదాపు 500 వివిధ భాషల కథలను అచ్చ తెలుగులో అందజేయగలిగింది విపుల. ఆ కథలలో వెల్లివిరిసే వైవిధ్యం అనంతం. ఆ కథల ద్వారా పరిచయమైన విభిన్న ప్రాంతాలు అసంఖ్యాకం. ఆయా జాతుల విశిష్ట భాషా సాహిత్యాలు సుసంపన్నం. వాటి అందచందాలు తెలుగు పాఠకులకే ప్రత్యేకం. మరే భారతీయ భాషలోనూ తనకు సాటి రాగల పత్రిక లేని మేటి మాసపత్రిక విపుల.


విపుల



ప్రతి నెలా
1వ తేదీకి వెలువడే
విశ్వకథా విపంచి
'విపుల'

132 పేజీలు

125 పైసలే



పెన్సిళ్ళన్నీ ఆకారానికి సమానమే
కాని ఈ రకం మట్టుకు దీర్ఘకాలం వ్రాస్తాయి.

నటరాజ్ పెన్సిళ్ళు

గ్యారంటీ : చెక్కుతున్నప్పుడు విరగదు. ఎందుకంటే, దీని "బాండెడ్ లెడ్", మిగిలిన వాటి కంటె ధాటీగా పని చేస్తుంది. మరి పెన్సిల్ ఎంత తక్కువ విరిగితే అంత ఎక్కువ కాలం మన్ను-తుందన్న విషయం మీకు తెల్సుకదూ !



గ్యారంటీ: అతి మృదువుగా, అతినల్లగా వ్రాస్తుంది. ఎందుకంటె, నటరాజ్ అసమానమైన లెడ్ ఫార్ములా కలిగివుంది. మైక్రొనైజ్‌డ్ గ్రాఫైట్ మరియు క్లేల మిశ్రమము.

ఇంకా, అతి ప్రత్యేకమైన శ్రేణిలో అప్సరా పెన్సిళ్ళు ! రాయుటకు, రంగులు వేయుటకు, డ్రాయింగుకు మరియు గ్లాస్ మార్కింగ్ ల కొరకు.

నటరాజ్ దీర్ఘజీవంగల పెన్సిళ్ళు

హిందుస్థాన్ పెన్సిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 79 పాల్టన్ రోడ్, బొంబాయి 400 001.

OBM/4080/TL



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938—1972]
శుక్రవారం : 11-7-'80
రవుద్రనామ సం. నిజ జ్యేష్ఠ బ. చతుర్దశి
సంపుటము 73 : సంచిక 46
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 49-40
ఆరు మాసాల చందా రు. 24-70
విడి ప్రతి వెల 90 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :
నటి :— రాధిక
[ఫొటో : ఎస్. ఆర్. ఓ. మూర్తి]

పొదుపైనది



సూపర్ పవర్

చెక్

పొదుపు చేసే
శక్తివంతమైన డిటర్జెంట్ పౌడర్.

ప్రతి రోజూ మీరు ఎన్నో బట్టలు ఉతకాల్సి ఉంటుంది. అందుకు మీకు కావలసింది శక్తివంతమైనదే కాకుండా పొదుపు చేయగల డిటర్జెంట్ పౌడర్ మాత్రమే. తళ తళ లాడే తెలుపునిచ్చే చెక్ యొక్క సూపర్ పవర్ ఫార్ములా మీకు ఎంతో పొదుపు చేస్తుంది.


మరింత పొదుపుకోసం
చెక్‌తో ఉతకండి. తేడా చెక్ చేయండి

1 కి.గ్రా రూ 12 37 (పన్నులు అదనం)

amc/DIL/480E

సామాన్యుని సణుగుడు

"కొత్త" బజట్!



ఆర్థికమంత్రి ఆర్వీ


సంజయ్‌గాంధీ అంతటివాడు "దివంగ్" అన్న తర్వాత చరణ్‌సింగ్ కాదనే చెల్లుతుందా?- వాళిద్దరూ ఏమన్నా అనకపోయినా- ఆర్. వెంకట్రామన్‌గారు 1640 కోట్ల రూపాయల 'లోటు'తో '80-'81 సంవత్సరానికిగాను ప్రతిపాదించిన 'బజట్' మాత్రం "గడుసు" బజట్- మంచిదారి త్రొక్కిన బజట్ అని మామూలు మనిషి అనుకుంటున్న మాట.

"హా హా" కారాలు చేస్తున్న దేమోనని త్రిపాఠీగారి 42 కోట్ల చిల్లర మిగులు రైల్వేబజట్ నాశాకా దీని గురించి హడలి చచ్చారు జనం- కాని వెంకట్రామన్‌గారు మధ్య-తరగతి సామాన్యులు- చిన్న పిసరు ముట్టుకొని వదిలేశాడు. 282 కోట్లదాకా కొత్త పన్నులు వేశారు. ప్రత్యక్షంగా దెబ్బలు తగలకుండా- సగటు మనిషిని వదిలేయడమే గాకుండా, "వివిధభారతి" పెట్టి, టంగు టంగూ మంటూ తలనొప్పి ప్రకటనలు గుప్పించే డబ్బు గుంజుకోడం రేడియో వాళ్ళు మొదలెట్టిందగ్గర్నుంచీ- యించుమించు నష్ట పరిహారంగానా? అన్నట్టు లైసెన్సు యిచ్చేయండో, అంటూ జనం గోల చేస్తున్నారు- అమ్మయ్య- లైసెన్సులేని రేడియోలిక మీదట హాయిగా వినొచ్చును!! (థాంక్యూ సర్! ఆర్. వి. గారూ!)

బజట్ ఇరవై వేల కోట్లు లోటు 1417 కోట్లు అనేకన్నా- సామాన్యుడికి తెలిసిన రూపాయి- దమ్మిడీలు- పైసా లెక్కన చూసుకోడం హాయి- కేంద్రం సంపాదించుకోవలసిన ప్రతీ రూపాయికి ఆయా రంగాల నెలింపులిట్లా వుంటాయి. ఎక్సైజు సుంకాల ద్వారా 17 పైసలు, కస్టమ్సు సుంకాలమీద 14 పైసలు వసూలవుతాయి! కంపెనీల వాళ్ళు 7 పైసల దాకా టాక్సులు చెల్లించుతారు- రెండు పైసలు ఇన్‌కమ్ టాక్సు-రెండు పైసలు తక్కిన్నా టాక్సుల నుంచి వొస్తాయి. అప్పులు వసూలు చేసుకుంటే మరో 8 పైసలు కూడుతాయి. మరో 16 పైసలు పన్నుల రూపంలో గాక యితరత్రా వచ్చే ఆదాయం ద్వారా లభిస్తాయి- ఇంకా చిన్న పొదుపు మొత్తాల నుంచి, భీమా నిధుల నుంచి, ప్రావిడెండ్ 'ఫండ్' నుంచి, అంతర్జాతీయ ద్రవ్యనిధి ఋణాలు కూడ కలుపుకొని 18 పైసల దాకా సమకూరుతాయి! యింక చిల్లర మల్లర 'ఆదాయం' కావలసిన రూపాయిలో మరో 3 పైసలుంటుంది- పోతే యిదంతా కలిపి- 93 పైసలే అయింది- 7 పైసలు లోటు ఉండిపోయింది- దీన్ని పూడ్చటం- ఎట్లా? అన్నది మనకి అనవసరం- రూపాయి ఖర్చుకి 50 పైసలే ఆదాయం వస్తుంటే, మామూలు యిళ్ళలు సంసారాన్ని గుట్టు చక్కంగా నడిపేస్తోందా? లేదా? యీ పవిత్ర భారత దేశంలో- యింత పెద్ద గవర్నమెంట్- యీ మాత్రం 'లోటు'తో "రథం" ఎందుకు లాగలేదూ? దానికి మార్గాలు సవాలక్ష-

తపాలా కవరు మీద....

అక్షరాస్యులే చాలా తక్కువ. పెద్ద ఉత్తరాలు రాయడం అసలే అలవాటు లేదు మనవాళ్ళకి- ప్రేమలేఖలా? సినిమా డూయెట్‌లే చాలు- పొట్టిగా గట్టిగా కథలు చెపుతాయి- కవర్లు రాసేవాళ్ళు తక్కువేగాని- ఆ రాసే కొంచెం మంది కూడా 35 పైసలనంగానే మానేస్తారేమో?- "ఆర్వీ" గారు యిట్లాలో చిస్తే ఆ అయిదు పైసలు కూడా మినహాయించేస్తారని ఆశ ఒకటి ఉందింకా! నవలలు రాసే అమ్మాయిలకు మాత్రం



రైల్వే పోటు "బజెట్"

ఈ లాభం గూబల్లోకి అన్నట్టు — జనరల్ బజెట్ వల్ల ధరలు పెరగవు అను కుందికి వీల్లేకుండా త్రిపాఠీగారు 42 కోట్ల చిల్లర మిగులు బజెట్ అంటూ, ప్రయాణీకుల జేబుల మీద, సరకుల రవాణా మీదా కూడా గట్టి దెబ్బకొట్టారు — పైగా అయిదేళ్లయింది రైల్వే రేట్లు పెంచి — యింకా పెంచొద్దా? అని కోప్పడ్డట్టు మాట్లాడారు! అయ్యా! గవర్నమెంటు వారు కూడా మరీ చిల్లర కొట్టు శివయ్యలాగా — మాట్లాడితే ఎట్లా? వ్యాపారం చెయ్యడం కోసమా? రైల్వేలు, బస్సు మార్గాలు యివన్నీ సెంట్రల్ - స్టేట్ గవర్నమెంట్ల 'గుత్త'కి తీసుకొంట? అని మామూలు మనిషి ఏడుపుతోనే వస్తున్నాడు రూపాయికి ఐదు పైసలనుంచి 20 పైసల దాకా జనాల్ని అదనంగా పీడించడం న్యాయమా? నిజంగా రైల్వేలు యీ ఐదారేళ్లలోను పెరిగిన వ్యాపారాన్ని సక్రమంగా చేసుకుంటే యివాళ అవసరం అవుతుందా? అని మామూలు మనిషి వ్యధ! రేట్లు పెంచాలి అని రైల్వే వారి సిద్ధాంతమా?

డీసిల్ యింజన్లు, అవలీలగా "గూడ్సు"ని లాగేస్తున్నాయి ... బోలెడు 'ఎక్స్‌ప్రెస్' సూపర్ ఎక్స్‌ప్రెస్‌లు — అదనపు సౌకర్యాలతో, అదనపు ఆలశ్యంతో అడపా తడపా బొల్తా కొడుతూ పరిగెడుతున్నాయి. దేశసమైక్యత కోసం ఒక ప్రాంతాన్నుంచి మరో ప్రాంతానికి జనాలు మునుపటి కన్నా కొన్ని పదులరెట్లు ఎక్కువగా తిరుగుతున్నారు! సరుకులు లోగడ కన్నా ఎక్కువగా అటూ యిటూ రవాణా అవుతున్నాయి! అంచేత రైల్వేలో "ఓల్డ్ బ్యాండీ నాట్స్" విషయంలో మరింత నిఘా వేస్తూ, టిక్కెట్ లేని మహానుభావులకు రైల్వే "సిబ్బంది" వారిచ్చే అదనపు ఉదార సహకార సదుపాయాలు తగ్గించే చర్యలు — తీసుకుంటే రైల్వేవారికి — ప్రయాణీకుల టిక్కెట్ల రేటు తగ్గించే అవకాశం కూడా వస్తుందని ఒక అపోహ వుంది సామాన్యుడికి! ఏం? ధరలు ఎప్పుడూ పెరగాల్సిందేనా? యిదేం "వయస్సు" పోతేనా? అట్లా ముందుకెళ్ళడానికి. కాని ఏంచేస్తాం రైలు ప్రయాణాలు మానేయగలమా? — త్రిపాఠీగారు మన మాట వింటాడా?...

చిన్న తమాషా: వస్తుక్కాను మీద యిరవై కాదు అరవై పైసలు వేసినా, అందులో ప్రయాణం చేసేవాళ్ళల్లో చాలా మంది యల్. టి. సి. గాళ్ళూ, గవర్నమెంట్ అధికారులూ, పెద్ద ప్రజా ప్రతినిధులూ గనుక దాన్ని చెల్లించేది అయ్యా! మళ్ళీ గవర్నమెంటు వారే అవుతారు.... ఎందుకీ బదలాయింపు... దాన్ని అలాగే వదిలేయొచ్చును గాని త్రిపాఠీగారు మన మాట వింటాడా? — 19-6-'80

కష్టాలు తప్పవా?... చిన్న నవలలు రాయక పోతే తపాలా ఖర్చులు పెరిగి పోతాయి!

బీడీలు : సైకిళ్లు

సిగరెట్లు కాల్చేవాళ్ళు, బీడీలు పీల్చొచ్చు దాటి ధర పెరగదు — మోటార్ సైకిళ్ళు వదిలి సైకిల్ త్రొక్కుకోవచ్చు. యువతరం — ఏక్సిడెంట్లు కూడా తగ్గుతాయి! పెట్రోలు ఖర్చు మామూలుగా వున్నా పెట్రోలు మిగులుతుంది.

కాని మధ్య తరగతిలో కడుంగడు పేద కానివాళ్ళు, అట్లాగ అని అంత పెసరు "రిచ్" కూడా కాని మరో జాతి వుంది. నెలకీ పదిహేను వేలాదాయం కేవలం 'గీతం" "నాతం" లాంటి యితరాలేమీ లేవి, జీతగాళ్ళ జాతి వొకటి దేశంలో వుంది — ఆదాయం పన్ను రాయితీ "ప్రాతిపదిక మొత్తం" 10 వేలు చేసుంటే, యీ ప్రాణులు కూడా కొంత సుఖపడేవి! (అలాస్! అయ్యో!!)

ఏది యేమైనా, వెనుకటి కాంగ్రెసు బజెట్ల లాంటిది యిది కాకపోవటం చేత — ద్రవ్యోల్బణం మాట ఎట్లా వున్నా సగటు మనిషి జీవితంలో 'ఋణోల్బణం' తగ్గుతుందని వ్యాపారస్తులమీద — ఆశ పెట్టుకుని "హోప్" చేద్దాం! (వీ రా జీ)

ఉత్తరాలు

ముఖచిత్రం

13—6—80 తేదీన "రాజ్యలక్ష్మి" ముఖ చిత్రముతో దర్శన మిచ్చిన ఆంధ్ర సచిత్రవార పత్రిక మమ్మెంతో ఆకర్షించింది. ముఖచిత్రము పత్రికకే ఎట్రాక్షన్. ఈ వారం కథలు బాగున్నాయి. కార్టూన్స్ అంతగా బాగులేవు. ముఖ్యముగా కథలలో 'రంగుల రాట్నం' మాకునచ్చింది. కొత్త సీరియల్ "జీవిత గమ్యం" మమ్ముల్ని వూరించింది. కవితలలో వేరే వెరైటి కన్పించలేదు. 'పనస పండు' మా ప్రాంతీయులమైనా వాటి గురించి తెలుసుకొనలేకపోతిమి. "వంటలు" శీర్షికలో 'పల్లి శ్రీ నాగరాజు'గారు వాటి "కట్‌లెట్స్" చేయు విధానము మాకు తెలియజేశారు. వారికి మా ధన్యవాదాలు.

మొరిపల్లి బాబూరావు, నాగేశ్వరరావు [బైపల్లి]

సీరియల్

జీవిత గమ్యం కొత్త సీరియల్ మమ్మల్ని మొదట్లోనే ఆకట్టుకుంది. అనుభూతీ — అనుబంధం సీరియల్ ఇంటరెస్టుగా సాగుతోంది. కథలు చాలా బాగున్నాయి. కార్టూన్స్ ఈవారం ఏమంత బాగాలేవు. [13—6—80] న వెలువడిన పత్రిక మొత్తంమీద చాలా బావుంది.

హెచ్. శ్రీనివాసరావు, రాజేశ్వరి, సుధామోహన్, పార్వతి [బెండి]

ప్రశ్నావళి

పాపం! వీరరాజు అన్నకథ బాగుంది. ప్రశ్నావళి — శీర్షిక ఆసక్తికరంగా వుంది. ఈ మధ్య మధ్యపేజీల్లో కలర్స్ స్టిల్స్ వేయడం హైలైట్. బొమ్మల మహాభారతం ఇంట్రెస్టింగ్‌గావుంది. కార్టూన్స్ ఎక్కువగా ప్రచురించగలరు.

వై. హేమసుందర్‌రావు [డోర్నకల్]

కథలు

20—6—80 వ తేదితో, రతి ముఖ చిత్రంతో వెలువడిన మా పత్రికలోని 'డైరీలో ఒక కొత్త పేజీ' కథ నాకు నచ్చింది. 'పాపం! వీరరాజు' కథ గూడ బాగున్నది. సీరియల్స్ రెండూ చక్కగా సాగుతుంది. కార్టూన్స్ బాగున్నాయి. కథలు రెండు మాత్రమే వేశారు.

కె. నారాయణరావు [తాడిపత్రి]

* *

18—4—80 సంచిక కథలలో మధురక్షణాలు చాలా బాగుంది. రచయితగారు చక్కని స్టైల్లో అందరికీ అర్థమయ్యేలా వ్రాశారు. ఈ వారం సినిమా శీర్షిక పత్రికకే హైలెట్. ఈ మధ్య పత్రిక మంచి గెటప్‌లో వస్తోంది!!

అరవపల్లి లక్ష్మీరాజము, బేబిపద్మ [కమాన్ పూర్]

(58 వ పేజీ చూడండి)

వంటలు

మూలీ హల్వా

కావలసినవి : ముల్లంగి దుంపలు — ౹ కే. జి, పాలు — ½ లిటరు, నెయ్యి — పావు కే. జి, కిస్‌మిస్ — 1 తులం, ఏలకులు — అర తులం, జీడిపప్పు — 50 గ్రా, పంచదార అర కే. జి.

చేయు విధానం : మొదట ముల్లంగి దుంపలను శుభ్రంగా కడిగి కొబ్బరి మాదిరిగా తురుముకుని, తర్వాత దాన్ని బాగా పిండి నీటిని తీసేయాలి. తర్వాత నేయిలో వేయించాలి. బాగా వేగనిచ్చి, పాలుపోసి ఉడుకుతుండగా పంచదార వేయవలెను. ముద్దగా అయిన తరువాత నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్ వేసుకోవాలి. పైన ఏలకపొడి జల్లుకుంటే బాగుంటుంది. చల్లారిన తర్వాత మనకు నచ్చిన సైజులో కట్ చేసుకోవచ్చు.

గుమ్మడికాయ రొట్టె

కావలసినవి : గుమ్మడికాయ అరకేజీ (తీపిది), కొబ్బరి తురుము - కొంచెం, ఏలకులు అర తులం, వరిపిండి - 100 గ్రా, మైదా - చిన్న కప్పు, నెయ్యి - 150 గ్రా, ఉప్పు తగినంత.

చేయువిధానం: ముందుగా గుమ్మడికాయ పై తొక్కు తీసి, శుభ్రంగా కడిగిన తర్వాత, చిన్న చిన్న ముక్కలుగా తరగాలి. ఆతర్వాత కాస్త నీరు పోసి ముక్కలను మెత్తగా ఉడికించాలి. ఈ లోపల ఏలకల పొడి చేసుకోవాలి. మైదాపిండి, వరిపిండి, ఏలకపొడి ఉప్పు, కొబ్బరి తురుము ముద్దగా చేసుకుని ఉడికిన గుమ్మడికాయ ముక్కలతో పాటు కలిపి, మరుగుతున్న నెయ్యి పోసి కలియబెట్టాలి. తర్వాత బాణాలి దించుకుని, దానికి సరిపడే మూత పెట్టి మామూలు రొట్టె కాల్చుకున్న మాదిరిగా నిప్పులు పోసి కాల్చాలి. ఇది ఒరిస్సా వంటకం.

— మిసెస్ రావ్

సీరియల్

జీవితగమ్యం

శ్రీమతి యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

11

తరువాత విమలమ్మ ఆ ప్రక్క వాటా మరెవ్వరికి అద్దెకివ్వలేదు. మరికొన్ని సంవత్సరాలు కాల ప్రవాహంలో కొట్టుకు పోయాయి. కోమలికి పద్దెనిమిది సంవత్సరాల వయస్సు వచ్చింది. పి. యు. సి. పాసయింది. తరువాత మరి చదువలేదు. భాస్కర్‌కి ఇరవై మూడేళ్ళు వచ్చాయి. బి. ఎస్. సి. సెకండు క్లాసులో పాసయ్యాడు. ఆర్థిక స్తోమత లేక విశాఖపట్నం పంపించి ఎమ్. ఎస్. సి. చదివించలేక పోయింది విమలమ్మ. ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నాడు. గోపాలం చనిపోయాక వచ్చిన డబ్బంతా ఈ ఎనిమిదేళ్ళలో అయిపోయింది. అది విమలమ్మ ఎంతో కష్టంగా సంసారాన్ని నడుపబట్టి. చేతిలో చిల్లిగవ్వ లేదు. భాస్కర్‌కింకా ఉద్యోగం రాలేదు. తనను ఆదుకుందుకు బంధువులెవ్వరికి స్తోమత లేదు. ఒంటిమీదున్న బంగారాన్ని కరిగించడం మొదలెట్టింది.

జీవిత నాటకంలో ఎన్నో సీన్లు మారిపోయాయి. గోపాలం పోయిన అయిదు సంవత్సరాలకు గోపాలం అన్న బలరాం చనిపోయాడు. ఆ సంసారం దిక్కుమాలినదైపోయింది. అతడి పెద్ద కొడుకు ప్రభాకర్ ఎలాగో నానా కష్టాలు పడి చదివి బి. ఎ., బి. ఇడి. పాసయి సోంపేటలో స్కూలు మాష్టరుగా ఉద్యోగం చేస్తున్నాడు. అప్పటికి వాళ్ళ సంసారం ఒక గట్టుకు చేరింది.

విశ్వనాథం ఆరోగ్యం క్షీణించడంవల్ల, పెద్దవాడయిపోయాడు గనుక ఉద్యోగ విరమణచేసి ఇంటివద్దే ఉంటున్నాడు. కొడుకు సత్యం పొడవుగా, దృఢంగా ఎదిగేడుగాని చదువు అబ్బలేదు. స్కూలు ఫైనలు తప్పి మరి చదువుమీద శ్రద్ధలేక మానేసాడు. ఆఖరికి ఓ మోటారు షెడ్డులో మెకానిక్కు కుర్రాడుగా చేరాడు. వాళ్ళు నెలకు ఏభై రూపాయలిస్తారు. ఏదో వ్యాపకం, స్వ ఆర్జనన్నది ఉంటుందికదా అని విశ్వనాథం కాదనలేకపోయాడు.

విశ్వనాథం రెండో కూతురు గిరిజకు ఆ ఊర్లోనే ఓ సంబంధం చూసి పెండ్లి చేశాడు. ఆ కుర్రాడు ఏదో లారీ ట్రాన్స్‌పోర్టు కంపెనీలో గుమాస్తాగా పని చేస్తున్నాడు. మూడో అమ్మాయి సరోజ పద్దెనిమిదేళ్ళది. స్కూలు ఫైనల్ పాసయింది. చక్కనిది, బుద్ధిమంతురాలు. ఆ అమ్మాయిని భాస్కర్ కిచ్చి వివాహం చేద్దామని విశ్వనాథం కోరిక. విమలమ్మకు చెప్పే ఆమె మనస్ఫూర్తిగా అంగీకరించింది.

"భాస్కర్‌కి ఉద్యోగం రాగానే ముహూర్తం పెట్టించన్నయ్యా. నా కంత కన్నా కావల్సిందేముంది." విశ్వనాథం సంతోషించాడు. ఆ శుభదినం కోసం ఎదురు చూస్తున్నాడు.

రాఘవరావు మందుల వ్యాపారం బాగా అభివృద్ధి చెందింది. బాగా డబ్బు గడించాడు. తన వ్యాపకాలకు యలమంచిలి చిన్న ఊరయిపోయిందనీ, పైగా కొడుకును వాల్తేరులో ఇంజనీరింగ్ హాస్టలులో ఉంచడంవల్ల చాల డబ్బు ఖర్చయిపోతుందనీ, తన కుటుంబాన్ని నాలుగేళ్ళ క్రితం వ్యాపారంతో విశాఖపట్నంకు తరలించాడు.

రాఘవరావు కొడుకు శేఖర్ చాల తెలివైనవాడు. ఇంజనీరింగులో ఫస్టుక్లాసుతో డిగ్రీ పుచ్చుకున్నాడు. గత సంవత్సరమే కలకత్తాలో ఓ పెద్ద ఇంజనీరింగు కంపెనీలో మంచి ఉద్యోగంవచ్చింది. నెలకు ఆరు వందల జీతం. అప్పుడప్పుడు కాంతంకు విమలమ్మ ఉత్తరాలు వ్రాస్తుండేది. అంతగ జవాబులు రాకపోయినా, కోమలి చదువు పూర్తయింది. యుక్త వయస్సు వచ్చింది. శేఖర్‌కి ఉద్యోగమైంది. ఆ ఉపకారం చేస్తే తను జీవితాన్నెలాగైనా నెట్టుకుపోగలదు. ఆ ఆశతోనే కొడుకును కూతురుని తీసుకుని రాఘవరావింటికి విశాఖపట్నం వెళ్ళింది విమలమ్మ.

కాంతం ఆదరంగా పలుకరించి ఇంట్లోకి తీసుకుని వెళ్ళింది. ఇంట్లోని సామాన్లు, ఇంటి సంపదను చూపుతున్నాయి. రాఘవరావు పట్టిందల్లా బంగారం అవుతోంది. రాఘవరావు ఇప్పుడు క్లబ్బుల్లో కాస్త త్రాగడం మొదలెట్టాడు. అప్పుడప్పుడు ఖరీదైన హోటల్స్‌కి పోయి గర్ల్ ఫ్రెండ్స్‌తో, కాల్ గర్ల్స్‌తో జల్సాగా గడుపుతున్నాడు. పాటకచేరీలకు వెళ్తాడు. క్లబ్బు తరఫున నాట్యకత్తెలను తెప్పించి డాన్సు ప్రోగ్రాములు పెట్టిస్తున్నాడు. నాటకాలు ఆడిస్తున్నాడు. విశాఖలో కళాపోషకుడుగా కాస్త పేరును సంపాదించాడు. మందుల వ్యాపారంలో అంత డబ్బు ఎలా గడిస్తున్నాడో ఆ దేముడికి, రాఘవరావుకి బాగా తెలుసు. గిట్టని వాళ్ళు రాఘవరావు పడవల్లో వచ్చిన దొంగ సారా బుడ్లను చవగ్గా కొని తన మందుల కొట్లో నించి ఖరీదైన కస్టమర్లకు, స్నేహితులకు

జరిగిన కథ 4 : విమలమ్మ భర్త గోపాలం బ్యాంకులో హెడ్ అకౌంటెంటుగా పని చేస్తుంటాడు. వీరి పిల్లలు భాస్కర్, కోమలి. గోపాలం బావ రాఘవరావు విలాస పురుషుడు. ఉద్యోగంలో చేరిన దగ్గర్నుండి గోపాలం కూడబెట్టిన డబ్బును, వ్యాపారంలో నష్టమొచ్చిందనే నెపంతో రాఘవరావు నోటు వ్రాసి తీసుకుంటాడు. గోపాలం అన్న బలరాం కూతురు లక్ష్మి రామునాయుడిని ప్రేమిస్తుంది. అతనితో 'లేచి'పోతూ ఉత్తరం వ్రాసి పెట్టి పోతుంది. ఓ యాక్సిడెంట్‌లో గోపాలం మరణిస్తాడు. అతనికి వెనక తను వ్రాసిచ్చిన నోటును అపహరిస్తాడు రాఘవరావు. విమలమ్మ ఇంట్లో తనకుటుంబంతో అద్దెకుంటున్న ధనంజయరావు ఆమెను బలాత్కారం చేయబోగా, అతనిని ఇంటినుండి గెంటి వేస్తుంది.

మాత్రమే మించి ఖరీదుకు అమ్ముతున్నాడని అంటారు.

రాఘవరావు మధ్యాహ్నం భోజనానికి వచ్చినప్పుడు విమలమ్మను ముభావంగా పలుకరించి, ఊరుకున్నాడు. భోజనం కాగానే ఓ గంట పడుకుని మధ్యాహ్నం మూడు గంటలకు షాపుకు వెళ్ళిపోయాడు. మళ్ళీ రాత్రి పది గంటలకు వచ్చి కాస్త భోజనం చేసి పడుకున్నాడు. ఆనాడు అతడితో మాట్లాడడానికి విమలమ్మకు అవకాశమే దొరగలేదు.

తను వెళ్ళిన రోజునే విమలమ్మ తన రాకకు కారణం కాంతంతో చెప్పింది. కాంతం ఆదరంగా మా కోడలు పిల్లే అని కోమలిని దగ్గరగ కూర్చోపెట్టుకుంది. విమలమ్మకు కాస్త ఆశ కలిగింది. ఆ మరునాడు ఆదివారం కావటంచే రాఘవరావు ఇంటివద్దే ఉన్నాడు. సోఫాలో కూర్చుని పేపరు చదువుతున్న రాఘవరావు దగ్గరకు వెళ్ళి, ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చుని ఆ ప్రస్తావన తెచ్చింది. కాంతం ప్రక్కనే కూర్చుంది.

"అన్నయ్యగారూ! మిమ్మల్నో విషయం అడుగుదామని వచ్చాను."

రాఘవరావు నింపాదిగా పేపరు మడత పెట్టి ప్రక్కన టీపాయ్‌మీద పెట్టి—

"ఆ డబ్బు సంగతేనా? అంటే యింకా మీరు నా మాటను నమ్మలేదన్నమాట" అన్నాడు.

"అబ్బే! అదికాదు అన్నయ్యగారూ— మీ అంతటి వాళ్ళు తీర్చేసామంటే, నేను నమ్మకుండా ఉండగలనా చెప్పండి. ఆయనే ఏదో ఖర్చుచేసి, నాకు చెప్పడం మర్చిపోయుంటరు. ఆ డబ్బు సంగతి ఏనాడో నేను మర్చిపోయాను. నేను కాంతం వదినతో విన్ననే అన్నీ చెప్పాను. మీకు చెప్పే ఉంటుంది."

"కాంతం నాకేమీ చెప్పలేదు."

"చెబ్దామనే అనుకున్నాను— కాని వీలు దొరకలేదు." కాంతం గొణిగింది.

"అన్నయ్యగారు! మా కోమలి పి. యు సి. పాసయింది. మీ అబ్బాయి చదువుపూర్తయి ఉద్యోగమ్మొడయాడు. అమ్మాయిని తీసుకుని వచ్చాను. విన్నను మీరు చూశారుగా! మరి మనం మొదట్నుంచి అనుకుంటున్నట్లు ఈ సంబంధం చేస్తే బాగుంటుందని నా ఉద్దేశం. అదే మిమ్మల్ని కోరదామనివచ్చా."

రాఘవరావు ఏదో జోక్ విన్నట్లు నవ్వేసాడు.

"నీ కోరిక బాగానేఉందిగాని, పిల్లడికి పిల్ల నచ్చవద్దూ? ఎప్పుడో మనం ఎనిమిదేళ్ళ క్రితం అనుకున్న మాటలు ఇప్పుడు ఎలా వర్తిస్తాయి? బంధువులం గనుక కోడలుపిల్లా అని, అల్లుడూ అని పిల్చుకుంటాం. అంత మాత్రంచేత పెళ్ళిళ్ళు అయిపోతాయా చెప్పూ?"

"అలా అనేయకండి అన్నయ్యగారూ! అబ్బాయి శేఖర్ తప్పకుండా అమ్మాయిని ఇష్టపడతాడు. అమ్మాయిని చూశారుకదా! అమ్మాయి చక్కగా లేదూ? ఏం కాంతం వదినా?"

"అమ్మాయికేం, చక్కని బొమ్మ."


"నువ్వూరుకోవే! నీకేం తెలుసు బెండకాయంటి. చక్కదనంతో సరిపోదు."

"అన్నయ్యగారూ! మీ మనస్సులోనిది దాచకుండా చెప్పేయండి."

"మరేమీలేదమ్మా! అబ్బాయి కోసం చాలా కట్నాలు, కానుకలు ఇస్తామని చాలా సంబంధాలు వస్తున్నాయి."

"అన్నయ్యగారు— ఆయన కట్నమివ్వకుండా కోమలికి పెళ్ళి చేస్తానని అనేవారు గాని కట్నం లేకుండా ఎక్కడైనా పెండ్లి జరుగుతుందా చెప్పండి? ఆయన వెళ్ళిగాని నా దగ్గర ప్రస్తుతం డబ్బేమీ లేకపోయినా ఇంటిమీద అప్పుతెచ్చి అయిదువేలు కట్నంగా మీకిస్తాను— సరేనా?"

రాఘవరావు మళ్ళీ గలగలా నవ్వాడు.



"ఏమిటి అయిదు వేలిస్తావా? మా వాడికి వచ్చిన సంబంధాలు ఎలాంటివో తెల్సునా? చక్రధరరావుగారని సి. టి. ఓ. గారు మొన్ననే రాజమండ్రి నుండి వచ్చారు. ఒక్కర్తే కూతురు- పాతికవేలు కట్నమిస్తామన్నారు. ఆ మధ్య విజయవాడనుండి సంగీతరావుగారని ఆర్. టి. ఓ. గారు వచ్చారు. ఆయనకి ముగ్గురమ్మాయిలట. రెండవ అమ్మాయి నిస్తామన్నారు. ఇరవై వేలు కట్నం, అలకపాన్పుడు స్కూటరు ఇస్తామన్నారు. అట్లాంటిది నీ అయిదు వేలు ఏపాటిది చెప్పు?"

విమలమ్మ నీరుకారి పోయింది. ఆమె ఆశ గాలి తీసేసిన బుంగలా అయిపోయింది.

"అన్నయ్యగారూ! ఒకప్పుడు మీరు సహాయం కోరి వచ్చినప్పుడు, మేము మాకున్న శక్తినంతా కూడదీసుకుని మీకు సహాయం చేశాం. అప్పుడు మీరు వాగ్దానం చేశారు, తప్పకుండా కోమలిని మీ ఇంటి కోడలుగా చేసుకుంటామని. ఇప్పుడు మీరు ధనవంతులయ్యారు. నేను దిక్కుమాలిన దానినయ్యాను. మీరు నా యందు కరుణ చూపి, ఏలాగైనా కోమలిని మీ ఇంటి కోడలుగా చేసుకొని నాకీ బరువు తగ్గించండి. నాకున్న ఒక్క పిల్ల మీలాంటివాళ్ళింట్లో పడేస్తే, నాకెంతో తృప్తిగా వుంటుంది. మిమ్మల్ని ప్రార్థిస్తున్నా, నా మాట కాదనకండి."

"బాగుందమ్మా నీ వరస! డబ్బు అప్పిస్తే, మీ పిల్లను మా అబ్బాయికి చేసుకోవాలా? ఇదెక్కడి న్యాయం? ఇంతకూ మీరిచ్చిన డబ్బును మీకు తిరిగి పారేశాను కదా. అంతగా కావలసివస్తే, మీరు మాకు బంధువులు గనుక మీ అమ్మాయికి వేరే సంబంధం చూడండి! నేను ఓ వెయ్యి రూపాయలు సహాయం చేస్తాను."

విమలమ్మకు ఉక్రోషం, ఏడుపు ఒక్కసారి కలిగాయి. మరేమీ మాట్లాడకుండా లేచింది.

"అన్నయ్యగారూ! మీకు మా యందు ఇంతటి ఆదరణ ఉన్నందుకు మీకు నా నమస్కారాలు. మేము ఎంత దిక్కులేని వాళ్ళమైనా మీ వద్ద ముష్టెత్తి వెయ్యి రూపాయలు పుచ్చుకుని నా కూతురుకు పెండ్లి చెయ్యాల్సిన గతికాలలేదు—శలవు."

విమలమ్మ కోపంగా ఇంట్లోకి వెళ్లి తన పెట్టె తీసుకుని కూతురును, కొడుకుని వెంట బెట్టుకుని బస్సెందుకు పోయింది. కాంతం చీర చెరగుతో కండ్లు ఒత్తుకుంది. రాఘవరావు, 'శనిని ఇంతటితో వదిలించుకున్నా'నని తృప్తిగా నిట్టూర్చాడు.

12

విమలమ్మ పరిస్థితి నానాటికీ దిగజారింది. ఎంత జాగ్రత్తగా, పొదుపుగా వాడుకున్నా ఆ డబ్బంతా చదువులకు, ఇంటి ఖర్చుకు అయిపోయింది. పైగా ఒంటిమీదున్న నగలు మెల్లగా బజారు పాలయ్యాయి. ఆఖరికి చేతికి ఒక జత గాజులు మాత్రం మిగిలాయి. అవీ తీసేస్తే ఒప్పుకునేది లేదని కోమలి పట్టుబట్టడం వల్ల ఉంచింది. భాస్కర్ ప్రతి ఉద్యోగానికి దరఖాస్తు పంపిస్తున్నాడు గాని ప్రయోజనం కలుగలేదు.

విమలమ్మ ఆరోగ్యం దిగజారిపోయింది. ఆమె చింత ఎప్పుడూ కూతురు పెండ్లి గురించే. ఆఖరికి కొడుకు పట్టుదలవల్ల ఆ పక్కవాటా మళ్ళీ అద్దెకివ్వాల్సివచ్చింది. జనార్ధనస్వామని రాయపూరు పైన ఏదో స్టేషనులో, స్టేషను మాష్టరుగా రిటైరయ్యి, భార్యా, ఇద్దరు పిల్లలతో ఊరు వచ్చి విమలమ్మింట్లో భాగాన్ని ఎనభై రూపాయలకు అద్దెకు తీసుకున్నాడు. పెద్ద కొడుకు రెయిల్వేలోనే బిలాస్‌పూర్ దగ్గర ఏదో స్టేషనులో గూడ్సు క్లర్కుగా పని చేస్తున్నాడు. పెదఅమ్మాయికి మూడేళ్ళ క్రితమే వివాహం చేసాడు. రెండో అమ్మాయి శ్రీదేవి. పంతొమ్మిదేళ్ళ పిల్ల. పిల్ల ఛాయ తక్కువగాని కళగా, ఆకర్షణీయంగా ఉంటుంది. మంచి మాటనేర్పు కలది. ఆమె తమ్ముడు సారథి పదమూడేళ్ళ వాడు, ఎనిమిదో తరగతి చదువుతున్నాడు.

ఆ ఇంట్లో చేరిన వారం రోజులకు విమలమ్మకు ఆ వ్యక్తిమీద నమ్మకం కలిగింది. జనార్ధనస్వామి చాల ఉత్తముడు. విమలమ్మను 'అమ్మా' అని పిలుస్తాడు. ఎప్పుడూ భార్యకు భాగవతం, భారతం చదివి వినిపిస్తాడు. ఒక్కొక్కప్పుడు విమలమ్మను పిలిచి కూర్చోమంటాడు.

"చూడమ్మా! మనకు భగవంతునిమీద నమ్మకమున్నా, లేకపోయినా మనశ్శాంతి కోసం రామాయణ భారతాల వంటి పుస్తకాలు ఎంతో ఉపకరిస్తాయి. కష్ట వృష్టిలో, విపత్కాలో మన మన విలువల్ని బట్టి, మన తెలివితేటల ఔన్నత్యాన్ని బట్టి గోచరిస్తాయి. ఆత్మ పరిశీలన, సత్ప్రవర్తన, సత్‌చింత మానవునికి కల్యాణం. నా ఉద్దేశంలో మనకున్న పవిత్ర గ్రంథాలు రామాయణం, భారతం, భాగవతం, భగవద్గీత ఎంతో అవసరం. అందుచేతనే నేను చదువుతాను వినమ్మా!" అనేవాడు. ఆయనని, ఆయన భార్యను చూస్తుంటే విమలమ్మకు తన తల్లిదండ్రులు జ్ఞప్తికి వచ్చేవారు. అంతటి ఉత్తములు ఆ దంపతులు.

శ్రీదేవి ఎక్కువగా మాట్లాడేది కాదు. వెకిలిచేష్టలు చేసేదికాదు. మంచిగడుసరి. వాడిన ఒక్క మాట ఎంతో పదునుగా ఉంటుంది. ఆ ఇల్లంతా ఆ అమ్మాయి చేతిమీదే నడిచేది. కాని ఆ అమ్మాయికి అహం ఎక్కువ. తన తండ్రి రిటైరయి చాల డబ్బు తెచ్చేడని, తనకున్న బట్టలన్నీ చాల ఖరీదైనవని కోమలికి చెప్పేది.

భాస్కర్‌ని ఒకనాడు శ్రీదేవి పరీక్షగా చూసింది. చక్కనివాడే! ఫరవాలేదనుకుంది. చాల మెత్తనివాడు! మరీ మంచిదనుకుంది. బాగా ఆలోచించి ఓ పథకం తయారు చేసింది. విమలమ్మ గతంలో హేమలత

అగ్ని పర్వతాల నుంచి విద్యుత్

భూగర్భంలో ఉష్ణజల నిధులు పుష్కలంగా వున్న సోవియట్ దూర ప్రాచ్యంలోని ఉత్తర కాకసస్, కంచత్కా ద్వీపకల్పంలో, భారీ భూగర్భ థర్మల్ విద్యుత్ కేంద్రాలు నిర్మించబడతాయి. కంచత్కా ప్రాంతంలో అనేక అగ్ని పర్వతాలు వున్నాయి. వీటిని ప్రకృతి సహజమైన 'స్టీమ్ బాయిలర్లు'గా మార్చవచ్చునని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఇందుకోసం అగ్నిపర్వతం మీద రెండు బావులు త్రవ్వి, ఒక బావి ద్వారా చల్లని నీటిని లోపలకు పంపి, రెండవ బావిద్వారా ఉష్ణశక్తిని వెలికి తీస్తారు. ఇందువల్ల భూగర్భ థర్మల్ కేంద్రాలు ఎంతో ఇంధనాన్ని పొదుపు చేయడమే గాక, వాతావరణాన్ని సైతం కలుషితం చేయవు.

ఉద్దేశం కనిపెట్ట గలిగింది గాని, శ్రీదేవి ఊహల్ని గ్రహించలేక పోయింది.

శ్రీదేవి భాస్కర్‌కి చేరువవడానికి కొన్ని ప్రయత్నాలు నిగూఢంగా చేసింది. ఒకనాడు ఇంటికి కావల్సిన సామాన్లు కొనడానికని బజారుకు భాస్కర్‌ని వెంటతీసుకుని వెళ్ళింది. వస్తున్నప్పుడు ఒకే రిక్షాలో వచ్చారు. శ్రీదేవి తగులుతుంటే భాస్కర్‌కి అదోలా గుండేది. ఇంటివరకు రావడానికి ధైర్యం చాలక సమంకని వీధిమొదట్లో రిక్షా దిగిపోయాడు. మరోనాడు బజారులో భాస్కర్ ఎదురుపడితే బట్టల కొట్టులకు తిప్పింది. బట్టలు చూస్తున్నప్పుడు సహజంగా చేతులు తగిలించేది. మరోనాడు సినిమాకు ప్రోగ్రాం పెట్టింది సాయంత్రమాటకు. ఇంట్లో తను స్నేహితురాలుతో కలిసి వెళ్తున్నట్టు భాస్కర్‌కి వినిపించేటట్లు చెప్పింది. భాస్కర్ తన తల్లితో ఏదో స్నేహితుడితో పనుందని చెప్పి ముందుగ బయటకు వెళ్ళాడు. వీధి కొసను ఇద్దరు కలిసి రిక్షాలో సినిమాకి వెళ్ళారు. అలా దొంగతనంగా తిరగడంలో భాస్కర్‌కి ఓ థ్రిల్ కలిగేది. అందులోనే రొమాన్సుంది.

సినిమాలో ఏదైనా ప్రేమ సీను వస్తే భాస్కర్ భుజంమీద తల వాల్చేది. దీపాలార్పగానే భాస్కర్ చేతిని తన చేతిలోకి తీసుకునేది. భాస్కర్ సౌమ్యుడని శ్రీదేవి ఏనాడో పసిగట్టింది. అందుకే తనే ముందడుగు వేస్తేకాని ప్రయోజనం లేదని గ్రహించింది. అలాగని హేమలతలా అంత పచ్చిగా ప్రవర్తించడం ఆమె కిష్టంలేదు. చాలా నేర్పుగా తను ప్రేమించి, భాస్కర్ తనని ప్రేమించేటట్లు చేయడమే ఆమె ధ్యేయం.

ఇంట్లో మాత్రం చాలా ముభావంగా ప్రవర్తించేది, ఎవరికీ అనుమానం కలుగకుండా. భాస్కర్ క్రమేపీ శ్రీదేవి ఆకర్షణలో పడ్డాడు. శ్రీదేవి తెలివితేటలు, నేర్పరితనం, అందం భాస్కర్‌కి నచ్చాయి. ఆమెను ప్రేమించడం మొదలు పెట్టాడు. ఇద్దరూ అప్పుడప్పుడు సినిమాలకు వెళ్ళేవారు. ఒకనాడు బస్సులో రామతీర్థం వెళ్ళి రామాలయం చూసుకుని వచ్చారు.

ఓనాటి రాత్రి నూతిదగ్గర కాళ్ళు కడుక్కుందుకు భాస్కర్ వెళ్ళాడు. అప్పటికి శ్రీదేవి నీళ్ళుతోడుతోంది. శ్రీదేవిని ఆ మసక చీకట్లో చూస్తూ అలా నిల్చుండి

జీవితగమ్యం

పోయాడు. శ్రీదేవి మెల్లగా అంది - "ఏంటి! ఏమిటలా చూస్తూ, కొరుక్కు తినేసేటట్టు."

"ఏ బుగ్గల్ని చూస్తే నాకు చాలా కోరికగా ఉంది."

"అబ్బో - ఎంత ఆశ అబ్బాయి గార్కి."

బాల్చీతో నీళ్ళు తోడి వంగింది, భాస్కర్ [illegible] ఆ చిరు చీకటిలో భాస్కర్ ఆ పని చేసాడు

బుగ్గ ఒకచేత్తో రాసుకుంటూ - "ఏమా దొంగబుద్ధి?" అని [illegible] అక్కడినుంచి ఇంట్లోకి పారిపోయింది.

ఆనాటి నుండి భాస్కర్‌కి ధైర్యం వచ్చింది. వీలు చిక్కినప్పుడల్లా శ్రీదేవిని దగ్గరగా తీసుకుని ముద్దాడేవాడు. ఒకనాడు పెరటి గుమ్మంలోకి వచ్చి వాళ్ళిద్దర్నీ చూసింది అన్నపూర్ణమ్మ. వీళ్ళు ఆమెను చూడలేదు. ఆ నాటి రాత్రి అన్నపూర్ణమ్మ భర్తతో మెల్లగా ఆ విషయం చెప్పింది. "వాళ్ళిద్దరూ కౌగలించుకుంటున్నారండీ!" జగన్నాథస్వామి ఆమెను మెల్లగా ఊరడించాడు. "సరే నేను చూసుకుంటాలే, అనవసరంగా గోలచెయ్యకు సుమా!"

రెండు రోజుల తరువాత అన్నపూర్ణమ్మ సమక్షంలో విమలమ్మతో ప్రస్తావించాడు.

"అమ్మా! నా కూతురు శ్రీదేవి ఈడొచ్చిన పిల్ల, ఎదిగింది. మీ అబ్బాయి యోగ్యుడు, బుద్ధిమంతుడు, చదివినవాడు. వాళ్ళిద్దరికి వివాహం చేస్తే బాగుంటుందని నా అభిలాష. మీ అభిప్రాయమేమిటో చెబితే సంతోషిస్తాను."

"బాబాయిగారూ! అబ్బాయికి మేనరికం ఉంది. మా అన్న కూతురుంది. అమ్మాయి మెట్రిక్ ప్యాసయింది, చాలా చక్కనిది. చిన్నప్పటి నుండి మేము మేనరికం చేద్దామనే అనుకుంటున్నాము."

"అదికాదమ్మా - మీ ఉద్దేశం మంచిదే. కాదనను కాని పిల్లలు పెద్దవారయ్యేరు కదా! అబ్బాయికి మేనరికం చేసుకోడం ఇష్టమో కాదో కనుక్కున్నారా?"

"అదెంత మాటండీ! మా భాస్కర్‌కి మా మేనకోడలు సరోజంటే ఎంతో యిష్టం."

"సరే! అబ్బాయి కిష్టమైతే అలాగే

చెయ్యండి కాని నా మాట కాస్త మీ చెవిన వేయడం నా బాధ్యత నా బావమరది టాటాలో ఓ పెద్ద ఆఫీసరు. అతడికి మంచి పలుకుబడి ఉంది. మా అమ్మాయి శ్రీదేవిని మీ అబ్బాయి వివాహమాడితే పది రోజుల లోపునే మంచి ఉద్యోగం ఇప్పించే బాధ్యత నాది. పైగా మీరు కోరే కట్న కానుకలు ఇవ్వడానికి సంసిద్ధన్నే— ఏమంటారు?''

విమలమ్మకు మతి పోయినట్లయింది. ఏ విషయమూ చెప్పలేకపోయింది. అబ్బాయి నడిగి చెప్తానంది.

ఆ మరునాడు వీలు చూసుకుని కొడుకుని అడిగింది సరోజ గురించి. ఆ గదిలోనే ఓ ప్రక్కగా కూర్చుని కోమలి ఏదో రవిక కుట్టుకుంటోంది చేతితో.

"నాయనా భాస్కర్! ఆ మధ్యన శ్రీకాకుళం మామయ్య ఇంటికి వెళ్ళావు కదా సరోజ గురించి నీ ఉద్దేశమేమిట్రా?''

భాస్కర్ మొదట సిగ్గుపడిపోయాడు గాని, తల్లి మళ్ళీ అడిగేసరికి చెప్పక తప్పలేదు.

"సరోజకేం బాగానే ఉంది, గాని నాకు సరోజను పెండ్లాడాలని లేదు. అదో బుద్ధావతారం.'' విమలమ్మ దిగ్భ్రాంతురాలయింది. చిరుకోపంతో అడిగింది— "అంటే?''

"అంటే ఏమీలేదు. అందమైందే గాని చురుకుదనం లేదు. అన్నింటికి సరేనని బుర్ర ఆడిస్తుంది.'' విమలమ్మ ఆశ్చర్యపోయింది. "నీ మాటలేం నా కర్థం కావటం లేదురా''

కోమలి కుడుతున్న రవికను ప్రక్కన పెట్టేసి అన్న ముఖంలోకి చూసింది. అప్పుడే వీధిలోంచి కరివేపాకు కొనుక్కొచ్చిన శ్రీదేవి, మాటలేవో వినవస్తున్నాయని మెల్లగా హాలులోకి వచ్చి వింటూంది.

"అర్థానికేముందే అమ్మా! సరోజ శ్రీదేవిలా చల్లగా లేదు. సరోజ అన్నయ్య ప్రతి పాటకు లయ వేస్తుంది. శ్రీదేవిలా అన్నయ్యను గదమాయించదు. సరోజ మెత్తగా, సహృదయంతో, లలితంగా అన్నయ్యను ప్రేమిస్తుంది— శ్రీదేవిలా సినిమా సైటు అప్ చేయడం దానికి రాదు. అందుకే అన్నయ్యకు సరోజ నచ్చలేదు. ఆ కళ, తెలివి శ్రీదేవి బాగా వచ్చింది. అంతే కదూ అన్నయ్యా?''

శ్రీదేవికి, కోమలిని ఆ క్షణంలో పీక నులిమేయాలన్నంత కోపం వచ్చింది. ఈ లోగా తండ్రి పెరట్లోనుండి వస్తూండడం చూసి మెల్లగా తమ వాటాలోకి పోయింది.

భాస్కర్ కోపంగా చెల్లెలు వైపు చూసాడు. చెల్లెలికిన్ని విషయాలెలా తెలిసాయా అని చాలా ఆశ్చర్యపోయాడు. విమలమ్మ కృంగిపోయింది. తనను కున్నది యేమీ జరగడం లేదు తన ఆశా సౌధాలు మళ్ళీ కూలిపోయాయి.

"నేను మా అన్నయ్యకు చేసిన వాగ్దానం యేంకావాలిరా? మా అన్నయ్య పేదవాడు. కట్నమిచ్చుకోలేడు. మరి నువ్వు గదంటే, వాడు సరోజకు ఎలా పెండ్లి చేయగలడురా? మీ నాన్నగారు పోయిందగ్గర్నుండి, నాకు తండ్రిలా ఎంతటి రక్షణ, దక్షత కల్గించాడో నీకెలా తెలియ జెప్పేదిరా? మీ మామయ్యే నీ అండ లేకుంటే పసికందులైన మిమ్మల్ని ఇంత వాళ్ళను చెయ్యగలిగి ఉందునురా? పోనీ సరోజమీద ప్రేమ లేకపోయినా, మీ మామయ్య ఋణం తీర్చుకుందుకైనా ఈ పెండ్లికి ఒప్పుకోరా నిన్ను బ్రతిమాలుతున్నా.''

"నేను సరోజను పెండ్లి చేసుకుంటే ఇద్దరం ముష్టెత్తుకోవాలి. ఎలాగూ నాకు మామయ్య ఉద్యోగం సంపాదించి పెట్టలేడు కదా!''

"నువ్వు చదువుకున్నావు కదా. ఏ ఉద్యోగం నువ్వు సంపాదించుకోలేవు?''

"సంపాదించుకున్నాగా ఈమూడేళ్ళు.''

"అవునే అమ్మా— శ్రీదేవి టాటాలో ఉద్యోగం ఇప్పిస్తానంది. అన్నయ్యకు ఒట్టు వేసి ప్రామిస్ చేసింది కూడా— కదూ అన్నయ్యా?''

భాస్కర్ కోపంగా చెల్లెలి వైపు చూసాడు— "నీకు, చాలా విషయాలు తెల్సాయే!''

"వెనుకటికో పిల్లి కండ్లు మూసుకుని పాలు త్రాగిందట'' కోమలి చిరునవ్వుతో అంది. విమలమ్మ కూతురుని, కొడుకుని మాటిగ చూసింది.


"భాస్కర్! పోనీ శ్రీదేవిని చేసుకుంటావా?''

"ఆ— నాకిష్టమే'' అనేసి చివుక్కున తిరిగి గదిలోంచి బయటకు పోయాడు.

విమలమ్మ చాలాసేపు చేష్టలుడిగి కూర్చుండి పోయింది.

13

విమలమ్మకు పాలుపోక విశ్వనాధంకు వ్రాసింది, ఒక్కసారి రావల్సిందని. విశ్వనాధం ఏదో జరిగుంటుందని అనుమానించి



జీవితగమ్యం

ఉత్తరమందిన వెంటనే భార్యను తీసుకుని వచ్చాడు. విమలమ్మ, పడుచుపిల్లలున్నవారికి ఆ వాటా అద్దెకివ్వడం విశ్వనాథంకు ఎందుకో మొదటినుంచి భయంగానే ఉంది. భాస్కర్ గాలి వీస్తే అటు ఒరిగే మెత్తనివాడని తెల్సు.

"అన్నయ్యా! నన్ను క్షమించాలి. నువ్వు నాకు, నా పిల్లలకు ఎంతో సహాయం చేశావు. నీ ఋణం ఈ జన్మలో తీర్చుకుందా మనుకున్నాను— గాని భాస్కర్ నాకు అనుకూలంగా లేడు. మహాలక్ష్మి లాంటి నీ కూతురు, నాకు కోడలైతే, నా బ్రతుకు ఏ కష్టం లేకుండా గడిచిపోను. పరాయిపిల్ల వద్ద నా జీవితం వెళ్ళార్చడం కష్టమే. కాని వాడు మా ఇంట్లో అద్దెకున్న వారి అమ్మాయిని చేసుకుంటా నంటున్నాడు. నన్నేమి చెయ్యమన్నావు చెప్పు? నువ్వొకసారి వాడితో మాట్లాడి మనస్సును మార్చాలి" అని విమలమ్మ ప్రాధేయపడింది.

"బాగుందమ్మా మీ వరస. ఏ అవసరం వచ్చినప్పుడల్లా మేము కావల్సి వచ్చాం కాని, వియ్యమందడానికి మట్టుకు పరాయివాళ్ళు కావల్సివచ్చారేం? చక్కని బొమ్మనివదిలేసి, నల్లని ఆ చెక్కబొమ్మ మీవాడి కెలా నచ్చిందని? వయస్సు పొగరు గని! ఇంతకీ చిన్నవాడి. వాడికి ఉద్యోగం లేదు, సద్యోగం లేదు అట్లాంటప్పుడు ఇంట్లో పడుచు పిల్లలున్న వాళ్ళకే అద్దెకిస్తావేమి? వాడు ఊసుపోక ఆ అమ్మాయితో కాలక్షేపం చేస్తుంటాడు. ఇప్పుడా మోజు కో లేక ఏదో కాని పరిస్థితి వచ్చో, వాడు దానిని వదిలించుకోలేక పెండ్లాడుదా మనుకుంటున్నాడు కాబోలు. నువ్వు నాకు అనుమతిచ్చిమాడు. రేపే వాళ్ళను ఈ కొంప నుండి తన్ని తగిలేసి, భాస్కర్ని బరబరా మా ఇంటికి ఈడ్చుకుని వెళ్ళి సరోజతో పెండ్లి చేసేస్తాను." జగదాంబ కోపంతో ఊగిపోయింది.

"జగదా! కాస్త తగ్గు. ఊరికే రభస చేసుకుని ప్రయోజనం లేదు. ముందు మన భాస్కర్ సరోజను చేసుకుందుకు ఏమైనా మొగ్గు చూపుతే, అప్పుడేదో మనం చెయ్యొచ్చు. చెల్లెమ్మా! భాస్కర్ ఏడీ?"

"బజారుకు వెళ్ళాడు; ఇప్పుడేవస్తాడు"

విమలమ్మ ఇంటికి ఆవిడ అన్నయ్య,

జీవితములో చిన్న సరదాలకి యెట్లా పొదుపు చేయాలి



మీ బిడ్డ కళ్ళలో వెలుగు, మీ కుటుంబము ఎంతో కాలము నుండి అనుకుంటున్న విలాస యాత్రలు మొదలగు చిన్న సంతోషములు మీ జీవితానికి ఒక అర్థమును యిస్తాయి. వాటికోసము మీరు వయస్సులో వున్నప్పుడె కెనరా బ్యాంక్‌యందు **నిరంతర డిపాజిట్‌లో** పొదుపు చేయుటకు ప్రారంభించండి. ఎంత చిన్న మొత్తమునయినా ప్రతినెల సరిగాగాని, లేక పెద్ద మొత్తము ఒక్కసారిగాగాని పొందుపరిచిన భవిష్య జీవితమునకు అదనపు ఆదాయము. త్వరలోనే ప్రతి సంవత్సరము కెనరా బ్యాంకు మీకు సొమ్మును నిరంతరము తిరిగి నెలవారిగా చెల్లించును.

అధిక సుఖ సంతోషములకు, ఉద్యోగ విరమణ అనంతరము సుఖ జీవితమునకు డబ్బు తరగని ఆధారము. పైగా మీరు పొదుపు పరిచిన మొత్తము మీరు కోరినప్పుడు మీకు యివ్వబడును. జీవితములో అధిక సుఖములను కోరు యువజనుల కొరకే దూరదృష్టితో కెనరా బ్యాంకు వారు **నిరంతర డిపాజిట్లను** యేర్పరిచిరి.

మీకు దగ్గరలో వున్న కెనరా బ్యాంకు శాఖకు వెళ్ళి వివరములను తెలుసుకొనండి.

మా ప్రత్యేక ప్రణాళికలు
కామధేను, విద్యానిధి, కాలక్షేమ


నిరంతర డిపాజిట్

కెనరా బ్యాంక్

(జాతీయ బ్యాంక్)
1200 పైగా శాఖలు
దేశమంతటా కలవు.

maa CB 2 B Tel 80

వదినలు రావడం, వాళ్ళు రోజులై కొమలి తనతో ముభావంగా నుండడం, అన్నీ శ్రీదేవి కవిపెడ్తూనే ఉంది. హాలువైపున్న కిటికీ తలుపులు వేసి ఆ కిటికీ దగ్గర చెవులు రిక్కించుకుని శ్రీదేవి కూర్చుంది. ముఖ్యంగ జగదాంబ గొంతుకే వినిపించింది. శ్రీదేవికి చాలా కోపం వచ్చింది ఆవిడ పైన. వాళ్ళంతా ఏకమై, తనదాసుకునేవేసు కున్న భాస్కర్‌ని మార్చేస్తారేమో నన్న భయం పట్టుకుంది శ్రీదేవికి.



జీవితగమ్యం

అందుకే మెల్లగ వీధి చివరనున్న కిరాణా కొట్టుకు వెళ్ళి, భాస్కర్ కోసం ఎదురు చూస్తోంది. పది నిముషాల తరువాత భాస్కర్ సంచితో రావడం చూసింది. భాస్కర్‌ని కలిసి అర్జంటుగా మాట్లాడాలని చెప్పి, దగ్గరలోనున్న కోనేటి గట్టుకు తీసుకుని వెళ్ళింది.

"చూడు భాస్కర్! మీ మేనమామ, మేనత్త, మీ అమ్మగారు ఏవో మంతనాలు చేస్తున్నారు. నీకేదో బుద్ధి చెప్పి, శ్రీ కుళం తీసుకుని వెళ్ళి నీకు నీ మరదలు నిచ్చి పెండ్లి చేస్తారుట నాగతేం కాను? నన్ను నట్టేట్లో ముంచేస్తావు కదా?"

"ఏదేం మాట శ్రీదేవి! నిన్ను పెళ్ళి ఖాయం! ఎవరెన్ని చెప్పినా నా మనస్సు మార్చుకోను. ప్రేమ ఒకచోట. పెండ్లి వేరొక చోట జరుగదు నిన్ను ప్రేమించాను శ్రీదేవి, అనవసరంగా భయపడకు"

"అన్నట్టు చెప్పడం మరచాను. మా మేనమామ దగ్గర్నుండి నిన్ననే ఉత్తరం వచ్చింది. గుమాస్తా ఉద్యోగాలు ఖాళీ లున్నాయిగాని, అవి నీ కిప్పించడం వీలు కావటంలేదు. మహా అయితే గుమాస్తాగా మూడువందలే ఇస్తారు. అందుకే కనీసం అయిదు వందలైనా వచ్చే ఇన్ స్పెక్టరు రాంకులోనున్న ఏదైనా ఉద్యోగం కోసం చూస్తున్నానని, రెండు నెలలలో అట్లాంటి ఉద్యోగం ఖాళీ చేయించైనా సరే నీకిప్పిస్తానని వ్రాసాడు."

భాస్కర్ మూడు సంవత్సరాల తరువాత ఉద్యోగం తనకిప్పిస్తానన్న పెద్దమనిషి కొడుకు ఈ విరాల విశ్వంలో ఉన్నాడని చెప్పి, ఆనందం పట్టలేక పట్టపగలు అక్కడే కక్కడె శ్రీదేవిని కౌగలించేసుకున్నాడు.

"నీకేం మతి పోయిందా? ఇది పబ్లిక్ స్థలం— ఎవరైనా చూస్తారు."

"ఐ యామ్ సారీ! సంతోషాన్ని ఆపలేక పోయాను."

"అంటే, ఇదంతా ఉద్యోగం కోసమన్న మాట— నాకోసం కాదూ?" బుంగమూతి పెట్టింది శ్రీదేవి.

"మై డార్లింగ్! ఉద్యోగం దొరుకుతు న్నందుకు ఆనందం కల్గడం నిజమే - కాని ఆ సెనంపైన నీ మెత్తని శరీరాన్ని హత్తు

క్రొ గాలివి కోరిక కల్గింది - అదీ చేసేసా!"

"ఆహా! గడుసుతనం మీరిందే అబ్బాయి గార్కి."

"అంతా మా దేవి మహిమ !"

ఇద్దరూ నవ్వుకుంటూ యింటి ముఖం పట్టారు. కిరాణా కొట్టులో పనుందని శ్రీదేవి ఆ వీధి చివర ఉండిపోయింది. భాస్కర్ ఇంటికి వెళ్ళిపోయాడు. శ్రీదేవికి అప్పటికి నమ్మకమైంది— తను వేసిన చిట్కా తప్పక పనిచేస్తుందనీ, అందమైన భాస్కర్ తనకే దక్కుతాడనీను.

(ఇంకా వుంది)

వారఫలం

11-7-1980 శుక్రవారం మొదలు
17-7-1980 గురువారం వరకు

మేషం: — అనుకూలవారం. ద్రవ్యాదాయమున్నది. కళారంగ ప్రీతి అతిశయింపగలదు. యంత్ర సంబంధంగా వ్యాపారంచేసే వారికి సర్వానుకూలతగలదు. వ్యాపార రంగంలో ముందు జాగ్రత్త అవసరంగదా! స్త్రీలకు : ప్రాముఖ్యత అన్నిరంగాలలో అతిశయింపగలదు. ప్రయాణ సూచనగలదు.

వృషభం :— చాలమందికి క్రీడారంగంలో అవకాశాలు చిక్కుతాయి. ఉద్యోగ వృత్తులలో హాయి, ప్రశాంతత చిక్కగలదు. భూవసతి మూలంగా లాభదాయకమైనవారం. కళారంగఖ్యాతి, ద్రవ్యాదాయం, సభా గౌరవముగలవారం. ముఖ్య బంధువులు ఇల్లు చేరగలరు. స్త్రీలకు : రచనా వ్యాసంగం ఫలింపగలదు. పత్రికా గౌరవమున్నది.

మిధునం :— కృషిలోపం చేయకండి. శుభకార్య ప్రస్తావన సంభవం. మిత్ర వర్గీయుల సహకారమున్నందున వ్యాపారం పలురీతుల విస్తరించగలదు. దైవానుగ్రహమున ఒకానొక ముఖ్య కార్యంలో మీరు విజయం సాధింపగలరు. ఉద్యోగంలో, మీ వృత్తిలో యిబ్బందులు జరుగకుండా, పొరబాట్లు దొర్లకుండా చూచుకోండి. స్త్రీలకు: చాల మందికి ఉద్యోగంలో 'ప్రమోషన్' లభింపగలదు.

కర్కాటకం :— మీ ఆలోచనలు ఫలింపనున్నవి. మీరుచేసే ఉద్యోగంలో సర్వానుకూలత సంభవం. మీ మాటను గౌరవించి మీకు ఉన్నత పదవిని సమకూర్చగలరు. మనోధైర్యంతో మీరు గావించే వ్యాపారం చాల విధాల లాభదాయకం. ప్రయాణానుకూలతగలదు. అది సాగితే మీకు లాభమే. స్త్రీలకు : గృహ కార్యభారం అధికమవుతుంది.

సింహం :— ఆరోగ్యం బాగుండదు. ఉన్నంతలో మీకు యిబ్బందిరాదు, మిత్రుల మూలాన, బంధువులవలన ముఖ్యకార్యాలు నెరవేరే ఉపాయమున్నది. మీ కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని గూర్చి శ్రద్ధ వహించవలసి ఉంటుంది. ఇంకా రాశిలోని గ్రహాల మూలాన యిబ్బందులుండగలవు. స్త్రీలకు : ఉద్యోగంలో చిక్కులురావటం, చాలమందికి వృత్తి కొనసాగక పోవటం గమనించగలరు.

కన్య:— మానసికంగా వేదన అతిశయం. దూర బంధువులు ఇల్లుచేరి మీ సహాయం అర్థింపగలరు. ముఖ్య బంధువులతో విరోధం రావచ్చు. శాంతంగా ఉండటం అలవాటు చేసికోవాలి. అది ఎంతైనా ఉత్తమం. రావలసిన ధనంరాదుసరికదా! వ్యయం కూడా అధికమే. స్త్రీలకు : కళారంగ ఖ్యాతి, విలువగల వస్తు సేకరణకు అవకాశం గలదు.

తుల :— శనిగ్రహ బాధకద్దు. నడి వయస్సులో ఉన్నవారికి ఒకవిధంగా లాభదాయకమైన గ్రహస్థితిగలదు. భూ, గృహాల విషయంలో చెప్పదగిన అవకాశమున్నది. మీ ఆరోగ్యంలో ఏమాత్రం లోపం కనిపించదు. అందువల్ల విచ్చలవిడిగా వ్యాపారం చేయుటం లాభదాయకమే. విలువగల వస్తు సేకరణ సంభవం. స్త్రీలకు: అన్ని రంగాలలో సుముఖత గలదు. కృషి చేయండి.

వృశ్చికం :— మీరుచేసె వ్యాపారం ఫలింపనున్నది భారీ వ్యాపారంచేసే వారు, అధికారుల మూలాన యిబ్బంది రాకుండా చూచుకోవాలి. ఇతరులకు మేలుచేయబోయి, యిబ్బందికి గురికాగలరు. వ్యవసాయరంగంలో మీరు చేయుగల మార్పులు ఫలింపనున్నది. చాలమందికి ఉన్నత విద్యార్జనకు అవకాశముండగలదు. స్త్రీలకు : ప్రయత్నించిన కార్యమందు విజయసిద్ధిగలదు. ఆరోగ్య లోపం రాదు.


ధనుస్సు :— ఈ వారంలో మీరు తలపెట్టిన కార్యం ఫలింపనున్నది. మిత్రులతో సంఘర్షణ ఏర్పడే అవకాశం గలదు. ఆరోగ్య విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మంచిది. మీరుచేసే వృత్తికి అంతరాయ ముండగలదు. చాలమందికి, ముఖ్యంగా చిత్రరంగానుభవంగల వారికి, సదవకాశాలు లభింపనున్నవి. స్త్రీలకు : విలాసంగా కాలక్షేపం చేయుటం, విలువగల వస్తువులను కొనుగోలు చేయుటం సంభవం.

మకరం :— ఆరోగ్యలోపం కనిపింపనున్నది. మరీ జాగ్రత్త పడవలసినవారు, వయసు మీరినవారు. దీర్ఘరోగులు రక్తపుపోటువలన కొందరు, ఈ రాశికి చెందినవారు బాధపడగలరు. గ్రహశాంతి, ఔషధ సేవ అవసరం. పుణ్యకార్యాలు నెరవేరుటకు, అంతరాయం రాగలదు. స్త్రీలకు : ఉద్యోగంలో నూతనావకాశాలుండగలవు. కళారంగ ఖ్యాతి అతిశయింపగలదు.

కుంభం :— వ్యాపారంలో ఏమాత్రంలోపం రాదు. మీకు వ్యవహార జయంగలదు. పత్రికా గౌరవం, సభా గౌరవం సమకూడే అవకాశం గలదు. చిత్ర రంగ దర్శకులకు, కథకులకు, పత్రికా రచయితలకు, గాయకులకు ఉత్తమమైన వారం. నల్గురు మిమ్ముల్ను మెచ్చుకొనెడి పరిస్థితులుండగలవు. అవకాశవాదులు ప్రక్కన చేరుతారు, గమనించి మెలగండి. స్త్రీలకు : గృహానందం, స్వల్పాదాయం గలవారం.

మీనం :— సంభాషణయందు మీరు ఎంత శ్రద్ధతీసుకొంటే అంతమంచిది. ఆలస్యమైనా మీ పనులు నెరవేరేమార్గమున్నది. చుట్టుప్రక్కల వారితో గొడవలు రాకుండా చూచుకోండి. స్త్రీలకు : ఆదాయం, ఆనందం, హాయి, సుఖ సంతోషాలు, వినోద కాలక్షేపం చెప్పదగినవారం.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి



మనవి

ఉత్తరాలు రాసేవారు

* పూర్తిగా తెలుగు లిపిలోనే రాయాలనీ,
* వారి పేరు, పూర్తి చిరునామా కూడా రాయాలనీ,

మనవి చేసుకుంటున్నాము.

— సంపాదకుడు

ఎత్తుగా ఎగురుతున్న సంచలన 'యువ' తార రాలిపోయింది!



రోజా చెప్పే పద్ధతికి భిన్నంగా "అమ్మా! నేను పైకి పోతున్నా" ("ఆయామ్ ఆఫ్!") అని జూన్ 23 వుదయం 6–30 గంటల వేళ చెప్పివెళ్లిన "చిన బాబు" – 8 గంటల వేళ తల్లి శ్రీమతి ఇందిరాగాంధీనే గాకుండా యావద్భారత దేశాన్ని 'దిగ్భ్రాంతం' చేస్తూ వీరమరణం పొందాడు

తిరుగులేని యువజన కాంగ్రెస్ నాయకుని స్థాయి నుంచి నయోజన కాంగ్రెసు [ఐ] ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగిన 34 సం॥ల సంజయ్‌గాంధీ – గడచిన ఐదేళ్ళ సంక్షుభిత దేశచరిత్రలో అనితర సాధ్యమైన కీలక పాత్రను నిబ్బరంగా నిభాయించిన "సాహస వీరుడు" – 'జనతా' పార్టీ పాలన సాగిన 3 సం॥లలోను ఎక్కువగా కోర్టుల్లోపల, కొంచెం రోజులు జైల్లోను కూడా గడిపినా – క్రుంగిపోక, తల్లి ఇందిరాగాంధీకి తన కారణంగానే 1977 లో పోయిన పదవీ ప్రతిష్ఠలను 1980 లో తిరిగి చారిత్రాత్మకమైన విజయ సందోహంగా అందించి—దేశానికి "యువరాజు"గా, పార్టీకి "మకుటంలేని మహారాజు"గా వెలామణీ అవుతూ – రాష్ట్రాలలోను కేంద్రంలోను, "చక్రం" తిప్పే స్థితి అందుకుంటూ వున్న దశలో – అతని జీవితం విమాన ప్రమాదంలో అంత మవడం – అన్ని పార్టీల వాళ్ళనీ, అన్ని రకాల వాళ్ళనీ చలింప జేసింది!

వెంటనే పార్లమెంటు వాయిదా పడ్డది – ఆంధ్రా సహా కొన్ని రాష్ట్రాలు మూడు రోజుల సంతాపాన్ని ప్రకటించాయి – 1946 డిసెంబరు 14న పుట్టిన సంజయ్‌గాంధి 1974 లో "ఎదురు తిరిగిన" పద్ధతిలోనే పంజాబీ కన్య 'మేనక'ని పెళ్లి చేసుకున్నాడు – 'మారుతి' కారు చేద్దామనుకొని, చిక్కుల్లో పడిపోయాడు – "కుటుంబ నియంత్రణ" అమలు చెయ్యబోయి – బోల్తాపడి ఓటమి ఎరుగని తల్లి ఇందిరమ్మకు ఘోర పరాజయాన్ని తీసుకువచ్చాడు ఇవన్నీ ఏ యువకుడైనా, ఏ 'కొడుకైనా' చేయగలడు – కాని ఆటు తరువాత అసలు సంజయ్‌గాంధీ బయటకొచ్చాడు. 3 సం॥లలో పూర్వ ప్రతిష్ఠకు మించిన ఉజ్వల స్థితికి రాగలిగిన మరో యువకుడు ఏ దేశచరిత్రలోనైనా అరుదు – సంజయ్‌గాంధీని – కుటుంబ, పార్టీ సమేతంగా తిరస్కరించినా – యు. పి. అతనే ముఖ్యమంత్రిగా రావాలన్నది –

యిటీవల యువజన కాంగ్రెసుతో అసలు కాంగ్రెసును మింగేస్తున్నాడన్న నయోజన కాంగ్రెసు–అతనే అధ్యక్షుడుగా కావాలన్నది – అయితే ఇందిరమ్మ తొందరపడి కుర్రాణ్ణి "చెడ" గొట్టకూడదనుకుని – ఎట్టకేలకు – పార్టీ ప్రధాన కార్యదర్శి పదవిని అప్పగించి యింకా నెల తిరగలేదు –

ఈ దేశం 'డెస్టినీ'ని మార్చాలనుకున్న సాహస యువకుడు 'డెస్టినీ'కి లొంగిపోయాడు! ఇందిరమ్మకు '77లో వచ్చిన కష్టం కన్నా యీ "గర్భ శోకం" భరించరానిదని దేశంలోని ప్రతి తల్లికి తెలుసు – సీదాసాదా సంబరంగా సంజయ్‌ను '74 లో కళ్యాణ మాడినప్పటినుంచీ – నేటిదాకా 'నిప్పులమీదనడక'గానే భర్తతో రాజకీయ సుడిగుండాల మధ్య నలుగుతూ కాపురం చేస్తున్న జర్నలిస్టు ఐన మేనకాసంజయ్‌గాంధీకి కలిగిన 'కష్టం' దేశంలోని ప్రతీ యిల్లాలు కంటతడితో తల్చుకొన్నది – పసివాడు వరుణ్‌గాంధీకి చరణ్‌సింగ్ అన్నట్లు "యిదేమీ అర్థంకాని స్థితి" –

ఐతే యిప్పుడు ఈ కుటుంబానికి అందుతున్న 60 కోట్లమంది భారతీయుల సానుభూతి – రేపట్నుంచి రాజకీయరంగంలో రానున్న ఎన్ని మార్పులనుఆపగలదో వెంటనే చెప్పడం చాలా కష్టం – రాజకీయాలు వేరు, ప్రేమలు వేరు –

[సంజయ్‌తో విషాద మరణం పొందిన కెప్టెన్ సక్సేనాకి కూడా మూణ్ణెల్ల పసికూన ఉండటం – యింకా ఏణ్ణర్థం క్రితమే పెళ్లి అయినవాడు కావటం – విధి లీల –]

"సంజయ్ గాంధీ" అమిత వేగంగా వెలిగిన అత్యంత విషాదంగా రాలిపోయిన యువ తార – ! [★★★]

అమృతమూర్తి అనుభవం

శ్రీ ఇంగుంట రామచంద్రమూర్తి

(గత సంచిక తరువాయి)

తన జీవితం ఎన్ని విచిత్రమైన మలుపులు తిరుగుతోంది ?

ఈ ముప్పై ఏళ్లలోనూ తాను సాధించినదేముంది ? జీవిత ప్రయాణంలో ఎంతోమంది మనతో కలుస్తారు అయితే వాళ్లందరూ మన జీవితాంతం మనతో రారు కాబోలు.

పుట్టిన తరువాత అమ్మ ప్రేమలో పన్నెండేళ్లు పెరిగాడు. ఆ తరువాత మరో పన్నెండేళ్లు బావగారు ఆదరించారు. రజాక్‌తో కలసి ఎంతోకాలం తిరిగాడు. జైల్లో వున్నప్పుడు చలపతి పరిచయం తనకెంతో ఊరట కలిగించింది. జైలునుంచి తిరిగి వచ్చాక మళ్లీ—భాస్కర్రావ్ తారసపడి తన బ్రతుక్కి ఓ బాట చూపించాడు. భయంకరమైన ఒంటరితనం తనను కృంగదీస్తున్న సమయంలో—చలపతి తల్లి తనను ఆదరించింది. ఇప్పుడు ఆవిడ కూడా కన్నుమూస్తే ?'

ఆ ఆలోచన రాగానే భానుమూర్తి మనసంతా దిగులుతో నిండిపోయింది.

తనను ఓదార్చే వారెవరున్నారు ?

డబ్బుతో ఎన్ని సుఖాలనైనా కొనుక్కోవచ్చు కానీ మనశ్శాంతిని కొనుక్కోవటం మాత్రం చాలా కష్టం. తాను పెళ్లి చేసుకుని వుంటే ఇలాంటి సమయాల్లో తన భార్య తనకు ధైర్యం చెప్పేది !

అప్పుడెప్పుడో తన వూరు వెళ్లినప్పుడు—కరణంగారమ్మాయి సుధ తనను పెళ్లి చేసుకొమ్మని—ధైర్యం చేసి అడిగితే తనే తెగించలేకపోయాడు. ఆ తరువాత తన పెళ్లి గురించి పట్టించుకునే వారే లేకపోయారు. ఇప్పుడిప్పుడు తనకు మరీ మరీ అనిపిస్తోంది. అంధకార బంధురమైన తన జీవితానికి అర్థం చెప్పే తోడొకటి కావాలని ! అలా అనిపించినప్పుడల్లా పదే పదే రాణీ గుర్తుకొస్తోంది. కానీ ఆమెను అడగటానికీ—అందుకోటానికీ ధైర్యం చాలటంలేదు.

మాధవరావుగారన్నట్లు ఏ వయసులో జరగవలసిన ముచ్చట ఆ వయసులోనే జరగాలి కాబోలు !

'ఇక తనకు వయసు మీరిపోతున్నట్లేనా ?'

ఆ ప్రశ్నకు సమాధానం దొరక్కుండానే భానుమూర్తికి నిద్ర పట్టేసింది.

మర్నాటినుంచి డాక్టరు వాడమన్న మందులన్నీ తెచ్చి వాడినా—మూడు రోజుల కంటే ఎక్కువ ఆవిడ బతకలేదు.

''జీవితం తనను ఎలా మురిపిస్తోంది ?''

ఎప్పటికప్పుడు భయంకరమైన ఒంటరి తనపు అగాధంలోకి జారిపోవటం—అంతలోనే ఎవరో ఒక అమృతమూర్తి తనకు తారసపడి చేయూత నివ్వటం—ఆ చేతిని తాను బలంగా పట్టుకుని మరోఅడుగు పైకి చేరుకోబోయే తరుణంలో—మళ్లీ తాను జారిపోవటం.

భానుమూర్తికి అదంతా వింతగా తోచింది.

అతని గుండెల అంచున గూడు కట్టుకున్న బాధ వెచ్చని కన్నీటిగా కరగి కళ్ళల్లో నిండింది. ఆ కళ్ళు మూసుకుంటే—మూసిన గతం గది తలుపులు తెరుచుకుని పాత జ్ఞాపకాలన్నీ హృదయపు వాకిటి ముందు నిలబడ్డాయి.

కొన్ని జ్ఞాపకాలు ఆవేదనను కలిగిస్తే—మరికొన్ని ఆ ఆవేదనను మరపించి—మనసును ఊరడిస్తున్నాయి.

'జాతస్య మరణం ధ్రువమ్ !'

పుట్టిన ప్రతి జీవీ మరణిస్తుంది. తప్పదు ! మరణాన్ని తానూ తప్పించుకోలేడు. అయితే కళ్ళ ముందు తన వారెందరో దాటిపోవటం తన దౌర్భాగ్యం ! వాళ్ళ నందర్నీ తన చేతులతో మట్టిపాలు చేయటం తన దుందృష్టం !

అలా సరిపెట్టుకున్నాడు భానుమూర్తి.

రాణీని ఒంటరిగా అక్కడ వదలి వెళ్లటం ఇష్టంలేక, తనతో మదరాసు తీసుకొచ్చాడు. అక్కడ తీసే సినిమాల్లోనే తన కెక్కువ అవకాశాలు వస్తూండటం

జరిగిన కథ – 7 : చిన్నతనంలోనే తన తల్లిదండ్రులను కోల్పోయి, ఉన్న వూరు వదలి హైద్రాబాద్‌లో తన అక్క దగ్గరుంటున్న భానుమూర్తి, ఇల్లు అమ్మకం విషయంమీద తిరిగి ఆ వూరు వస్తాడు. అక్కడి ప్రదేశాలను చూస్తుంటే అతనికి గతస్మృతులు జ్ఞప్తికి వస్తూంటాయి. భానుమూర్తిని కరణంగారి అమ్మాయి సుధ పెళ్ళి చేసుకోమని అడుగగా, తనకా అర్హత కలిగినప్పుడు తప్పకుండా చేసుకొంటానని సమాధానమిస్తాడు. భానుమూర్తి తల్లిదండ్రులు పోయిన తరువాత అతని బాధ్యతను, అక్క జానకికి ఇష్టంలేకపోయినా బావ రాజారాం స్వీకరిస్తాడు. ఓ హత్యకేసులో ఇరుక్కుని జైలుకెళ్లిన భానుమూర్తికి, అక్కడ చలపతితో పరిచయము అవుతుంది. అతను ఏ కారణాన జైల్లోపడ్డాడో భానుమూర్తికి చెప్తాడు. రాజారాం గుండెపోటుతో మరణిస్తాడు. జైలునుండి విడుదలైన భానుమూర్తి ఆయన అంత్యక్రియలు తానే చేస్తాడు. కొడుకు రామం కోరికమీద జానకి, ఆమె మిగతా పిల్లలతో పూనా వెళ్ళిపోతుంది. భానుమూర్తికి భాస్కర్రావ్‌తో పరిచయమేర్పడుతుంది. అతని సహాయంతో సినిమాలలో చిన్న చిన్న వేషాలు వేస్తూ, చలపతి తల్లిని, చెల్లిని సంరక్షిస్తూంటాడు భానుమూర్తి.

వల్ల — ప్రత్యేకంగా ఓ చిన్న యిల్లు అద్దెకు తీసుకున్నాడు

రాణీని కాలేజీలో చేర్పించాడు. వయొలిన్ నేర్పటానికి — అక్కడ కూడా మళ్ళీ ఓ మాస్టర్ని ఏర్పాటు చేశాడు. కొత్త పరిసరాలు ... కొత్త జీవితం ...!

భానుమూర్తి దినచర్య సాఫీగానే సాగిపోతోంది.

పొద్దున్న తొమ్మిది గంటలకే భోజనం చేసి వెళ్ళిపోతాడు. ఎదైనా షూటింగ్ వుంటేసరి. లేనిరోజున కూడా స్టూడియో లకు వెడుతున్నాడు. అవకాశాల కోసం తనకు తానుగా ప్రయత్నాలు చేసుకోవాలే తప్ప — వాటంతట అవి తనకోసం రావని తెలుసుకున్నాడు.

మద్రాసులో వుంటూండటం వల్ల భానుమూర్తి ఇప్పుడు తమిళం కూడా కొంచెం మాట్లాడ గలుగుతున్నాడు. ఆ కొద్దిపాటి భాషా పరిజ్ఞానంతోటే — తమిళ చిత్రాల్లో కూడా — తనకు సరిపడే చిన్న చిన్న వేషాలు సంపాదించుకుంటున్నాడు.

అందానికీ, ఆకర్షణకీ సాయం ఇప్పుడు భానుమూర్తిలో హుందాతనం కూడా కనిపిస్తోంది. సంపాదన కాస్తంత ఎక్కువయ్యేసరికి నలుగురు స్నేహితులు కూడా తయారయ్యారు. వాళ్ళతోబాటు విందులూ, వినోదాలూ ఎక్కువయ్యాయి. ప్రతి రోజూ కాకపోయినా, చాలా తరచుగానే తాగుతున్నాడు. రాత్రిళ్ళు మరీ పొద్దు పోయిన తరువాత ఇంటి కొస్తున్నాడు.

ఇవన్నీ రాణీ గమనించకపోవటం లేదు. కానీ భానుమూర్తికి చెప్పగలిగే ధైర్యం కానీ, వయసు కానీ ఆమెకు లేవు.

అక్కడికీ ఓ రోజు పొద్దున్న భానుమూర్తి బయటకు బయల్దేర బోతూంటే అన్నది రాణీ —

''నువ్ రాత్రి ఇంటికి తిరిగొచ్చేసరికి ప్రతిరోజూ రెండయిపోతోంది. నువ్వొచ్చే దాకా మెలకువగా వుంటే — మళ్ళీ చీకటి తోటే లేవటం కష్టమవుతోంది! పొద్దున్నే లేవలేకపోతే — ఇంటి పనులు చూసుకుని మళ్ళీ కాలేజీకి వెళ్ళటం ఎలా చెప్పు ?'' అని.

రాణీ చెప్పింది సబబుగానే తోచింది. అయినా వయసొచ్చిన ఆడపిల్లను ఇంట్లో ఒంటరిగా వదిలేసి రాత్రింబగళ్ళు తాను అలా తిరిగితే ఎలా ?

''ఇకనుంచీ పెందరాళే ఇంటి కొచ్చేస్తాన్లే'' అన్నాడు.

13

డాక్టరు చెప్పింది విని దిగ్భ్రాంతుడయ్యాడు భానుమూర్తి.

ఆపాదమస్తకం వణికిపోయాడు. అంతటి భయంకరమైన వ్యాధి తనకు వస్తుందని కలలో కూడా ఊహించలేక పోయాడు.

''అయినా మరోసారి పరీక్షచేసి చెప్పండి డాక్టర్ !'' అపనమ్మకంతో అడిగాడు.

''నేను చెప్పిన దాంట్లో అనుమానం ఏమీలేదు. మీకు నమ్మకం కుదరకపోతే మరో స్పెషలిస్టుచేత కూడా ఎగ్జామిన్ చేయించుకోండి !'' దృఢంగా అన్నాడు డాక్టరు.

దిగులుతోటీ, భయంతోటీ వణికి పోతున్న భానుమూర్తి మరేమీ మాట్లాడ



లేకపోయాడు. అతని పెదవులు కంపిస్తున్నాయి.

"ఇప్పుడెలా డాక్టర్? ఈ వ్యాధి తగ్గే మార్గం లేదా?" పుట్టెడు దుఃఖం గొంతుక్కి అడ్డం పడుతూంటే — ఎలాగో ప్రయత్నం మీద ప్రశ్నించాడు కొంత సేపటికి.

"మీరు అధైర్యపడి చేయగలిగిందేమీ లేదు. రెగ్యులర్‌గా ట్రీట్‌మెంట్ తీసుకోండి... వచ్చిన వ్యాధి పూర్తిగా తగ్గకపోయినా ఇక ముదరకుండా జాగ్రత్తపడచ్చు" అని ప్రిస్క్రిప్షన్ రాస్తూ—

"మీ వంశంలో ఈ వ్యాధి మరెవరికయినా వుందా?" ప్రశ్నించాడు డాక్టర్.

తల ఒంచుకున్నాడు భానుమూర్తి.

"ఇలాంటి వ్యాధి ఒక్కొక్కసారి వంశ పారంపర్యంగా కూడా రావటానికి సావకాశం వుంది."

"వుంది డాక్టర్... మా ముత్తాతగారికి వుండేదట! ఓసారి మా అమ్మ చెప్పింది."

"అందుకే ఇప్పుడు మీకు వచ్చివుండాలి. దానికి సాయం మీ రక్తంలో ఇంకా చాలా వ్యాధులున్నాయి... మీరు పెళ్లి చేసుకోలేదా?"

సిగ్గుపడిపోయాడు భానుమూర్తి ఆ ప్రశ్న విని.

పెళ్ళి కాకపోవటంవల్ల చెడుతిరుగుళ్ళకు తాను అలవాటు పడ్డాడు అందుకే తన రక్తం చెడిపోయింది. భయంకరమైన ఆ వ్యాధికూడా తనకు సంప్రాప్తమైంది.

"ఆల్‌రైట్! ఈ మందులు వాడండి! ఇంజక్షన్లు రోజు విడిచి రోజు తీసుకోండి"— ప్రిస్క్రిప్షన్ కాగితాన్ని అందించాడు డాక్టర్.

కడలి వొడిలో...



ఫొటో : జి. సూర్యనారాయణ

డాక్టరు రాసిచ్చిన మందులు కొని ఆ రోజునుంచే వాడటం ప్రారంభించాడు భానుమూర్తి. అయినా అధైర్యం అతని అణువణువులోనూ నిండిపోయింది.

అలాంటి వ్యాధితో నికృష్టమైన జీవితాలను గడిపేవారి నెందరినో తాను రోడ్లమీద చూస్తున్నాడు. వాళ్ళను సంఘం ఎంత హీనంగా చూస్తుందో — తోటి మనుషులే వాళ్ళ నెంతగా అసహ్యించుకుంటారో తనకు తెలుసు.

'మరికొంత కాలానికి తన పరిస్థితి అలాగే తయారవుతుందన్నమాట...'

ఆ ఆలోచన రావటంతో — భానుమూర్తి నిలువెల్లా కంపించిపోయాడు. అంతటి దుర్భర జీవితాన్ని తాను గడపలేడు!

ఏదో చెయ్యాలి... తప్పదు!

అంతవరకూ తాను కూడబెట్టిన డబ్బునంతా, ఆ మర్నాడే ఫిక్సిడ్ డిపాజిట్‌లో వేయాలని నిర్ణయించుకున్నాడు భానుమూర్తి... దానిమీద నెలకు రెండు వందలదాకా వడ్డీ వస్తుంది.

ఇకముందు తాను సంపాదించలేకపోయినా — ఆ వడ్డీ డబ్బుతో ఎలాగో గడిపేయవచ్చు. దొంగతనాలైనా చేసి ఒకప్పుడు నిబ్బరంగా బ్రతకగలిగాడేమో గానీ — ముప్పేట్లు తింటూ, నికృష్టంగా మాత్రం తాను జీవించలేడు.

ఈమధ్యనే ఒప్పుకున్న రెండు సినీమాల తాలూకు డబ్బు ఇంకా తన చేతికి రావాల్సి వుంది. ఆ డబ్బుతో వెంటనే రాణికి పెళ్ళి చేయాలి!... ఒకవేళ తన వ్యాధి ముదిరి పోతే — రాణికి పెళ్లి కావటంకూడా కష్టం కావచ్చు...

తనను నమ్ముకున్నందుకు — ఆ ఒక్క పనీ చేస్తే—ఇక తానేమైనా భయముండదు. పైగా చలపతి ఆత్మకూడా శాంతిస్తుంది.

అప్పటినుంచీ — తాను ఒప్పుకున్న సినీమాలకు సంబంధించిన షూటింగు లున్నప్పుడు మాత్రం వెళ్ళివస్తున్నాడు. తక్కిన రోజుల్లో తానొక్కడూ ఒంటరిగా వుండటానికి అలవాటుపడుతున్నాడు.

అప్పుడప్పుడు భానుమూర్తి అనుకునేవాడు —

"ఒంటరితనం ఎంతటి భయంకరం?" అని.

కానీ తప్పదు... తాను ఎవరిదగ్గరకైనా వెడితే — తన వ్యాధిని పసిగట్టి అసహ్యించుకుంటారనే భయం బయల్దేరింది. అందుకే కొత్త సినీమాల్లో అవకాశం కోసం ప్రయత్నించటం మానుకొన్నాడు.

ఒకప్పుడు — తాను ఒంటరివాడై పోతున్నందుకు భయపడ్డాడు. కానీ ఇప్పుడిప్పుడు— ఏకాంతాన్ని మరీ మరీ కావాలని కోరుకుంటున్నాడు...

రాణి కాలేజీకి వెళ్ళిపోయిన తరువాత — వయొలిన్ తీసుకుని దానిమీద — ఒకప్పుడు తన వూరిలోని రామదాసు తాత పాడిన

తత్వాన్ని వాయించటానికి ప్రయత్నించేవాడు. మరికొంతసేపు రేడియోలో వచ్చే పాటల్నీ సంగీతాన్నీ శ్రద్ధగా వినేవాడు. సాయంత్రం రాణి వయొలిన్ నేర్చుకునేటప్పుడు – తానుకూడా అక్కడే కూర్చుని వింటూండేవాడు.

ఇప్పుడు భానుమూర్తి తాగుడు పూర్తిగా మానేశాడు. ఓ రకమైన స్తబ్దతా – వైరాగ్యం అతని చేతల్లోనూ, మాటల్లోనూ– చోటు చేసుకుంటున్నాయి.

అతనిలో వచ్చిన మార్పుల్ని రాణి గమనిస్తూనేవుంది. ఒకటి రెండుసార్లు, అందుకు కారణం తెలుసుకోవాలని ప్రయత్నించింది.

''నువ్వెందుకో చాలా సీరియస్‌గా వుంటున్నావ్. అప్పుడప్పుడు మనసులోనే బాధపడుతున్నట్టు కనిపిస్తున్నావ్ ... నాకు చెప్పకూడదా ?'' అని అడిగింది.

''ఏం లేదు రాణీ ! నేను మామూలుగానే వున్నాను. నేను దేనికీ బాధపడటం లేదు ..'' – నిర్లిప్తంగా ఎటో చూస్తూ అనేవాడు భానుమూర్తి.

తాను చెప్పకపోయినా ఆ భయంకరమైన నిజాన్ని ఎప్పుడో ఒకప్పుడు రాణీ తెలుసుకోగలుగుతుందని భానుమూర్తికి తెలుసు. ఆ నిజం తెలుసుకున్నప్పుడు రాణీ తనను ఎప్పటిలా అభిమానిస్తుందా ? ఆదరించగలుగుతుందా ?

ఆ రాత్రి పదకొండు గంటలయినా – నిద్రపట్టక పోవటంవల్ల అసహనంతో మంచంమీద అటూ ఇటూ దొర్లుతున్నాడు. ఆలోచనల రాపిడికి తట్టుకోలేక గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి.

అంతలో రాణీ వచ్చి, మంచంమీద తన పక్కనే కూర్చుంది.

''నిద్ర రావటంలేదా ?'' అతని నుదుటిపై తన చేతిని వేస్తూ అడిగింది.

''ఇంకాలేదు ! నువ్వెందుకొచ్చావ్ ? వెళ్ళి పడుకో !'' ఆమెకు దూరంగా జరుగుతూ అన్నాడు.

రాణీ బదులు చెప్పకుండా వెళ్ళిపోయింది. ఆమె అలా తన గదిలోకి వెళ్ళిపోతూంటే– అతనికి పుట్టెడు దుఃఖం ముంచుకొచ్చింది.

''ఎందుకలా వున్నావ్ ? నాతో చెప్పగూడదా ?'' అని రాణీ తనను అడిగివుంటే – తనకెంత హాయిగా వుండేదో !

తన బాధనంతా ఆమెకు చెప్పుకుని – మానసికంగా ఎంతో ఊరటపొందేవాడు. రాణీని తాను చూసిన మరుక్షణం నుంచే ఆమెపై తనకు ప్రత్యేకమయిన అభిమానం ఏర్పడింది. అన్నీ కలిసొస్తే పెళ్ళి చేసుకుందా మనుకున్నాడు. కానీ రాణీ నుంచి తాను ఎలాంటి ప్రేమ, వాత్సల్యాలూ పొందలేక పోతున్నాడు.

తనను 'తమ్ముడూ' అని పిలిచే అక్కయ్యలు దూరంగా ఎక్కడెక్కడో వుంటున్నారు. తాను ఒకటి రెండుసార్లు వాళ్ళ దగ్గరకు వెళ్ళాడు. ఆదరణకీ, అభిమానానికీ మొహంవాచి వెళ్ళాడు.

''ఏం చేస్తున్నావ్ ? ఎంత సంపాదిస్తున్నావ్ ?'' అని అడిగారే తప్ప,

త్వరలో

"మువ్వల మురళి"

సీరియల్

'బాగున్నావా ?' అని ఒక్కరూ అడగలేదు. నిజమే ! తన బాగోగులు వాళ్ళకు అవసరం లేదు. వాళ్ళ కష్టసుఖాలు వాళ్ళకున్నాయి.

మర్నాడు రాత్రి భోజనం అయినతర్వాత రాణీని పిలిచాడు భానుమూర్తి.

''ఇవాళ నీకు ఓ సంబంధం చూశాను'' అన్నాడు.

కంగారుగా అతనివైపు చూసింది.

''ఎల్లుండి ఆదివారం, అతన్ని మనింటికి రమ్మన్నాను. నీకు నచ్చితే పెళ్ళి చేయాలనుకుంటున్నాను.''

''నాకా ... ?''

''ఔను ... నీకే ! ఏం ? చేసుకోవా ?''

''అది కాదు ...'' ఏదో చెప్పబోయి ఆగిపోయింది.

''ఓ అదా ! ముందు నాకు కాకుండా – నీకు చేయటం ఏమిటీ అని ఆలోచిస్తున్నావా ?'' అడిగాడు.

సమాధానం చెప్పలేదు రాణీ.

''చూడు రాణీ ! మీ మంచి చెడ్డలు చూస్తానని నేను చలపతికి మాటిచ్చాను. మీ అమ్మగారు పోతూపోతూ నీ బాధ్యతను నాకు వప్పగించారు. నిన్నో ఇంటిదాన్ని చేయటం నా కర్తవ్యం కాదూ ? ఇక నా సంగతంటావా ? నేనెప్పుడూ ఒంటరి వాడినే !''

బరువుగా నిట్టూర్చాడు. మళ్ళీచెప్పటం మొదలుపెట్టాడు–

''ఆమధ్య చిలక జ్యోతిష్యం చెప్పించుకున్నాను. బ్రతికినన్నాళ్ళూ నేను ఒంటరిగానే బ్రతుకుతానట! పదిపైసలు తీసుకున్న చిలుక పరమ రహస్యాన్ని చెప్పింది. అయినా ఈ వయసులో నాకింక పిల్లనెవరిస్తారు ? ఒక్కసారిలా నా ముఖంలోకి చూడు. నీకే తెలుస్తుంది ! జుట్టంతా వూడిపోయింది. అయినా ఇరవైనాలుగు గంటలూ ఆలోచిస్తూ కూర్చుంటే ఏమవుతుంది ? నా వయసెంతో తెలుసా నీకు ? ముప్ఫయి నాలుగు ! కానీ ఎలా కనిపిస్తున్నానూ ?''

అలా ఏమేమిటో మాట్లాడేస్తున్న భానుమూర్తివైపు విచిత్రంగా చూస్తూండిపోయింది రాణీ.

''అబ్బాయి బాగుంటాడు... కెమెరామెన్‌గా పనిచేస్తున్నాడు... వృద్ధిలోకి వస్తాడు...పైగా బోలెడంత ఆస్థి వుంది.''

''అదికాదు... మరి...'' మళ్ళీ ఏదో చెప్పబోయింది.

''మరేమిటి ?''

''నా పెళ్ళికి అప్పుడే తొందరేమొచ్చింది? ఇంకో రెండేళ్ళపోతే బి. ఎ. పూర్తయిపోయాక...''

''అప్పుడు నాకు అవకాశం వుండద్దూ ?''

అర్థంకాక, భానుమూర్తి వైపు చూసింది. అతని కళ్ళు అశ్రుపూరితాలైనాయి.

''ఎందుకలా వుంటున్నావని ఓసారి అడిగావ్ గుర్తుందా ?'' మునివేళ్ళతో కళ్ళు తుడుచుకుంటూ అడిగాడు భానుమూర్తి.


''అవును ! నీలో ఏదో మార్పు కనిపిస్తోంది !''

''నిజమే రాణీ... నేను మారిపోయాను ! నాలో మహమ్మారిలాంటి వ్యాధి ప్రవేశించింది.''

''వ్యాధా ?... ఏమిటి ?''

''లెప్రసీ...''

/ఇంకా వుంది/



"ఓ ఇత్తడిగ్లాసు కడగడానికి ఇంతసేపా? ఇలా నత్తలా పనులు చేసేమాటుంటే అసలు నువ్వు చెయ్యనక్కర్లేదు." గట్టిగా పనిమనిషి శ్యామల మీద అరుస్తూ, ఇత్తడిగ్లాసులో వేడినీళ్ళు తెచ్చి, అద్దంముందు తంగుమని పెట్టింది వసుంధర.

ఆ మాత్రం అరచినందుకే ఆమెకి ఆయాసంగా ఉంది.

గడ్డానికి తాపీగా సబ్బు పట్టిస్తున్న రామం, "ఎందుకు వసూ, అలా నోరు పారేసుకుని ఆయాస పడతావు? ఇంతకుముందేకదా నువ్వు పెనం కడగమన్నది? అది కడిగాక గ్లాసు కడగడం కొంచెం ఆలస్యం అయి ఉంటుంది! చిన్న చిన్న విషయాలకి అలా అనవసరంగా ఆయాసపడిపోకు. అసలే నువ్వు... ..."

"పట్టి మనిషివి కూడా కాదు!" —అంటారు అంతేకదూ! అయితేమాత్రం, నేనూ మనిషినే! నాకూ కోపతాపాలు ఉంటాయి. అయినా మీరు ప్రతిసారీ దాన్నలా వెనకేసుకుని వస్తున్నారు కాబట్టే అది ఇలా పేట్రేగిపోతోంది." విసురుగా అనేసి, వంటింట్లోకి వెళ్ళిపోయింది వసుంధర.

రామంకి నిట్టూర్పక తప్పలేదు.

* * *

ఏడాది క్రితం కొత్తగా కాపురం పెట్టాడు రామం ఆ ఊళ్ళో. కొత్తలో పనిమనిషి పెద్ద ప్రాబ్లమ్ అయింది.

"చిన్నపిల్లలతో పనులు చేయించుకోవడం నాకు ఇష్టం ఉండదండీ! పుస్తకాలు ఉండాల్సిన వాళ్ళ చేతుల్లో మసిగిన్నెలు ఉండటం నేను చూడలేను" అంది వసుంధర.

"ముసలి వాళ్ళు వద్దు బాబూ! వాళ్ళు ఒకరోజు వస్తే రెండు రోజులు మానేస్తారు—ఒంట్లో బాగులేదంటూ!" అనికూడా తనే అంది.

రామం నలుగుర్ని వాకబు చేసి ఒక ముప్పై యేళ్ళ పనిమనిషిని కుదిర్చాడు. అది పట్టుమని పదిరోజులు కూడా చేయలేదు.

"మనిషి మహా బద్ధకస్తురాలు. పైగా మురికిగా ఉంటుంది. మరోదాన్ని చూడండి." అంటూ గోముగా భర్త చొక్కా బొత్తాలు పెడుతూ అంది వసుంధర.

"నేనూ బద్ధకస్తుడినై ఉంటే నీకు మనుషుల్లో బద్ధకాన్ని చూడటం అలవాటయి పోయేది. నేను చురుకుగా నీట్‌గా ఉండటంతో వచ్చింది గొడవంతా!" దిగులు నటిస్తూ అన్నాడు రామం.

"పొదురూ, మీకు అన్నీ వేళాకోళాలే!" భర్తకి దూరంగా జరుగుతున్నట్లు నటిస్తూ అంది వసుంధర.

మరో పనిమనిషి కుదిరింది.

దానికి ఆరుగురు పిల్లలు.

ఆరునెలల గుడ్డునుంచీ ఆరేళ్ళ వాడిదాకా వారంలోని ఆరు 'వర్కింగ్‌డేస్'లాగా ఉంటారు, వరసగా.

ఆ వయసు పిల్లల లోకం తల్లితోనే! వాళ్ళు వాళ్ళమ్మ పనిచేసే ఇళ్ళకి దాని కొంగు పట్టుకుని బయల్దేరే వాళ్ళు.

పదిహేను రోజుల్లోనే ఆ పిల్లల గోలతో విసిగిపోయింది వసుంధర.

"ఈ పిల్లం కోడి మనకి వద్దు." అంది స్నానం చేసి వచ్చిన భర్త జుట్టు తువ్వాలుతో తుడుస్తూ.

"ఇంకానయం, పిల్లలే వద్దన్నావు కాదు!"

తువ్వాలుతో పాటు భార్య చేతిని కూడా పట్టు కున్నాడు రామం.

ఆ ఇంట్లోకి ప్రవేశించిన మూడో పనిమనిషి శ్యామల!

వయసు పద్దెనిమిదేళ్ళకి మించి ఉండదు. మనిషి పుష్టిగా, బలంగా ఉంటుంది. రంగు నలుపైనా మంచి కళగా ఉంటుంది మొహం. ఎప్పుడూ శుభ్రంగా ఉతికిన చీర కట్టుకుని ఉంటుంది.

శ్యామల అన్న ధన్బాద్‌లో బొగ్గుగనిలో పని చేస్తాడు. శ్యామలకి తల్లి మాత్రం ఉంది. కొడుకు ప్రయోజకుడయ్యేదాకా తల్లి అష్టకష్టాలూ పడింది. ఉద్యోగం దొరికాక అతను, "ఇక ఎవరింట్లోనూ పని చేయద్దు. నేను నెలకి నూటయాభై రూపాయలు పంపిస్తాను. చెల్లెలి పెళ్ళికి డబ్బు దాస్తున్నాను." అంటూ తల్లికి ఉత్తరం వ్రాశాడు. అతను చెప్పినట్లుగానే తల్లి అందరిళ్ళలోనూ పని మానేసింది. శ్యామల మాత్రం చీరలు కొనుక్కోడానికైనా ఉంటుందని అన్నకి తెలియకుండా, వసుంధర ఇంట్లో పనికి కుదిరింది. నెలకి నలభై రూపాయల జీతం! ఇంటి పనంతా చేసి బట్టలు ఉతకాలి.

"నేను పనిమనిషి అంటే ఇలా ఉండాలి — అని ఊహించుకున్న విధంగానే ఉంది శ్యామల." అని ఆమె పనిలో చేరిన మూడోరోజే తృప్తిగా అంది వసుంధర.

"హతవిధీ! ఐతే నువ్వు పెళ్ళికి ముందు కాబోయే భర్త ఇలా ఉండాలి — అని ఊహించు కోవడం సంగతెలా ఉన్నా రాబోయే పనిమనిషి ఇలా ఉండాలి — అని ఎక్కువ ఊహించుకున్నావన్న మాట!" భార్యని ఉడికిస్తూ అన్నాడు రామం.

ఆమె సంతోషంగా భర్త భుజంమీద తలవాల్చి, కళ్ళు మూసుకుంది.

కొన్ని రోజుల్లోనే శ్యామలకి వసుంధరకి మంచి నేస్తం కుదిరిపోయింది. జీతం కాక వసుంధర శ్యామలకి రెండు పూట్లా కాఫీ పోసేది. చేసుకున్న టిఫిన్ పెట్టేది. అప్పుడప్పుడు సినిమాకి వెళ్ళమని డబ్బులు ఇచ్చేది.

శ్యామల తమ గుడిసె చుట్టూ పెంచిన పూలమొక్కల పూలతో రోజూ దండ గుచ్చి, తెచ్చి వసుంధర కిస్తూ ఉండేది. వాళ్ళిద్దరూ రామం ఆఫీసులో ఉన్నప్పుడు చిన్న చిన్న షాపింగ్‌లు కూడా చేసి వస్తూండేవారు.

ఆ ఏడాదిలో వసుంధరవి రెండు మూడు పాత నైలెక్స్ చీరలు శ్యామల ఒంటిని అలంక రించాయి కూడా!

వసుంధర నెలతప్పినప్పుడు శ్యామల చేసిన హడావిడి అంతా ఇంతా కాదు! ఆ రోజు నుంచీ కడిగిన గిన్నెలు తనే వంట గదిలో సర్దుతోంది. మంచినీళ్ళ బిందె మోయకుండా ఉండటానికి బలవంతంగా రామంచేత ప్లాస్టిక్ ట్యూబ్ కొనిపించింది. రోజూ రోడ్డు మీద కేక వేసుకుంటూ వెళ్ళే ప్రతి పళ్ళబండి వాడినీ పిలిచి బలవంతంగా పళ్ళు కొనిపిస్తోంది. ఫుట్‌పాత్ మీద చవగ్గా అమ్మే అందమైన పాపాయిల ఫొటోలని తన సొంత డబ్బుతో కొని తెచ్చి ఇంటి నిండా తగిలించింది.

అయిదో నెల రాగానే వచ్చి కూతుర్ని తీసుకు వెళతామని రామానికి మామగారు ఉత్తరం వ్రాశారు.

"ఇక ఇరవై రోజులు మాత్రమే మనం కలిసి ఉండేది! ఈ పెద్దవాళ్ళకి మరీ హడావిడి! తొమ్మిదో నెల వచ్చాక తీసుకెళ్ళ వచ్చుగా!" చిరాకు, బాధ కలిసి పోయాయి రామం గొంతులో.

ఆ ఉత్తరం వచ్చినప్పట్నించీ వసుంధరలో ఏదో మార్పు కనిపిస్తోంది. ఇది వరకటి ఉత్సాహం ఆమెలో కొంచెం కూడా లేదు. ఒంటరిగా ఉన్నప్పుడు ఏదో ఆలోచిస్తూ ఉంటుంది. చీటికీ మాటికీ విసుక్కుంటోంది. శ్యామల మీద విరుచుకు పడటం ఎక్కువైపోయింది ఆమెని వెనకేసుకు వస్తున్నందుకు భర్తని కూడా దులిపేస్తోంది.

"అమ్మగారూ, వెళ్తున్నా!" అనే శ్యామల కేకతో ఆలోచనలనించి బయటపడి ఈ లోకంలోకి వచ్చాడు రామం.

ఎప్పుడూ అలవాటుగా "ఆఁ, ఆఁ" అనే వసుంధర గొంతు వినబడలేదు. "ఎక్కడుందబ్బా" అనుకుంటూ లోపలికి వెళ్ళాడు. వంటింట్లో ఒక మూల మోకాళ్ళలో తల దూర్చుకుని కూర్చుని ఉంది వసుంధర.

"వసూ! ఈ టైమ్‌లో నువ్విలా నిరుత్సాహంగా ఉండవచ్చా? ఈ మధ్య ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ ఉదాసీనంగా ఉంటున్నావ్. నీ మనసులో బాధేమిటో నాతో చెప్పు!" సౌమ్యంగా అంటూ, భార్య చుబుకాన్ని పట్టుకుని పైకెత్తాడు ఆమె ముఖాన్ని. వసుంధర కళ్ళల్లో ముత్యాల్లా మెరుస్తూ నీళ్ళు!

త్రుళ్ళిపడ్డాడు రామం.

"ఏడుస్తున్నావా?" ఆందోళనగా అడిగాడు.

వసుంధర గబుక్కున పైటకొంగుతో కళ్ళు అద్దేసుకుంది.

"అబ్బే, ఏంలేదు." కానీ ఆమె గొంతులోని జీర ఏదో ఉందనే చెప్పింది రామానికి.

"మిమ్మల్ని వదిలి వెళ్ళడానికి బాధగానూ, భయంగానూ ఉంది" తేలిగ్గా నవ్వేయడానికి ప్రయత్నించింది.

"అదే నిజమైతే ఈ రుసరుసలూ, కస్సు బుస్సులూ ఎందుకు? ఆ బాధ ఉండమ్మగానీ, దానికన్నా ముఖ్యమైన కారణం మరొకటేదో ఉంది —" రామం నిశ్చయంగా అనుకున్నాడు.

"మీరు ఈ ఆర్నెల్లూ హోటల్‌లో తింటా నంటున్నారుగా, మరి శ్యామలని మానిపిం చేద్దామా?" హఠాత్తుగా అడిగింది వసుంధర.

రామం ఆశ్చర్యపోయాడు. ఈమధ్య వసుంధర మాటిమాటికి శ్యామలని మానిపించే ఆలోచన చేస్తోంది.

"హోటల్‌లో భోజనం చేసినా ఇల్లు తుడవడం, వీధిలో ముగ్గేయడం, బట్టలుతకడం— లాంటి పనులు ఉండనే ఉంటాయికదా! ఈ ఆర్నెల్లూ కంటిన్యూ చేసేస్తే సరి. ఎలాగా తనకి పదిహేను రూపాయలిస్తే చాలంటోంది..." ఇంకా రామం ఏదో చెప్తూ ఉండగానే, ఏదో పని ఉన్నదానిలా బెడ్‌రూమ్‌లోకి వెళ్ళిపోయింది వసుంధర.

* * *

తెల్లారితే వసుంధర తల్లీ తండ్రీ వస్తారు — ఆమెని తీసుకెళ్ళడానికి!

సాయంత్రం వసుంధర ఏదో ఆలోచిస్తూ మంచంమీద కూర్చుని కిటికీలోంచి బయటికి చూస్తోంది.

రామం బాత్‌రూమ్‌లో స్నానం చేస్తున్నాడు.

వీధిగేటు చప్పుడు కాగానే ఆ వైపుకి చూసింది వసుంధర.

చేతిలో జాజిపూల దండతో లోపలికి వస్తోంది శ్యామల. తను ఇది వరలో ఇచ్చిన నీలం పువ్వులున్న నైలెక్స్ చీర శుభ్రంగా ఉతికి కట్టుకుని ఉంది. తల నిండా కనకాంబరం పూలు కాబోలు ఉన్నాయి.

ఆ పాత చీరలోనే శ్యామల తనకన్నా అందంగా లేదూ ఆ ఒడ్డూ పొడుగూ, అవయవ సౌష్ఠవం తనకెక్కడివి?

ఒలింపిక్ క్రీడలు 200 కోట్లమంది చూసే అవకాశం!

సమాచార ఉపగ్రహాలను విరివిగా ఉపయోగించడం మూలంగా 1980 ఒలింపిక్ క్రీడలను ప్రపంచంలోని దాదాపు రెండువందల కోట్లమంది ప్రజానీకం చూడగలరని ఎ. పి. యన్. వార్తాసంస్థ తెలుపుతూవుంది.

అంతరిక్షం నుండి టెలివిజన్ కార్యక్రమాల ప్రసారానికి రెండు కమ్యూనికేషన్ ఉపగ్రహ వ్యవస్థలను - రెండు కృత్రిమ భూ ఉపగ్రహాలు "స్టాట్సియనార్ — 4", "స్టాట్సియనార్ — 5"తో కూడిన "ఇంటర్ స్పూత్నిక్" వ్యవస్థను, అట్లాంటిక్ సముద్రంపై "ఎ.ఓ — 1", "ఎ.ఓ — 3" రెండు ఉపగ్రహాలు, హిందూ మహాసముద్రంపై "ఐ. ఓ" ఉపగ్రహంతో కూడిన "ఇంటెల్‌శాట్" వ్యవస్థను ఉపయోగించడం జరుగుతుంది. అంతరిక్షం ద్వారా ఏక సమయంలో మొత్తం 15 టెలివిజన్ కార్యక్రమాలు, భూకేంద్రాల ద్వారా 7–8 టి. వి. కార్యక్రమాలు ప్రసారమవుతాయి. రేడియో, టెలిఫోన్, టెలిగ్రాఫ్ కమ్యూనికేషన్లకు, టి.వి కార్యక్రమాల ప్రసారానికీ వీలు కలిగించే మల్టీ ఛానల్ రీట్రాన్స్ పెంటర్లు "స్టాట్సియనార్ - 4", "స్టాట్సియనార్ — 5" సోవియట్ ఉపగ్రహాలలో అమర్చబడినాయి. "ఇంటర్ స్పూత్నిక్", "ఇంటెల్‌శాట్" వ్యవస్థలకు సోవియట్ యూనియన్‌లో కొత్త భూతల కేంద్రాలు నెలకొల్పబడ్డాయి.

రేడియో, టెలివిజన్‌ల ద్వారా ఒలింపిక్ కార్యక్రమాల ప్రసారానికి ఒలింపిక్ రేడియో, టి. వి. కేంద్రం నిర్మింపబడింది. డజన్లాది సంచార సాంకేతిక దళాలతోపాటు వందలాది వ్యాఖ్యాతల కాబిన్లూ, తదితర పరికరాలు యీ కార్యక్రమాల ప్రసారం నిరంతరాయంగా కొనసాగడానికి వీలు కలిగిస్తాయి.

పొన్నూరు "ఏక శిలామూర్తులు"





గుంటూరు జిల్లా, పొన్నూరులో శ్రీ సహస్రలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ప్రతిష్ఠింపబడిన ఆంజనేయస్వామి, గరుడాళ్వార్ ఏకశిలా విగ్రహములు లోక ప్రసిద్ధిగాంచినవి. ఆంజనేయస్వామి విగ్రహము ఎత్తు 24 అడుగులు, వెడల్పు 13 అడుగులు, మందము 4 అడుగులు. శ్రీ గరుడాళ్వారు విగ్రహము ఎత్తు 27 అడుగులు, వెడల్పు 14 అడుగులు, మందము 3 అడుగులు గల ఏకశిల నుండి మలచబడ్డాయి. శివకేశవుల ఆలయాలు ఈ దేవాలయ ఆవరణములో నిర్మింపబడటం విశేషం.

మద్రాసు నివాసి శ్రీ స్థపతి పొన్నం బాలాచార్యులు తన 17వ ఏటనే ఆంజనేయస్వామి, గరుడాళ్వారు విగ్రహాలతోపాటు 7 అడుగుల నంది విగ్రహాలను గుంటూరు జిల్లా, ఎడ్లపాడు కొండలలో 2 సంవత్సరములపాటు ఏక దీక్షతో తనయొక్క శిల్పకళా ప్రావీణ్యముతో ఈ ఏక శిలలయందు సృజించారు. ఈ ఆలయ ఆవరణలో మహావిష్ణాలయము, సత్యనారాయణస్వామి, పాండురంగస్వామి, భద్రకాళీ, నవగ్రహాలయములు, అఖండజ్యోతి ఆలయములతోపాటు ఉపాలయములు కూడా నెలకొల్పబడినాయి.

ఇప్పుడు నిర్మాణములోయున్న అఖండజ్యోతి స్తంభము ఎత్తు 45 అడుగులు. శ్రీ సహస్ర లింగేశ్వరాలయములో అభిషేకము చేయడానికి అనుకూలముగా 1008 లింగములు ఏక కాలములో ప్రతిష్ఠింపబడ్డాయి. వీటి మధ్యన చలువరాతి శివలింగము ఏడాది పొడుగున గంధములో నింపబడి యుంటుంది.

శ్రీ కోట జగన్నాధస్వాములవారు ఆలయాభివృద్ధికి 65 యకరముల మాగాణి భూమితో బాటు దాదాపు 2' లక్షల రూపాయలు మూలధనం సేకరించి సహచరులతో కూడి శ్రీ సహస్ర లింగేశ్వరస్వామి సేవా సమితిని 1949 లో నెలకొల్పారు. 1974 లో శ్రీ జగన్నాధస్వామి మరణించారు. రాష్ట్ర దేవాదాయ శాఖవారు 1976 లో వీటిని స్వాధీన పరచుకొన్నారు. ప్రస్తుతం దేవాలయ మునకు భక్తులద్వారా సంవత్సరమునకు లక్షరూపాయల ఆదాయం లభిస్తుంది. ఇటీవలనే దేవాదాయ శాఖవారు శ్రీ పులిగొండ సుందరరామశాస్త్రి అధ్యక్షతన ట్రస్టుబోర్డును ఏర్పాటు చేశారు.

[వి. రాజేంద్రప్రసాదరావు]

వసుంధర కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరిగాయి.

"అమ్మగారూ, పూలు!" లోపలికి వచ్చింది శ్యామల.

వసుంధర చేతికి పూలదండ ఇస్తూ, ఆమె కళ్ళల్లో నీళ్ళు చూసి విచలిత అయిపోయింది శ్యామల.

చీకటి చిన్నబోయింది!

"మీరు ఏమీ బాధ పడకండి అమ్మగారూ! చిన్న బాబుగారిని ఎత్తుకుని కులాసాగా తిరిగొస్తారు! అప్పటిదాకా బాబుగారిని జాగ్రత్తగా చూసుకుంటాము నేను" అభయం ఇస్తున్నట్లుగా అన్నా, ఆమె కళ్ళల్లోనూ నీళ్ళు మెరిసాయి.

"నువ్వేం బాబుగారి పెళ్ళానివా? బాబుగార్ని నువ్వు చూసుకోడం ఏమిటే? ఈ ఆర్నెల్లూ అమ్మగారిలా రాజ్యం చేద్దాం అనుకుంటున్నావేమో -నిన్ను మానిపించిగానీ నేనీ ఇల్లు వదిలి వెళ్ళను!" పిచ్చి పట్టిన దానిలా అరిచింది వసుంధర.

శ్యామల అవాక్కైపోయి గోడకి అంటుకుపోయింది.

అప్పుడే బాత్ రూమ్ నుంచి వచ్చిన రామం, వసుంధర ఏమి అందో వినలేదుగానీ ఏదో ఆవేశంగా అరవడం మాత్రం విన్నాడు. "ఎందుకలా గొంతు చించుకుంటావ్ వసూ? పాపం, నీ కోసం అంత ప్రేమగా పూలు తెచ్చింది శ్యామల. దాన్ని అలా బెదరగొడ్తావెందుకు?" కొంచెం విసుగ్గా అన్నాడు.

"ఆహా, ప్రేమ! నెల్లాళ్ళుగ చూస్తున్నాను, ప్రతిదానికీ మీరు దాన్ని వెనకేసుకు రావడం, సానుభూతి కురిపించడం! నేను లేని ఈ ఆర్నెల్లూ దాంతో కులుకుదామన్న దుర్బుద్ధే మీకు లేకపోతే, దాన్ని పని మాన్పించేస్తానంటే ఏవో కుంటిసాకులు చెప్తారు తప్ప, ఒప్పుకోరెందుకని?" నెల్లాళ్ళుగా మనసులోదాచుకున్న విషాన్ని కక్కేసింది వసుంధర.

"ఆపండి!" వెర్రిదానిలా అరిచింది శ్యామల.

"మీ మనసులో ఇంత కుళ్ళు ఉందని నాకిప్పుడే తెలిసింది. లేకపోతే ఎప్పుడో పని మానేసేదాన్ని. సినిమాల్లోనూ, మీరు చదివే పుస్తకాల్లోనూ పని మనిషి అంటే ఎంతో నీచమైన దానిలాచూపిస్తారని నాకు తెలుసు. ఆ పుస్తకాలు చదివి పని మనిషి అంటే అయ్యగారిని వల్లో వేసుకునే టక్కులాడి లాగానే మీరు అనుకుంటారు. ఆ కథలు వ్రాసేదీ మీలాంటి వారే! మాకు నీతి నియమాలుంటాయని మీకు తెలియ చెప్తూ కథలు వ్రాయడానికి, మాకు చదువు లేదుగామరి! అదే మా బలహీనత. పని మనుషులంతా నీతి, జాతీ లేని వాళ్ళనుకోవడం మీ బలహీనత. ఇన్ని రోజులుగా చూస్తున్నా నన్ను నమ్మనందుకు నాకేం బాధలేదు. కానీ ఇన్నేళ్ళుగా కాపురం చేస్తున్నా మీ భర్తని కూడా అనుమానిస్తున్నారంటేనే నాకు ఆశ్చర్యంగా ఉంది. మీ మనసులో అనుమానం అనే చీకటి వచ్చేసింది. నేను మీ ఇల్లు వదిలి వెళ్ళినా అది మీ మనసును వదిలి వెళ్తుందని నాకు నమ్మకం లేదు. ఈ శ్యామల కాకపోతే మరో నిర్మల వెంట తిరుగుతున్నారేమో- అనే బాధ మిమ్మల్ని పీడిస్తూనే ఉంటుంది?" అంటూ తన మనసులోని అన్ని భావాలు చెప్పేద్దామనుకుంది శ్యామల.

కానీ అన్నింటినీ వ్యక్తం చేయగల సామర్థ్యం ఆమెకి లేదు. కనుకనే ఆవేశంతో వణుకుతున్న పెదవులని అదుపులోకి తీసుకుంటూ, "నేనట్లాంటి దాన్ని కాను. రేపట్నుంచీ పనిలోకి రాను." అని మాత్రం అని జారుతున్న చీకటి తెరల మధ్య నడుచుకుంటూ వెళ్ళిపోయింది.

ఆ రెండు మాటల్లోనే ఆమె మనసులో ఎంత బాధపడిందో గ్రహించగలిగింది వసుంధర. అందుకే వెళ్తున్న ఆమె వైపు తలెత్తి చూడలేకపోయింది.

ఆరుబయట చిక్క బడుతున్న చీకటి చందమామ ఆగమనంతో తెల్లబోయింది.


21 లక్షల క్రొత్త వ్యక్తులు గత సంవత్సరం డెట్ బిళ్లను వాడారు

దీనికి ఒక ప్రబల కారణం వుంది– డెట్ యొక్క ఉజ్వలమైన ఉతుకు

ఇపుడు ముందుకంటే ఎంతో ఎక్కువ మంది డెట్ బిళ్ల యొక్క ఉజ్వలమైన ఉతుకును ఇష్టపడుతున్నారు, వారంటారు; ఇది మిరమిట్లు తెలుపును, ఎంతో ఎక్కువ పొదుపును ఇస్తుంది.

ఉత్తమమైన డిటర్జెంట్ బిళ్లల వృద్ధి	
	క్రొత్త గ్రాహకులు
డెట్ బిళ్ల	**21,00,000**
రెండవ ఉత్తమ బిళ్ల	14,00,000
మొత్తము 49,00,000 క్రొత్త గ్రాహకులు	
మూలం: రిటైల్ స్టోర్ ఆడిట్ రిపోర్ట్: జనవరి-డిసెంబర్, 1979 వాడకపు ఆధారం: 1 బిళ్ల, ప్రతి నెల, ప్రతి వ్యక్తి	

21,00,000 క్రొత్త వ్యక్తులు డెట్ బిళ్లను వాడడం మొదలెట్టారు.
మరి మీరు ?



డెట్ బిళ్ల

వాడండి
తెలుపును పొందండి

Shilpi-DM-14A/80 Tel

సి ని మా వి శే షా లు -జి. వి. జి.

సిరిమల్లె నవ్వింది లో సీమ నుంచి దిగిన సివ్నోడు :

స్వూర్యారావు (రావి కొండలరావు) కూతురు సువత్సల (నిషా) "బావ కళ్ళకి నేను వేటగాడులో శ్రీదేవిలా కనిపించాలి," అని మేకప్ పులుముకొని తల్లి సుశీల (రాధ కుమారి)తో మేడ మెట్లు దిగింది. హాల్లో సూర్యారావు వెంట బ్రీఫ్‌కేస్ చేతబట్టి ఇటు అటు చూస్తూ వస్తున్నాడు రాజేంద్ర (మోహన్‌బాబు).

"ఏం, రాజేంద్రా! కులాసా ?" సుశీల అడిగింది.

"అమెరికాలో అనారోగ్యాలుండవ్. అంటే, అంతా కులాసానే!" అంటూ రాజేంద్ర, సిగ్గుపడుతున్న సువత్సల వంక చూసి, "మై గాడ్! ఎవరీ కంట్రీబ్యూటీ ?" అన్నాడు.

"మన సువత్సలరా. నువ్వు అమెరికా వెళ్ళేటప్పుడు గౌన్లేసేది," అన్నాడు సూర్యారావు.

"మరిప్పుడు శారీస్ ఎందుకు కడుతుందంకుల్! ఇదే గౌన్లు వేసే వయసు."

"కాళ్ళు కడుక్కో. భోంచేద్దువుగాని," అంది సుశీల.

"కాళ్ళా! అవెందుకు కడగడం ? అమెరికాలో చేతులతో భోంచేస్తారు. అక్కడ చేతులు కూడా కడిగే ప్రసక్తి ఉండదు. స్పూన్ అండ్ ఫోర్క్స్‌తో పని జరిగిపోతుంది."

ఇంతలో సువత్సల "అమ్మా! ఆ మనిషి, మాటతీరూ — అచ్చం 'కోరికలే గుర్రాలయితే'లో మోహన్‌బాబులా లేడూ బావ ?" అంది.

'మోహన్‌బాబా! వాడెవడు ? హూ ఈజ్ హి ?" అన్నాడు రాజేంద్ర పాత్రను అభినయిస్తున్న సాక్షాత్తూ మోహన్‌బాబు.

కృష్ణ, సుజాత, చంద్రమోహన్, నాగభూషణం, సాక్షి రంగారావు, రాజ్‌బాబు, జి. వరలక్ష్మి, జయమాలిని పాల్గొన్న రవి కళామందిర్ "సిరిమల్లె నవ్వింది" చిత్రాన్ని విజయనిర్మల దర్శకత్వంలో ఎం. ఎస్. ప్రసాద్, ఆదుర్తి భాస్కర్ నిర్మిస్తున్నారు. ఆదివిష్ణు కథకు జంధ్యాల సంభాషణలకర్త. మహదేవన్ సంగీత దర్శకుడు.



'జగమొండి' లో రతి

తొలి పేబాక్ ఆర్టిస్టుల గురించి ఎస్. జానకి

ఇటీవల మద్రాసులో 'శంకరాభరణం'లో పాల్గొన్న వారందరినీ ఒక సమాజం సన్మానించినప్పుడు ప్రసంగించిన నేపథ్య గాయని ఎస్. జానకి "వాణీ జయరాంను మొదట ఆలిండియా రేడియోలో పాడడానికి వచ్చినప్పుడు చూశాను. ఇప్పటికన్నా సన్నగా ఉండేవారు. సాధారణంగా అందంగా ఉండేవారు బాగా పాడలేరు. బాగా పాడేవాళ్ళు అందంగా ఉండరు — నాలాగా. ఐతే, చక్కదనంతోపాటు చక్కని గాత్రమూ గల వనిత వాణీ జయరాం... అలాగే ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం గూడూరులో లలిత సంగీత పోటీలో పాడినప్పుడు తొలిసారిగా చూశాను. ఆయన కూడా అప్పుడు సన్నగా ఉండేవారు. ఆయనకు ఆ పోటీలో మొదటి బహుమతి దక్కింది. ఆ బహుమతి అందజేస్తూ నేను 'చాలా బాగా పాడావు, బాబూ! ఎవర్నీ ఇమిటేట్ చేయకుండా పాడు. నీకు మంచి భవిష్యత్తు ఉంది,' అని చెప్పాను," అంటూ వేదిక మీద ఉన్న బాలసుబ్రహ్మణ్యం వంక తిరిగి, "ఏం, బాబూ! ఆనాడు నేనలా జోస్యం చెప్పిన విషయం జ్ఞాపకం ఉందా ?" అని ఎస్. జానకి అడిగితే, "ఉంది," అన్నారు బాలసుబ్రహ్మణ్యం నవ్వుతూ.

రాహుకాలానికి అతీతుడు

"మీరు బాణీలు కూర్చే పాటలు చాలావరకు హిట్స్ అయ్యాయి కదా ? మీరు ఇంటి నుంచి బయలుదేరే ముందు 'రాహుకాలం' వగైరాలు చూసుకుంటారా ?" అని సంగీత దర్శకుడు ఇళయరాజాను అడిగితే, "నేను రాహుకాలానికి అతీతుడ్ని. ఉదయం ఆరు గంటలకు ముందే ఇంటి నుంచి బయలుదేరుతాను. రికార్డింగ్ కార్యక్రమాలన్నీ ముగించుకొని, రాత్రి తొమ్మిది దాటాకగాని మళ్ళీ ఇంటికి చేరుకోలేను. ఈలోగానే రాహుకాలం ఆరంభమయ్యే వేళ, అంతమయ్యే వేళ గడిచిపోతాయి కదా ?" అన్నారు నవ్వుతూ.


నటరత్న యన్.టి. రామారావు నటించు
లక్ష్మీవిష్ణు ప్రొడక్షన్స్
ANNAPURNA
సూపర్‌మేన్
ఈస్ట్‌మన్ కలర్
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: వి.మధుసూదనరావు నిర్మాత: ఆర్.గోపాల్
అన్నపూర్ణ ఫిలింస్





సినిమా

సుజాత అనుకరించిన లేడీ డాక్టరు

"సుజాత" చిత్రంలో లేడీ డాక్టర్‌గా నటించేటప్పుడు, మా ఫామిలీ డాక్టర్ శ్రీమతి లతాశంకరనారాయణన్‌ను గుర్తుకు తెచ్చుకునే దాన్ని. స్టెతస్కోప్‌తో పరీక్షించడం, ఇంజెక్షన్ ఇవ్వడం – అంతా ఆమెను అనుకరించాను," అంది సుజాత.

బాలసుబ్రహ్మణ్యాం గురించి ఆయన శ్రీమతి

... వారు మద్రాసులో మా ఇంట్లోనే ఉంటూనే ఏ. ఎం. ఐ. ఇ. చదివారు. అలా ఏర్పడిన మా పరిచయం ప్రణయంగా మారి పరిణయానికి దారి తీసింది 1969లో.


వివాహానికి ముందు వారితో ఒకటి రెండు రికార్డింగ్‌లకు హాజరయ్యాను. వివాహమయ్యాక మేమిద్దరం ఎక్కడికైనా కలిసి బయలుదేరడానికే వీలుపడడం లేదంటే నమ్మండి. 1979 సెప్టెంబర్‌లో వారు అమెరికాలో ప్రోగ్రామ్‌లు ఇవ్వడానికి వెళ్లినప్పుడు నేను కూడా వెళ్లాను. ఆ 30 రోజులే మా హాలిడే ట్రిప్!


వారు ఇదివరకు రోజుకు 10–11 రికార్డింగ్ కార్యక్రమాల్లో పాల్గొనేవారు. ఎప్పుడో ఒక్కరోజు 13 పాటలు కూడా పాడారని గుర్తు. ఈ ఏడు నుంచి తగ్గించుకున్నారు. ఉదయం 9 నుంచి రాత్రి 9 వరకు మాత్రమే రికార్డింగ్‌లలో పాల్గొంటున్నారు. ఇంతవరకు ఈ నియమాన్ని పాటిస్తూ వస్తున్నారు. ఇటుపైన ఏమౌతుందో చెప్పలేం కదా?

ఒకేరోజు విభిన్న రసాల పాటలు పాడినా– ఇంటికొచ్చాక వారు రికార్డింగ్స్ సంగతంతా మరచిపోతారు. పిల్లలతో ఆడుతూ, పాడుతూ కాలక్షేపం చేస్తారు కాస్సేపు.

ఇంట్లో రిహార్సల్స్ చేసుకోవడమంటూ ఎప్పుడూ ఉండదు.

ఇదివరకు తమిళ పాటలు తెలుగులో





రాసుక న డవారు ఆ తర్వాత తమిళం నేర్చుకున్నారు.

మా పిల్లలు పల్లవి, చరణ్ బాగా పాడతారు వీణ, వయొలిన్ నేర్చుకుంటున్నారు కూడా.

శైలజకు అభిమానుల దగ్గర్నించి తమిళంలో వచ్చే లేఖలను మా వంటమనిషి చదివి వినిపిస్తుంటుంది.

లేఖలంటే ఓ విషయం గుర్తొస్తోంది చాలా కాలం క్రితం లక్ష్మి అనే ఓ కాకినాడ అమ్మాయి మా వారికి తరచు ఉత్తరాలు రాస్తుండేది. అప్పుడు మేం ఆళ్వార్‌పేటలో ఉండేవాళ్ళం. ఉన్నట్టుండి ఒకరోజు మా ఇంటికే వచ్చేసిందా అమ్మాయి. అంతదూరం నుంచి మా పల్లవిని చూడ్డానికి బయలుదేరి వచ్చానంది. కాని, ఆ తర్వాత మాకు తెలిసిందేమిటంటే — వాళ్ళ ఊళ్లో తనకు వివాహానికి నిశ్చితార్థం జరిగాక వాళ్ళ వాళ్ళకు చెప్పకుండా చెయ్యకుండా ఎకాయెకిన మద్రాసుకు వచ్చి పడిందని. మా పల్లవిని తనే మెడిసన్ చదివిస్తానంది. అంతటితో ఊరుకోలేదు. మా ఇంటి పనులు కూడా చేయడం మొదలెట్టింది. ఇక ఆ అమ్మాయిని వాళ్ళ ఊరికి పంపించేసరికి మా తల ప్రాణం తోకకు వచ్చినంత పనైందంటే నమ్మండి.

మా వారికి పాత "దేవదాసు", "శంకరాభరణం, నాగమల్లి, శివరంజని" చిత్రాల్లోని పాటలంటే ఎంతో ఇష్టం.

నాకు నచ్చిన వారి తమిళ గీతం "ఆయిరం నిలవే వా!" అన్నది. తెలుగులో ఎన్నో ఉన్నాయనుకోండి ...

'వివ్వలాంటి నిజం'లో సత్యనారాయణ

'తాతయ్య ప్రేమ లీలలు'లో సీమ

'పిల్ల జమీందార్'లో అక్కినేని

'గోల నాగమ్మ'లో జయమాలిని





'కేటుగాడు'లో మోహన్‌బాబు, సీమ

సినిమా

మదనమంజరిలో మామూలు మనిషిగా మదన్

మహారాణి (ఎస్. వరలక్ష్మి) మందిరం ... మదన్ (రంగనాథ్) ప్రవేశిస్తూ, "అమ్మా!" అన్నాడు.

"రా, మదన్. కూర్చో, నాయనా! త్వరలో నీకు పట్టాభిషేకం చేసి, ఈ రాజ్యభారాన్ని నీకు అప్పగించాలనుకుంటున్నాను."

"రాజ్య పరిపాలనకు కావలసిన లోకానుభవం కాని, జీవితానుభవం కాని ప్రస్తుతం నాకు లేవమ్మా! ముందు నేను దేశ సంచారం చేసి, దేశ పరిస్థితులను, ప్రజల స్థితిగతులను తెలుసుకోవాలనుకుంటున్నాను."

"అదీ మంచిదే. తగిన సిబ్బందితో, సకల రాచమర్యాదలతో దేశమంతా పర్యటించు."

"అధికార హోదాలో వెళ్తే, ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవటం కష్టమమ్మా. అందుకే ఒక సామాన్య పౌరునిగా వెళ్ళి, సామాన్యులతో కలిసి తిరిగి, దేశ పరిస్థితుల వర్తం చేసుకుంటాను."

"అలాగే!"

మదన్ వెళ్ళిపోగానే మంత్రి ప్రవేశించాడు. "అమాత్యా! వెంటనే యువరాణి రమాదేవిని తీసుకొని మన రాజధానికి తరలి రమ్మని మా అన్నగారైన స్వర్ణపురి మహారాజులకు కబురు చేయండి," అంది మహారాణి.

"చిత్తం! అంటూ ఆ కార్యార్థమై నిష్క్రమించాడు మంత్రి

దర్శక నిర్మాత బి. విఠలాచార్య సమర్పించే "మదనమంజరి" జానపద చిత్రం త్వరలో విడుదలవుతుంది.

సీతారాములులో దారికి అడ్డదారి

సీత (జయప్రద), రవి (మోహన్‌బాబు) కోర్టు నుంచి ఇంటికి తిరిగొచ్చారు.

సీత ఆవేశంతో పిడికిలి బిగించింది. "నేను ఓడిపోకూడదు. ఆ వెధవల ముందు నేను ఓడిపోకూడదు. కోర్టు చెప్పినట్టు నేను నష్టపరిహారం చెల్లించను," అరిచింది.

"నేను బ్రతికుండగా నిన్ను చెల్లించనిస్తానా, సీతా? దానికో ఉపాయం ఆలోచించాను," అన్నాడు రవి లేని నవ్వు తెచ్చుకొని.

"ఏమిటి?"

"ఫ్యాక్టరీని ఎవరికైనా అమ్మేసినట్టు రాసేద్దాం."

"అలా చెయ్యొచ్చా?"

"చెయ్యొచ్చా—ఏమిటి, సీతా? ప్రతి ఊరికీ ఓ దారి ఉంటుంది. ప్రతి దారికీ ఓ అడ్డదారి ఉంటుంది. ఏ అడ్డదారి నుంచి వెళ్ళినా – ఊరు దాటి పోడానికి ఓ దారి దొరుకుతుంది. ఉన్నుండు. నే వెళ్ళి సేట్‌గార్ని తీసుకొస్తాను," అంటూ బయలుదేరాడు రవి.

సీత బలంగా నిశ్వాస వదిలింది.

దాసరి నారాయణరావు స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో హీరో కృష్ణంరాజు సమర్పించే జయకృష్ణా మూవీస్ "సీతారాములు" చిత్రంలో సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, సుకుమారి, జయమాలిని ఇతర ముఖ్య పాత్రధారులు. జయకృష్ణ నిర్మాత.

'సన్నాయి అప్పన్న'లో జి. వి. జి.



PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD


ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

కొన్ని ఆకర్షణలు

మా ఊరి సమస్య





అరణ్య కాండ

ఇది నారీ దృక్పథం

పి. గణపతిశాస్త్రి

మద్రాసు సినీ డైరీ

విజయవాడ సినిమా వార్తలు

గ్రంథ సమీక్షలు

వారఫలాలు

డాక్టర్ కబుర్లు

ప్రేక్షకుల తీర్పు

ఆయుర్వేద సుభాషితాలు

నమ్మదగిన వార్తలకి, నిజాయితీకల వ్యాఖ్యలకి ఆంధ్రపత్రిక



'ప్రేమ తరంగాలు'లో ఒక దృశ్యం

సినిమా

రగిలే హృదయాలులో రోషావేశాలు

పాడెమీద ఓ యువతి భౌతికకాయం ఆవేశపూరితులైన ప్రజాసమూహం ముందున్న రాము (కృష్ణ) ను చూసి చకితుడైన మోహన్ (మోహన్‌బాబు) "ఏమిటీ ఊరేగింపు ?" అన్నాడు

"పల్లకీలో ఊరేగవలసిన ఈ పిల్ల — పాడె మీద ఊరేగవలసివచ్చింది. దీనికి జవాబు కావాలి మాకు !" అన్నాడు రాము

"జవాబివ్వవలసిన అవసరం నాకు లేదు."

"తప్పు చేసినవాడివి గనుక — ఆ అవసరం నీకే ఉంది"

"బెదిరిస్తున్నావా ?"

"కాదు; హెచ్చరిస్తున్నాను. ధనవంతులమనే అహంకారంతో బీద పేదల బ్రతుకుల్లో నిప్పులు పోస్తే, ఆవేశంతో రెచ్చిపోయే ఈ ప్రజావాహిని చూపుల్లోని వేడికి మలమలమాడిపోతావ్ — జాగ్రత్త !"

"భేష్ ! నీకు భాష బాగా వచ్చు. నా ఎస్టేట్ లోనే నన్ను నిలబెట్టి ప్రశ్నించే ధైర్యమా నీకు ? ఇస్తామురా -- నీ ప్రశ్నలకు జవాబిస్తాము మాటలతో కాదు, తూటాలతో. చూపుల వేడితోనే నన్ను కాల్చేసే ఈ గొర్రెలమంద ధైర్యాన్ని నీ కళ్ళారా నీవే చూడు !" అంటూ మోహన్ తుపాకీని గాలిలోకి పేల్చాడు. అందరూ పారిపోగా జేవురించిన ముఖంతో నిలుచుండిపోయిన రాము కళ్ళల్లోకి చూస్తూ, "నీ మనుషుల గుండెబలం నీ కర్థమైందా, మిస్టర్ ? శవాలను వెంటేసుకుని విప్లవం సాధించాలనుకున్నావ్ పాపం ! నువ్వేం భగత్‌సింగ్‌వా ? అల్లూరి సీతారామరాజువా ?" అని వికటాట్టహాసం చేశాడు మోహన్

రాము తగిన జవాబిచ్చాడు, మాటలతో కాదు; చేతలతో.

ఎం. మల్లికార్జునరావు దర్శకత్వం వహించిన నవచిత్ర ఇంటర్నేషనల్ వారి "రగిలే హృదయాలు" చిత్రానికి సనత్‌కుమార్, నారాయణబాబు నిర్మాతలు

గయ్యాళి గంగమ్మలో అన్ని నొప్పులకు అమృతాంజనం

నాను (చంద్రమోహన్), డాక్టర్ నంబియార్ గెటప్‌లో హాస్పిటల్ గదిలో కూర్చొనుండగా పొందూరు ఖద్దరు బట్టల్లో రాజకీయ నాయకుడిలా ఉన్న ఓ వ్యక్తి వచ్చి, "నిన్నటి నుంచి బాగా కడుపు నెప్పిగా ఉందండీ," అన్నాడు.

నాను తృప్తి పడబోయి వెంటనే తమాయించుకొని, "ఉండును — ఉండును. మీరేం పని చేస్తారు ?" అన్నాడు.

"రాజకీయాల్లో ఉంటాన్నేను"

"అట్లనా ? మొన్ననే ఎలక్షన్లు కూడా అయిపోయినయి గదా ? రెండు చేతుల్తో తినుంటారు"

"అబ్బే... పెద్దగా తిన్లేదండి మామూలే.. మీరేదైనా మందు రాసిస్తే ..."

నాను కంగారుపడి, "మందా ? ...మందు.. కడుపునెప్పి గదా అంటిరి ? సరే... మందు ఇస్తాను ... ఓ పని చెయ్యండి. అమృతాంజనం లేదూ — అమృతాంజనం ? అది ఇంత తీసి టబక్కన మింగేయండి," అన్నాడు.

రోగి వింతగా చూస్తూ, "అమృతాంజనమా ? అది తలకు రాసుకునే మందు కదా ?" అన్నాడు

"కరెక్టు ... తలనెప్పికి తలకి పూయాలి. కడుపునెప్పికి కడుపులోకి మింగాలి...అమృతాంజనం తగ్గించలేని నెప్పే లేదప్పా ! తలనొప్పా ? ... పన్నా ?...ఒళ్ళు నొప్పులా ?...అన్ని నొప్పులకు వాడండి అమృతాంజనం ... వెళ్ళండి."

దాంతో బ్రతుకుజీవుడా అంటూ ఆ రోగి బయటపడ్డాడు.

కె. ప్రభాకర్ సమర్పించే తిరుపతి ఇంటర్నేషనల్ "గయ్యాళి గంగమ్మ"లో సూర్యకాంతం, నాగభూషణం, గుమ్మడి, లక్ష్మీకాంత్, రజని, పల్లవి, పి ఆర్. వరలక్ష్మి, జయభాస్కర్, పి. ఎల్. నారాయణ, మాడా పాత్రధారులు. సత్యానంద్ — జంధ్యాల కూర్చిన కథకు జంధ్యాల సంభాషణలు, చక్రవర్తి స్వరకల్పనలో వేటూరి గీతాలు రాశారు. నిర్వహణ : డి. ప్రసాద్. బీరం మస్తాన్‌రావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కె విద్యాసాగర్, ఎం. కాన్ నిర్మాత.







అధిక దిగుబడి ప్రతి పైరునుండి ప్రతి సారి పొందాలంటె మీ భూమిలో సారం అధికంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది.

మీ భూసారం అధిక స్థాయిలో ఉండేందుకు ఈ క్రింది పద్ధతులు అవలంభించండి.

1. సిఫార్సు ప్రకారం నత్రజని, భాస్వరం, పొటాసియంలను విజయ్ ఎరువుల ద్వారా అందించండి.

మోతాదు (ఎకరాకు కిలోలలో)

పైరు	దుక్కిలో విజయ్ 14-28-14
వేరుశనగ (నీటిసాగు)	85
వేరుశనగ (వర్షాధారం)	50
పప్పుదినుసు పైర్లు (వర్షాధారం)	50

2. అధిక దిగుబడులకు విజయ్ ఎరువులను సరిఅయిన సమయానికి సరిఅయిన పద్ధతిలో వేయండి.
3. పశువుల పెంట, చెత్త చెదారాలను భద్రపరచిపొలంలో కలియ దున్నండి.


ఇంకా వివరాలు కావలిస్తే ఈ క్రింది చిరునామా నుండి పుస్తకాలు తెప్పించుకొని తెలుసుకోండి.

ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, కాంతినగర్,
హైదరాబాదు-500 028

మీ పిల్లలకు అవసరం
పుష్టికరమైన ఆహారం
మీ పైర్లకు అవసరం
విజయ్



నాణ్యమైన, నమ్మకమైన విజయ్ ఎరువులను తయారుచేయువారు
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
మణలి, మద్రాస్ 600 068



MFL 2267



'మానవుడు – మహనీయుడు'లో సుజాత, శోభన్‌బాబు

సినిమా

ఊరు నిద్ర లేచింది

హైదరాబాద్‌లో జూన్ 9న ప్రారంభింపబడిన శ్రీ విజయదుర్గ క్రియేషన్స్‌వారి పై చిత్రంలో రంగనాథ్, ప్రభాకరరెడ్డి, చక్రపాణి, సాక్షి, మాలి, చిక్కం సూర్యనారాయణ, కవిత, రాజ్యలక్ష్మి, జయమాలిని, గెస్ట్‌గా సత్యేంద్రకుమార్ పాల్గొంటున్నారు. ఆర్. రామారావు ఛాయాగ్రాహకుడు. ఇ. డి. పి. రావు కథకుడు, నిర్మాత శ్రీనివాసరావు సహదర్శకుడు. పి వెంకటేశ్వరరావు సంకలనకర్త. స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం ఇ. వి. రెడ్డి.

47 రోజులు

కె. బాలచందర్ దర్శకత్వం వెలువే "47 రోజులు" అనే చిత్రానికి జూన్ 4న తొలి గీతం ధ్వనిముద్రిక చేయబడింది. ఫ్రాన్స్, స్విట్జర్లెండ్, జర్మనీ, ఇటలీలలో షూట్ చేయబడుతుందని నిర్మాత ఆర్. వెంకట్రామన్ చెప్పారు. చిరంజీవి, జయప్రద, లూసియా అనే స్విట్జర్లెండ్ నటితోపాటు గెస్ట్‌లుగా శరత్‌బాబు, రమాప్రభ, శివశంకరి పాల్గొంటారు గణేశ్‌పాత్రో, విశ్వనాథం, ఆత్రేయ, లోకనాథ్, కిట్టు తెరవెనుక కృషి చేస్తారు. ఈ చిత్రం తమిళంలోనూ తయారౌతుంది.

నమో నారాయణ

"మీ ఆరాధ్యదైవం ఎవరు ?" అని అడిగాము మోహన్‌బాబును. 'చిన్నప్పట్నుంచీనిష్కల్మషమూర్తి నారాయణుడ్ని ఆరాధిస్తున్నాను. మా నాన్నగారి పేరు నారాయణ. నేడు నేనింతవాడనవడానికి కారకులు మా గురువుగారు దాసరి నారాయణరావుగారు. నా ముఖానికి వేషరచన చేసే శిల్పి నారాయణ. నాకు సర్వం నారాయణమయం," అన్నారు "కేటుగాడు" చిత్రం సెట్‌లో. ఆ చిత్రంలో ఆయనే హీరో.

ఊరకలువేసే వయసు, ఊరించేసే సొగసు శ్రీప్రియ సొంతం. ఆ శ్రీప్రియ సొగసును మరింత చేసేది లక్స్.



సొగసైన తార శ్రీప్రియ. ఆమె తన అందాన్ని తీర్చిదిద్దుకునేందుకు నిరంతరం కోరుకునేది లక్స్.

''నా చర్మ సౌందర్యాన్ని కోమలంగానూ, మనోహరంగానూ రూపొందించుకునేందుకు నాకు లక్స్ కావాలి.'' అంటుంది శ్రీప్రియ.



శుద్ధమైన, సౌమ్యమైన లక్స్–

సినిమా తారలకు సౌందర్యాన్నిచ్చే సబ్బు

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన.

HIL.5568

పందెం

ఎ.యం. అయోధ్యారెడ్డి



"డామిట్! దిసీజ్ టూ మచ్" కోపంతో రెచ్చిపోయేడు మేనేజరు సదాశివరావు.

"టూ మచ్ కాదు సార్ ...! అంతకన్నా యింకా ఎక్కువే. ఆ సుబ్బారావు రోజు రోజుకీ ఆఫీసులో ఓ న్యూసెన్స్ సృష్టిస్తున్నాడు. అందుకు తోడు అందర్నీ వెర్రి వెంగళప్పల్ని చేసి మరీ జేబులు ఖాళీ చేస్తున్నాడు" అన్నాడు హెడ్ గుమాస్తా లోకనాథం సవినయంగా.

సదాశివరావు ఆవేశంతో ముక్కుపుటా లెగుం వేసాడు. కోపం వచ్చినప్పుడల్లా అట్లా చేయటం ఆయనకో అలవాటు. దరిమిలా ముక్కు మీదకు జారిన కళ్ళద్దాలనోమారు సరిజేసుకున్నాడు.

"ఈ సుబ్బారావు విషయం మొదట్లోనే నాకెందుకు చెప్పలేదూ ?" అని ప్రశ్నించాడు తన ఆవేశాన్ని కొంచెం కంట్రోల్ చేసుకునేందుకు ప్రయత్నిస్తూ.

లోకనాథం ఈ ప్రశ్నకి కొద్దిగా ఇబ్బంది పడిపోయి చంకలో ఉన్న ఫైళ్ళ నోమారు సర్దుకున్నాడు.

"చెప్పాలనే అనుకొన్నాన్సార్! కాని, మరీ ఇంత చిన్న విషయాన్ని మీ దాకా తీసుకురావటం సిల్లీగా వుంటుందేమోనని..." నసిగాడు చిన్నగా.

"ఐసీ!" సాలోచనగా తల పంకించాడు సదాశివరావు. ఓ క్షణం మవునంగా వుండిపోయాక తిరిగి అన్నాడు —

"అయితే మన ఆఫీసులో వున్న ఇంత మందిలో ఏ ఒక్కళ్ళకూ మతుల్లేకుండా పోయాయన్న మాట. ఆ సుబ్బారావు అంత ఈజీగా మీ జేబులు ఖాళీ చేస్తుంటే చూస్తూ ఊరుకున్నారా?"

"ఏం చెయ్యమంటారు సార్ ? అతనేం దొంగతనంగానీ, మోసంగానీ చెయ్యటం లేదుగా... ఏమైనా అంటానికి? పందెం కాసి గెలుస్తున్నాడు. మా డబ్బులు లాక్కుంటున్నాడు."

"ఐసీ!" మళ్ళీ మరోసారి సాలోచనగా తల పంకించుతూ బట్టతల నోమారు నిమురుకున్నాడు సదాశివరావు.

"సుబ్బారావ్ అలాంటి వాడని తెలిసీ, మీరతనితో బెట్స్ ఎందుక్కాస్తున్నారు ? మానుకుంటే సరిపోతుందిగా ?" అన్నాడు.

లోకనాథం చిన్నగా నవ్వేడు —

"అదే సార్ చిక్కు! సుబ్బారావులో ఓ గొప్ప టెక్నిక్కుంది. మాట్లాడుతూ మాట్లాడుతూనే ఎదుటివాణ్ణి మంచి మూడ్‌లోకి లాగి పారేస్తాడు. అలా మనం మూడ్‌లో వున్నప్పుడే అతను మనతో బెట్ చేస్తాడు."

"అదేవిటయ్యా! ఆ బెట్ చేసేముందు మీరు కొంచెం మీ ఒరిజినల్ మెదళ్ళతో ఆలోచించొచ్చుగా!... మీరా బెట్‌లో నెగ్గేదీ లేనిదీనూ..."

"అది మనకి తెలీదుగా... సార్!"

"నాన్సెన్స్! తెలీకుండా ఎలా పోతుందీ ? అసలు నీకంతగా నమ్మకంలేని విషయాలమీద బెట్ చేయటమెందుకూ ?"

"సుబ్బారావు టాలెంట్ అంతా అక్కడే వుంది సార్! నిజానికి అతనితో బెట్ చేయబోయే ప్రతివారూ... అందులో తామే గెలుస్తామన్న భ్రమతో పందెం కాస్తారు. అసలు సుబ్బారావు ఎదుటి మనిషినలా రెయిజ్ చేస్తాడు. చివరికి పందెం ఓడిపోయి జేబులు ఖాళీ చేసుకున్న తర్వాత గానీ... తెలివి తెచ్చుకుని బిక్కమొఖాలేసుకుంటారు."

"ఊఁ బెట్ చేయటంలో సుబ్బారావు అంత మొనగాడన్న మాట! సరే! అలాంటప్పుడిక నన్నేం చేయమంటావ్? మీరు మీ బుద్ధిపూర్వకంగా పందెం కాసి ఓడిపోతుంటే... ఇంక నేను చేసేదేముందీ ?"

సదాశివరావు అలా అనగానే లోకనాథానికి చాలా నిరుత్సాహం కల్గింది. అతను సుబ్బారావ్ మీద చాలా కసితో వున్నాడు బాస్‌తో చెప్పి ఎలాగైనా సరే — అతని పని పట్టించాలనే తాపత్రయంతోనే ఈరోజు అతను సదాశివరావు ముందు ఈ విషయాన్ని ఎత్తేడు.

"లేదు సార్! మీరు తప్పక అతనిమీద చర్య తీసుకోవాలి. లేకపోతే లాభంలేదు. రాను రాను... అతని ఈ విపరీత మనస్తత్వంవల్ల ఆఫీసులో అందరికీ ఇబ్బంది కల్గుతోంది. అతనితో బెట్ చేయటం మాకూ సరదాగానే వున్నా...ఒక్కోసారది పీకలమీదికొస్తూంది.

ఒకసారి పందెం గెలిచాక, అతను డబ్బు విషయంలో చాలా కర్కోటకుడు సార్. కక్కించి గానీ ఒదలడు — నెలాఖరు రోజుల్లో చచ్చీ చెడీ ఎక్కడన్నా అప్పు తెచ్చుకున్నా... అవి మాకు దక్కుతాయన్న నమ్మకం లేకుండాపోతోంది."

హెడ్‌గుమాస్తా ప్రాధేయపూర్వకంగా చెబుతోంది వింటూ జేబులోంచి సిగరెట్ కేస్ బయటకు తీసాడు సదాశివరావు.

ఒక సిగరెట్ సుతారంగా పెదాల మధ్య ఇరికించుకొని అగ్గిపుల్ల గీసి వెలిగించుకున్నాడు.

"అయితే... ఆ క్లర్కు సుబ్బారావు మీ అందరికీ ఓ సమస్య అయ్యాడన్నమాట." అన్నాడు రింగులుగా సిగరెట్ పొగని సీలింగ్‌కేసి వొదుల్తూ.

"అవును సార్! మీరెలాగైనా అతని ఈ విపరీతపు అలవాటుని మాన్పించాలి."

"ఐసీ!" తల పంకించారాయన — "ఓ. కే! ఆ హీరోగారి పని నేను పడతాలే! మళ్ళీ ఎప్పుడూ మీతో ఎట్లాంటి పందేనికి దిగకుండా చేస్తాను, నువ్వింక వెళ్ళు —" సిగరెట్ ఆష్‌ట్రేలో పడేసి కాగితాల్లోకి చూపులు మరలుస్తూ, ఆ సంభాషణకి అంతటితో ఫుల్‌స్టాప్ పెట్టేడు సదాశివరావు.

* * *

"యస్ సార్! ఇటీజ్ ట్రూ ... వాట్ ఐ యామ్ సేయింగ్! కావాలంటే పందెం కాస్తాను" సుబ్బారావు మరోసారి ఎంఫసైజ్ చేస్తూ అన్నాడు.

"వాట్ నాన్సెన్స్ యూఆర్ టాకింగ్ ? నేనీ రోజు అండర్‌వియర్ తొడుక్కురాలేదనా ... నువ్వనేది ?" కోపంగా అరిచాడు సదాశివరావు, ముక్కుపుటాలు అదిరిపోతుండగా.

'యస్ సర్!" చాలా సిన్సియర్‌గా సమాధానం చెప్పేడు సదాశివరావుకి ఎదురుగ్గా నిలబడి వున్న సుబ్బారావు "అఫ్‌కోర్స్! మీరది కావాలని తొడుక్కోవటం మానెయ్యక పోవచ్చు. కేవలం మర్చిపోయారంటున్నాను — అంతే! ఆఫీసు హడావిడివల్లో ... మరెందువల్లో."

"సుబ్బారావ్!" గద్దించాడు సదాశివరావ్ కోపంతో పిడికిలి బిగించి బల్లమీద గుద్దుతూ.

"ఫూలిష్‌గా మాట్లాడకు. నేనీ రోజు అండర్ వియర్ తొడుక్కుందీ...లేనిదీ నాకు బాగా తెలుసు. ఆఫీసులో అందరి వద్దా చేసినట్లుగా నా దగ్గిరా లాజిక్కులు వేద్దామనుకుంటున్నావేమో! అలాంటి పప్పులు మనదగ్గిర ఉడకవ్ జాగ్రత్త!"

"కావచ్చు సార్! కాని చెప్పండి ? ఈ పందేనికి మీరు సిద్ధమా ? కాదా ?"


ఒక్క క్షణం ఆలోచించేడు సదాశివరావు. ఆ తర్వాత అన్నాడు —

"ఓయస్ ... సుబ్బారావ్! ఈ బెట్‌కి నేను [illegible]"

ఇప్పుడు! హాయిగా సేవించండి సంతృప్తి నిచ్చే చిక్కని, కమ్మని టీ!

లిప్టన్ టాప్ స్టార్ టీ

చిక్కని కమ్మని టీ కోసం నిజంగా మీరు ఎదురు చూస్తున్నారు. అదే క్రొత్త లిప్టన్ టాప్ స్టార్. అత్యుత్తమమైన మంచి ఎగుమతి రకం డస్ట్ టీ రకాలను మేళవించి చిక్కటి కమ్మని టీ కోసం చూచే మీలాంటి వారి కోసమే యీ టీ. నేడే లిప్టన్ టాప్ స్టార్ కావాలని అడగండి. పూర్తిగా ఫాయిల్‌లోనే ప్యాక్ చేసారు గనుక తాజాగా, చిక్కగా, కమ్మగా మీరు కోరినట్లు వుంటుంది.



LT/CAS-1/77R TEL

సంతృప్తి నిచ్చే స్ట్రాంగ్ టీ

పందెం

''అయితే పందెం ఎంతనో చెప్పండి ?''

''నువ్వే చెప్పు ! నేనంతకైనా సిద్ధమే.''

''నా వంతు పందెం ఏభై రూపాయలు సార్ ! మీరు గనుక గెలిస్తే ఈ డబ్బు తీసుకొండి.'' జేబులోంచి ఐదు పది రూపాయల నోట్లు తీసి టేబుల్ మీద పెడుతూ అన్నాడు సుబ్బారావు.

సదాశివరావు కొంచెం డైలమాలో పడిపోతూ చూశాడు — నోట్ల వంకా ... సుబ్బారావ్ వంకా. కాస్సేపు మవునంగా అలాగే వుండిపోయాడు, తన్ను తాను మరోమారు రియలైజ్ చేసుకుంటూ.

సుబ్బారావ్ ధోరణి ఆయనకి చాలా సిల్లీగా వుంది. పిచ్చిగానీ, తను పాంటు లోపల అండర్ వియర్ తొడుక్కుందీ లేనిదీ . అతనికేం తెలుసు ? తనకి బాగా తెలుసు తను తొడిగేడు ! కాని... ??

ఇంత సింపుల్‌గా ఓడిపోలాడా సుబ్బారావు ? ఆఫీసులో అంతమందిలో సంచలనం సృష్టించిన వాడు !

''ఏమిటి ఆలోచిస్తున్నారు సార్ ? బెట్ ఉపసంహరించు కొంటారా ... చెప్పండి ? నాకేం అభ్యంతరం లేదు. ఇందులో బలవంతం కూడా ఏమీ లేదు.'' సుబ్బారావు నవ్వుతూ రెచ్చగొట్టినట్లుగా అనటంతో తల విదిలించి ఆలోచనల్ని పారద్రోలాడు సదాశివరావు.

''నో నో సుబ్బారావ్ ! ఐ యామ్ రెడీ !''

''ఒక్క షరతు సార్ !''

''ఏమిటది ?''

''ఈ బెట్ ఫలితం యెలా వున్నా . మీరు మాత్రం స్పోర్టివ్‌గా తీసుకోవాలి'' సదాశివరావు తల పంకించాడు.

''సరె ! మిస్టర్ సుబ్బారావ్...''

''అయితే మీరు కొద్దిగా లేచి నిలబడి మీ పాంటు లోపల అండర్‌వియర్ చూపించండి. మరేం ఫరవాలేదు సార్... పాంటు పూర్తిగా విప్పక్కర్లేదు — కొద్దిగా బటన్స్ విప్పండి చాలు, నేను ఒప్పుకుంటాను'' సుబ్బారావు సజెస్ట్ చేశాడు.

సదాశివరావు తల పైకెత్తి ఓ మారు చుట్టూ చూసేడు అది తన పర్సనల్ రూమ్. ఎవరూ రారు పర్మిషన్ లేకుండా. ఎవరూ చూసే అవకాశం కూడా లేదు.

అతను తల తిప్పి, సుబ్బారావుకేసి సూటిగా చూశాడు. అతని మొహంలో ఏ భావమూ లేదు. కళ్ళల్లో ఎట్లాంటి హేళనతోకూడిన భావం లేదు.

సదాశివరావు లేచి నిలబడ్డాడు. చటుక్కున పాంటు కొద్దిగా విప్పి లోపల అండర్‌వియర్ సుబ్బారావ్‌కి కనబడేలా చూపి... కనబడేలా చూపి మళ్ళీ వెంటనే బటన్స్ పెట్టేసుకున్నాడు.

''హేవ్ యూ సీన్ మిస్టర్ సుబ్బారావ్ ?''

''యస్ సర్ !'' అన్నాడతడు సిన్సియర్‌గా.

''దెన్ వాడ్డూయూ సే నౌ ?'' నవ్వుతూ చూశాడు సదాశివరావు.

సుబ్బారావు మొహాన్ని గంభీరంగా పెట్టాడు. సుదీర్ఘంగా నిట్టూర్పు వదులుతూ — ''ఓకే సార్ ! బెట్ మీరే గెలిచారు. నేను అగ్రీ అవుతున్నా. ఇదిగోండి ! ఈ ఏభై రూపాయలూ తీసుకొండి'' డబ్బును చేత్తో ముందుకుతోస్తూ... లేచి నిలబడేడు సుబ్బారావు.

సదాశివరావు హాపీగా మందహాసం చిలికించేరు. సిగరెట్ ఒకటి తీసి, వెలిగించి పొగ విలాసంగా వొదిలేరు. ఆ తర్వాత ఓ క్షణం సుబ్బారావ్ మొహంలోకి చూసి, తీరిగ్గా ఛైర్లో వెనక్కి వాలేరు.

ఆయనకి మహదానందంగా వుంది — అంత ఈజీగా సుబ్బారావుని ఓడించినందుకి.

వెనుదిరిగి పోబోయాడు సుబ్బారావు.

''చూడు సుబ్బారావ్ ..'' అంటూ వెనక్కి పిలిచారాయన.

''నీ పేరు చెప్తితే చాలు... మన ఆఫీసులో అందరూ భయపడ్తున్నారు. ముందు నేనుకూడా బాగానే ఎక్స్‌పెక్ట్ చేశాను సుమా నీ గురించి కాని... ప్చ్... లాభంలేదోయ్ ! చాలా తేలిగ్గా ఓడిపోయావ్. ఇకముందెప్పుడూ ఎవర్తోనూ యిలా బెట్ చేయకు. ముఖ్యంగా మన ఆఫీసులో. ఇంద... ఈ యాభయి రూపాయలూ తీసుకో.''

తల వంచుకొని వింటున్నవాడల్లా సుబ్బారావ్ ఇటు తిరిగి ఆశ్చర్యంగా చూశాడు —

''ఏభై రూపాయలా ? ఎందుకు సార్ ?'' అన్నాడు.

సిగరెట్ నుసి సుతారంగా ఆష్‌ట్రేలో రాలుస్తూ అన్నాడు సదాశివరావు — ''నీ డబ్బు నాకేం అక్కర్లేదోయ్ !' నేనీ డబ్బు కోసం నీతో పందెం కాయలేదు. నీ పోరు భరించలేక పోతున్నామంటూ, నీ మీద ఏదైనా చర్య తీసుకోవాలంటూ వచ్చిన కాంప్లయింట్‌ని బట్టి ... అఫీషియల్‌గా చర్య తీసుకోలేను కాబట్టి నిన్నీ విధంగా పట్టి చూశాను. అంతేకాని నీ డబ్బు కోసం కాదు. ఇది తీసికొని వెళ్లిపో.''

సుబ్బారావు మౌనంగా డబ్బు తీసుకొని జేబులో పెట్టుకున్నాడు. ''థాంక్యూ సార్ !'' అన్నాడు మెల్లగా వినబడీ వినబడనట్లుగా.

''దెన్ యు కెన్ గో !''

తలుపు తెర్చుకొని బయటకి వెళ్లిపోయాడు సుబ్బారావ్.

* * *

మరో పావుగంట తర్వాత —

తలుపు బయట్నుంచి — ''మే ఐ కమిన్ సార్?'' అన్న కంఠం వినబడితే తలయెత్తి చూస్తూ - ''యస్ కమిన్ !'' అన్నాడు సదాశివరావు.

హెడ్ గుమాస్తా లోకనాథం తలుపులు త్రోసుకొని చాలా హడావిడిగా మేనేజరు ఎదుటికొచ్చాడు.

''వాడ్డూయూ వాంట్ ?'' గంభీరంగా ప్రశ్నించాడు సదాశివరావు.

''సర్ ! మీరు ... మీరు '' మాట పూర్తి చేయలేక ఆగిపోయాడు లోకనాథం. తటపటాయిస్తూ నేల చూపులు చూశాడు.

సదాశివరావుకి అర్థం కాలేదు.

''లోకనాథం ? ఏం కావాలంటే చెప్పవేం?'' మరోసారి రెట్టించేడు.

లోకనాథం తేరుకుంటూ చిన్నగా అన్నాడు — ''సర్ ! మీరిందాక సుబ్బారావు ముందు మీ పాంటు విప్పారా ?''

సదాశివరావు ఉలిక్కిపడ్డాడు. కుర్చీలో నిటారుగా అయ్యేడు. ''ఎవరు చెప్పారు నీకు ? సుబ్బారావు చెప్పాడా ?'' ప్రశ్నించాడు తీక్షణంగా చూస్తూ.

''యస్ సార్ ! అతనే చెప్పాడు.''

''డామిట్ ! నాతో బెట్ చేసి ఓడిపోయానని చెప్పకోకుండా ఇలా చెప్పకుంటున్నాడా ?'' బాగా ఆవేశం వచ్చింది సదాశివరావుకి.

''ఆఫీసులో మిమ్మల్ని అందర్నీ చేసినట్లుగా నన్నూ ఫూల్‌ని చేసి డబ్బు లాగుదామనుకొన్నాడు. నాతో పందెం కాశాడు. అది కూడా నేనీ రోజు అండర్ వియర్ తొడుక్కురాలేదని. మర్చిపోయానుట — పాంటు విప్పి చూపించి నోరు మూయించేను. మళ్ళీ ఎప్పుడూ ఇట్లాంటి బెట్స్ ఎవ్వరితోనూ చెయ్యొద్దని చీవాట్లు వేసి పంపించేను'' గర్వంగా అన్నాడు.

విని దిగాలుగా మొహం వ్రేలాడేసాడు లోకనాథం. మొహాన అలుముకున్న చెమటల్ని అరచేతులో తుడుచుకుంటూ,

''ప్చ్ ! బాడ్‌లక్ ! ఈ రోజు లేవగానే ఎవరి మొహం చూశానో ?'' అని గొణుక్కొన్నాడు. స్వగతంగానే అయినా కొంచెం గట్టిగానే ! సదాశివరావు అది విన్నాడు.

లోకనాథంవేపు చూశాడు. అతని మొహంలో మార్పు కనిపెట్టాడు.

''వాట్ హాపెండ్ మిస్టర్ లోకనాథం ? ఈజ్ ఎనీథింగ్ రాంగ్ విత్ యూ ?'' అని ప్రశ్నించాడు.

''యస్ సార్ ! నేను చెప్పలేదూ ... ఆ సుబ్బారావ్ నిజంగానే బ్రిలియంట్ సార్. నా కొంప నిలువునా ముంచాడు.''

''ఎందుకు... ? ఏమైంది... ?''

''అతను నాతో పందెం కాసేడు సార్ !''

''ఏ విషయంలో ?''


''ఈరోజు మీచేత మీ పాంటు విప్పించుతానని. నిజంగానే చేసాడాపని. ఇకనేం... ? నేను ఓడిపోయాను. ఐదూ, పదీ కాదు సార్... రెండొందల రూపాయలు. ఇవ్వకపోతే అతను ఊర్కోడు —''

నీరసంగా అడుగులువేస్తూ వెళ్లిపోయేడు లోకనాథం. వెనక అవాక్కయి, నోరు తెర్చుకొని చూస్తుండిపోయేడు సదాశివరావు.

అంటే, తనతో ఏభై రూపాయలు ఓడిపోయి, బయట లోకనాథంవద్ద రెండొందలు గెలుద్దామనుకున్నాడన్నమాట... ముందుగానే సుబ్బారావు. గాడ్... ! ఎంతబాగా యాక్టు చేశాడు ? తనముందు ఓడిపోయినట్లుగా... దిగాలుగా మొహంపెట్టాడు.

తను వెనక్కి తీసుకోమన్న ఏభై రూపాయలూ... ఎంత ఇదిగా వెనక్కి తీసుకొని... జేబులో పెట్టుకున్నాడు ? ? ?

''డర్టీ స్కౌండ్రల్... !'' పళ్ళు బిగబట్టి, ముక్కుపుటాలెగురవేస్తూ... కసిగా గొణుక్కున్నాడు మేనేజరు సదాశివరావు. ●



daCunha-GCM-26 TL

బొమ్మల మహాభారతం — శ్రీకృష్ణ రాయబారం — మండపాక సీతారామాంజనేయులు

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]


"తేచు...తేచు...
తేచూ... అంటే?"
"అంటే,
విజయస్ప్రేతో నీవు
ఏడు నెలలు ఎదిగావన్నమాట"
Vijayaspray
The answer to a mother's prayer
Vijayaspray
Superior Milk Food For Babies
విజయస్ప్రే. మాంసకృత్తులు, విటమిన్లు మరియు ఖనిజ పదార్థాలతో సమ్మిళితమైన శిశు ఆహారం. తేలికగా జీర్ణంకాగలదు. సులభంగా నీటిలో కరుగగలదు. ఆరోగ్యసూత్రాలకు అనుగుణంగా తయారుచేయబడింది. విజయస్ప్రేను చాలా సులభంగా కలుపుకోవచ్చు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తయారుచేయబడిన విజయస్ప్రే భారతదేశపు పసి పాపలకు చాలా అనువైన శిశు ఆహారం. విజయస్ప్రే తల్లి పాలవలె తియ్యగా ఉండేట్లు తయారు చేయబడింది.
అవును, మీ పాప ఆరోగ్యానికి డాక్టర్లు సిఫారసుచేసే శిశు ఆహారం... విజయస్ప్రే!
విజయస్ప్రే
కన్నతల్లి అనురాగానికి ప్రతిరూపం
ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఒక శ్రేష్ఠమైన ఉత్పన్నం (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
అమ్మకందార్లు,
స్పెన్సర్ & కం. లిడ్.
?971A TEL

ఫాలాక్షుని డైరీ

గొడ్రాళ్ళకు గర్భం!

గొడ్రాలు కైనా కడుపు ఫలించేలా చేయగాలనని చాలెంజి చేయడమే గాక, తిరుచిరాపల్లికి చెందిన ఓ ప్రఖ్యాత శస్త్ర వైద్యురాలు ఓ ఇద్దరు గొడ్రాళ్ళగా చలామణి అవుతున్న ఆడవారికి కడుపు తెప్పించిందట. ఒకావిడకు నెలలు నిండితే మరో ఆవిడకు నెల తప్పిందట. ఈ వైద్య విధానాన్ని చెప్పడానికే గాక, తన పేరునూ బయటపెట్ట ఆ డాక్టరు గారు సుముఖించలేదట.

బెదిరింపు!


తిరుపత్తూరులోని షణ్ముఖ సినిమా థియేటరు అధిపతి గోవిందసామి అనే ఆయన కొడుకు ఏడేళ్ళ షణ్ముగం అనే కుర్రాడిని ఎవరో ఎత్తుకు పోయి, నీ బిడ్డ కావాలంటే పదివేల రూపాయలు చెల్లించు అని వుందట. అంతే గాక, ఆ డబ్బు నీ కంపెనీలో పని చేసి వుద్యోగం పోగొట్టుకున్న శివా అనే అతనికి ఇవ్వు. అతన్ని మేము [illegible] పంపుతాం. అతను నీ కంపెనీలో దొంగతనం చేశాడన్న రెండు వేలూ వసూలు చేసుకుని ఎనిమిది వేలివ్వు. అంతేకాక అతనికి మరల్లా కంపెనీలో మంచి వుద్యోగం వేయించు. ఈ విషయం పోలీసులకు చెప్తే నీ కొడుక్కు గతి అంతేనని వున్నదట. అయినా గోవిందసామి ధైర్యంగా పోలీసులకు చెప్తే వారు వలవేసి శివా అనే అతన్ని పట్టేశారట. అతనే యీ ప్లాను వేశాడట. పిల్లాడు సురక్షితంగా తండ్రిని చేరాడట. ఇలాంటి సంఘటనలు చూసి సినిమాలా, సినిమాలు చూసి యిలాంటివా? ఏమో!!

దుర్మార్గుల దురాగతం!

జూన్ 14 వ తేదీ కృష్ణగిరిలో బేబి అనే అమ్మాయి హాస్పిటల్ నుంచి యింటికి తిరిగివస్తుండగా ఓ కారులోంచి ఎవరో ఆమెను పిలిచి దగ్గరకు రాడంతోనే లోపలకు లాగేసి కారును పరుగున పోనిచ్చేశారట. ఆమెను తిరిగి 15 వ తేదీన వదిలేశారట. నన్ను ఎత్తుకు పోయిన దుర్మార్గులు నన్ను బెదిరించి, నా శీలాన్ని అపహరించి నన్ననుభవించారని ఆమె పోలీసులకు రిపోర్టిచ్చినదట. తనని కారులో తొగరపల్లి గ్రామానికి తీసుకు పోయి, అక్కడో ఖాళీ యింట్లో పెట్టినట్టు వారిలో తానెరిగిన జయరాజు అనే అతనున్నాడనీ అతను తప్ప మిగతా వాళ్ళను తానెన్నడూ చూడలేదని ఆమె తన రిపోర్టులో పేర్కొన్నదట.

నోరు [illegible]

శంకరగిరి అనే వూరికి చెందిన 45 ఏళ్ళ మరుదమ్మ వూరుచివరనున్న ఓ పొలంలో గడ్డికోసుకుంటూండగా ఆ పొలం సొంతదారు చంద్రన్ వచ్చి తిట్టాడట. ఇంతమంది కోసుకుంటూండగా నన్నే తిట్టావేం? నీకేం పోయ్యేకాలం వచ్చింది అని మరుదమ్మ శక్తి వంచన లేకుండా శాపనార్థాలు పెట్టేసరికి ఆ భాష అవతలంత ధారాళంగా రానందువల్లా, నోరాడనందువల్లా చివరికి చేతికి పనికల్పించాడట. చేతిలోని కొడవలితో కోపంతో, ఆవేశంతో నాలుగు ఉతుకులుతికేసరికి మరుదమ్మ విలవిలా తన్నుకు చనిపోయిందట.



కడుపు నెప్పి భరించలేక పిల్లలతో తల్లి ఆత్మహత్య!

వెల్లసముద్రం అనే వూరికి చెందిన 28 ఏళ్ళ రాజమ్మ అనే ఆమె కడుపునొప్పితో లుంగచుట్టుకు పోయేదట. తన బాధ చెప్పుకుని ఏడుద్దామంటే తన భర్త కూడా అదే బాధతో సతమతమవుతూండేవాడట. దీంతో ఆమెకు జీవితం మీద విరక్తి పుట్టి తన ముగ్గురు పిల్లలనూ తీసుకుని వూరు చివరనున్న ఓ పెద్ద బావివద్దకు వెళ్ళి పెద్ద పిల్ల 11 ఏళ్ళ జానకిని, రెండోపిల్ల 8 ఏళ్ళ సుశీలను ఆ నూతిలో తోసేసి, ఆరునెలల పసిపిల్లతో తానూ నూతిలో దూకేసిందట. తన కడుపునొప్పి తగ్గాక భార్యాపిల్లలూ ఏరీ అని వెతికిన రాజమ్మ భర్త పెరుమాళ్ళుకు ఆ నాలుగు శవాలూ నూతిలో తేలుతూ కనుపించాయట.

ముగ్గురు పెళ్ళాల మొగుడు!

కోయంబత్తూరుకు చెందిన ఓ మాజీ సిపాయి సైకిలు దొంగతనం చేస్తూ పట్టుబడిపోయాడట. [illegible] బ్రతికీ యిదేం పని అని అడిగితే, అతడు గత కొన్నేళ్ళుగా చాలా సైకిళ్ళు దొంగతనం చేసి దొరకనంగా అమ్మడం ఓ ఉద్యోగంగా చేసుకున్నట్టు తెలిసిందట. ఎందుకని అని విచారించగా, నాకు ముగ్గురు భార్యలు. వాళ్ళ కోర్కెలు తీర్చడానికి రాజమార్గ సంపాదనలు చాలడం లేదని వాపోయాడట.

కాలుష్యం [illegible]..!


తిరువాడవూరు అనే వూర్లో ఓ ఫ్యాక్టరీ కట్టాలని ఓ ప్రయివేటు సంస్థ తలపెట్టె, ఆ ఫ్యాక్టరీ వల్ల తమవూరు గాలి, నీరూ పాడయిపోతుందని ప్రతిఘటించి ఆ సిమ్మెంటు ఫ్యాక్టరీ కట్టడానికి వచ్చిన సామగ్రినంతా ఆ వూరువాళ్ళు సమిష్టిగా చేరి తగులబెట్టారట. నాశనమయిన సామగ్రి విలువ రెండు లక్షలట!

నీళ్ళ కంట్రోలు!

ఉత్తర ప్రదేశ్‌కు చెందిన సుమారు 500 గ్రామాల్లో ప్రతి వేసంగికేగాక సామాన్యంగా కూడా భయంకరమైన నీటికరువుట. అక్కడ వేసంగిలో నీళ్ళు ఒక బిందె రెండురూపాయలనుంచి నాలుగు రూపాయల వరకూ అమ్ముతారట, అలా డబ్బు పెట్టి అయినా కావల్సినన్ని నీళ్ళు కొనవీల్లేదట. అమ్మేవారు కూడా చాలా కంట్రోలుగానే అమ్ముతారటందరికీ.

రష్యాలో పశువైద్యులు!

రష్యాలో [illegible]దువేల వెటరినరీ డాక్టర్లున్నారట. వీరిలో [illegible]శాతం కేవలం హయ్యర్ సెకండరీ పాసయ్యి, వెటరినరీ శిక్షణ కోర్సులు పూర్తి చేసినవారేనట— అయితేనేమి!



జవాబు లేని ప్రశ్న

డి.కె.వి. బ్రహ్మమ్

పేదరికంలో మగ్గి, మగ్గి యిప్పటికి వొక స్థితికి వచ్చిన వ్యక్తి కిషన్ కుమార్. గుంటూరులో మెడికల్ షాపు పెట్టుకుని సుఖమైన జీవితం గడుపుతున్నాడు. అయినా వొకప్పటి బీదరికాన్ని మరువలేదు. ఆ భయమే, ఆ జ్ఞాపకాలే లేకుంటే బిజినెస్‌లో యింతటి జాగ్రత్త, శ్రద్ధ వుండేవి కావు. ఏ చెడు అలవాటూ దగ్గరికి చేరలేదు. కస్టమర్లకు కావలసిన మందులు గుమాస్తాలు అడిగి బిల్లు వేస్తూంటే, తను డబ్బు తీసుకుంటున్నాడు. ఉదయం పదకొండు గంటల సమయం.

"పది రూపాయలుంది నాయనా! మిగతా ఐదు రూపాయలూ రెండు మూడు రోజుల్లో యిస్తాను. పిల్లవాడి జ్వరం ముమ్మరంగా వుంది. డాక్టరు మందులు త్వరగా తెమ్మని అంటున్నాడు" అంటున్నది ముసలావిడ ఎవరో?

"ఆఁ ఆఁ లేదు లేదు! పది రూపాయల కొచ్చే మందులు మాత్రం తీసుకెళ్ళు. అప్పు యిచ్చే పద్ధతి మా దగ్గర లేదు." గుమాస్తా పాండురంగం అన్నాడు.

"వుంటే ఎందుకిస్తాను నాయనా! పిల్లాడికి అపాయంగ వుంది. ఎక్కడా డబ్బులు వీలుపడలేదు. నీ కడుపు చల్లగా వుంటుంది. మందులిచ్చి పుణ్యం కట్టుకో!"

"వ్యాపారంలో పుణ్యాలూ, పాపాలూ ఏమిటి? అర్థం లేకుండా! మా ప్రాణం తియ్యకపోతే గవర్నమెంటు ఆస్పత్రికి పోకూడదూ!"

"అక్కడికే వెళ్ళాను నాయనా! డాక్టరెవరో మహానుభావుడు. ఇక్కడ సరిఅయిన మందులు లేవు. కొన్ని మందుల రాసిస్తున్నాను, ఆ మందులు ఎట్లాగైనా తీసుకొని రమ్మన్నాడు. అక్కడికీ ఆ డాక్టరు ప్రేమతోనే చూస్తున్నాడు. నాదురదృష్టం, ఏమి చెయ్యను?"

కిషన్ కుమార్ ఇద్దరి సంభాషణనూ మౌనంగా వింటున్నాడు.

"అవన్నీ మాకు తెలీదు. నీ ఇబ్బందులు నీవి, మా యిబ్బందులు మాకున్నాయి. వచ్చే మందులు తీసుకెళ్ళు. లేదా నీ పది రూపాయలు తీసుకెళ్ళు." పాండురంగం ఖచ్చితంగా చెప్పేసాడు.

"అన్ని మందుల షాపుల వాళ్ళనూ అడిగాను నాయనా! ఎవ్వరూ ఇవ్వలేదు. నీ కొడుకే అనుకొని యిచ్చి ఆ పిల్లాడి ప్రాణాన్ని కాపాడు. మీ అప్పు తప్పక తీరుస్తాను. ఐదు రూపాయలు ఎగవెయ్యగానే నేనేం మూట కట్టుకుంటాను" ఆవిడ మెల్లగా వాళ్ళ మనస్సును స్వాధీనం చేసుకునే మాటలు అంటున్నది.

ఆమె ముక్కూ ముఖం తెలియక, షావుకారుకు ఎలా చెప్పాలో అప్పు యివ్వమని. మౌనం వుండిపోయాడు పాండురంగం.

ఆవిడ దీనపు చూపుల్ని తప్పించుకునేందుకు కిషన్ అంతకు ముందే పేపర్లో తల దూర్చేసాడు, ఆ సంభాషణేమీ ఎరగనట్లుగా. అయినా అతని మనసు ఇవ్వాలా వద్దా? అనే అనుమానంతో తర్కించుకుంటూనే వుంది. 'నీ కొడుకే అనుకొని యిచ్చి ఆ పిల్లాడి ప్రాణాన్ని కాపాడు' అన్న మాట అతని మస్తిష్కంలో గింగిర్లు తిరుగుతోంది. ప్రతి వ్యక్తికీ తన జీవితంలో ఎప్పుడో జరిగిన సంఘటనల అనుభవాలు గుర్తొచ్చి అతని నిర్ణయాలను వున్నపళంగా మార్చివేస్తుంటాయి. ఏ జన్మలో ఏమి అనుబంధం వుందో, ఆమె మందుల కోసం ప్రాధేయపడడం అతన్ని ఆలోచనలకు గురిచేసింది. ఫలితంగా చూసి చూసి లాభం లేదనుకొని మెట్లు దిగిపోతున్న ఆ ముసలామెను పిలిచి, మిగతా మందులు కూడా యివ్వమని పాండురంగాన్ని ఆదేశించాడు కిషన్.

"మీ మేలు ఈ జన్మలో మరచిపోలేను నాయనా!" మందులు తీసుకుంటూ అంది ఆవిడ, కిషన్ ముఖంలోకి చూస్తూ.

ఆమె ముఖంలో కన్పించిన కృతజ్ఞతను కొన్ని సంవత్సరాల క్రిందట తన తల్లి కళ్ళల్లో చూసాడు. ఆ తర్వాతెప్పుడూ అంత కృతజ్ఞత కలిగిన మనుష్యుల్ని చూడలేదు.

అన్నిటికన్నా తక్కువ ధరకు
అన్నిటికన్నా ఎక్కువ శుభ్రత



ఇతర అన్ని డిటర్జెంట్ బార్‌లకంటె ఎంతో ఎక్కువ ఉత్తమమైనది, ఎంతో ఎక్కువ అదావిచ్చేది మరియు సబ్బులకంటే 1½ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది.

నీలి రంగు స్వస్తిక్ డిటర్జెంట్ ఉతుకే బార్

ఒక మారు స్వస్తిక్ బార్...మరి ఎప్పటికీ స్వస్తిక్ బార్

Shilpi DM 9 A/80 Tel.

"ధర్మపథం" విశ్వామిత్రుని బ్రహ్మర్షిత్వం

విశ్వామిత్రుడికీ, వసిష్ఠునికీ పరస్పర విరోధం ఉండినట్లు ప్రసిద్ధి. ఆ ద్వేషం విశ్వామిత్రుడి పట్టుదల వల్ల కలిగినదే. తన్ను అతడు ఎంత ద్వేషించినా వసిష్ఠుడు మాత్రం శాంతంగానే ఉండేవాడు. క్షత్రియుని పరాక్రమం కంటె తపోబలమే గొప్పదని ఒక సందర్భంలో గ్రహించి విశ్వామిత్రుడు, తాను వసిష్ఠునంతవాడు అగుటకు తీవ్రమైన తపస్సు చేశాడు. అతడు మహర్షి అయినట్లు దేవతలు ఒప్పుకొన్నారు. ఆ మాట వసిష్ఠుడనాలన్నాడు విశ్వామిత్రుడు. రాజర్షి అయినట్లు వసిష్ఠుడన్నాడు. "బ్రహ్మర్షి" నైనట్లు చెప్పవలెనని విశ్వామిత్రుడు కోరగా "సరేలే! నా అంతవాడవే!" అని దేవతల ప్రార్థనపై వసిష్ఠుడు ఒప్పుకోవలసి వచ్చింది.

ఇది అందరూ చెప్పుకునే గాథే!

ఈ విషయాన్ని గురించే మరొక గాథ ఉన్నది. అదే సముచితంగా కానవస్తుంది.

విశ్వామిత్రుడు, తాను బ్రహ్మర్షి కావాలనే సంకల్పంతో ఘోరమైన తపస్సు చేశాడు. దానివల్ల కలిగిన తాపానికి ముల్లోకాలూ నశించిపోయే ప్రమాదం కలిగింది. అప్పుడు దేవతలు అతన్ని తపోవిరమణకు ప్రార్థింపగ, "వసిష్ఠుడు తనతో సమానునిగా నన్ను అంగీకరిస్తే, తపస్సు మానెద" నని విశ్వామిత్రుడన్నాడు. దేవతల ప్రార్థనపై వసిష్ఠుడు వచ్చి "నా అంతవాడవే! ఓ రాజర్షీ! తపస్సు మాను" అని అన్నాడు. విశ్వామిత్రుడు తపస్సు చాలించాడు. కాని వసిష్ఠుడు తన్ను బ్రహ్మర్షి అని అనకుండా 'రాజర్షి' అని అన్నందుకు ఆ మునిపై తీవ్రమైన కోపం కలిగింది. వసిష్ఠుణ్ణి చంపాలనే చెడ్డ సంకల్పం కలిగింది. ఆ విశ్వామిత్రుడు వాడియైన కత్తి పట్టుకుని వసిష్ఠుడున్న చోటికి పోయి, వెనుకనుంచి అతన్ని పొడిచి చంపాలని నిశ్చయించుకుని రహస్యంగా నుంచున్నాడు. అప్పుడు వసిష్ఠుడు శిష్యులకు ఏదో ఉపదేశం చేస్తున్నాడు. సందర్భాన్ని బట్టి విశ్వామిత్రుడి ప్రస్తావన వచ్చింది. "ఆ మహర్షి హృదయం పవిత్రమైనది. చల్లనిది. స్వచ్ఛమైనది" అని యింకా ఏమేమో చెప్పుకుపోతున్నాడు. విశ్వామిత్రుడు దానిని విని నిలువునా నీరయిపోయాడు. తన తప్పు తెలుసుకుని చేతనున్న కత్తిని దూరంగా పారవేసి, వసిష్ఠుని ముందుకు వచ్చి అతని కాళ్ళు పట్టుకుని, "మహాపరాధం! క్షమించాలి" అని అన్నాడు. వసిష్ఠుడు "ఓ బ్రహ్మర్షీ!" అని అతనిని లేవనెత్తి బ్రహ్మర్షులు కూర్చునే ఆసనంపై కూర్చుండబెట్టి గౌరవించాడు. "ఇదివరకు నీవు రాజర్షివే గాని, యిప్పుడు బ్రహ్మర్షివయావు" అని అభినందించాడు.

అహంకార మమకారాలు, రాగద్వేషాలు ఉన్నంత కాలం ఏ మహామునీ కూడా బ్రహ్మర్షి కాలేడనీ, రాగద్వేషాదులు విడిచి, బ్రహ్మతత్వాన్ని గ్రహించినప్పుడే ఆ యోగ్యత లభిస్తుందనీ, ఇంతకాలం తన్ను రాగద్వేషాలు విడవనందువల తాను బ్రహ్మర్షి కాలేకపోయాననీ విశ్వామిత్రుడు గ్రహించాడు.

— బులుసు వేంకటరమణయ్య

మందులు తీసుకొని ఆవిడ వెళ్ళాక పాండురంగం అన్నాడు —

"ఎక్కడి ప్రారబ్ధాలు మళ్ళీ మన డబ్బు! కాళ్ళా వేళ్ళా పడి పని జరుపుకుంటారు. కానీ, ఒక్కడన్నా యిచ్చినపాపాన పోయాడా పని జరిగాక? అందుకే ఆ ముసల్ది అన్నట్లు ఏ మందులషాపువాడూ మందులు యివ్వలేదేమో!"

"పోనీ ఏంచేస్తాం మరి! మాటలువింటే ముందు మనకొస్తాయి కళ్ళనీళ్ళు. ధర్మం యిచ్చామని అనుకుంటే సరి మళ్ళీ యివ్వక పోతే! రోజూ అందరికీ యిస్తామా యేం!" పాండురంగంతో యీ మాటనేసి కిషన్ కుమార్ లోపలికెళ్ళి కుర్చీలో కూర్చొని ఆలోచనలలోకి జారుకున్నాడు.

* * *

రెండూ, మూడూ కాదు. పదిరోజులు దొర్లిపోయాయి. ఐదురూపాయలూ కన్పించ లేదు. ఆ ముసల్ది కన్పించదు. కిషన్ ఎంత పనిలో వున్నా ఆ ముసల్దాన్ని ఈ పది రోజుల్లో తలచుకోని రోజు లేదంటే అతి

జవాబులేని ప్రశ్న

శయోక్తి కాదు. ఆ రోజు రెండు మూడు రోజుల్లో యిస్తానని చెప్పిన ఆ ముసల్ది ఇంతవరకూ ఎందుకు కన్పించదు? పాండురంగం అన్నట్లు ఈవిడకూడా చాలామందికిలాగే యిక కన్పించదేమో! కాలం మంచిదికాదు, ఏంచేద్దాం? అయినా ఎక్కడో వొక ఆశ! నిజానికి ఆ ఐదురూపాయలు తనకు యివ్వక పోయినా మునిగిపోయేదేమీ లేదు. కాకపోతే వొక అనుభవం నేర్చుకుంటాడు. 'ఆమె కళ్ళల్లో యివ్వకముందు కన్పించిన బాధా, యిచ్చింతర్వాత మెరిసిన కృతజ్ఞతా కూడా ఐదురూపాయల వెనుక అణగిపోయింటాయా' అని అన్పిస్తున్నది అతనికి. ఎప్పుడో వొకరోజు ఆవిడ వొచ్చి తప్పకుండా ఆ డబ్బు యిస్తుందనే కిషన్‌కు నమ్మకం. మనుషులమీద నమ్మకం జాస్తి అతనికి!

"జాలి దలిచి 'అయ్యోపాపం!' అని యిచ్చామంటే తలగొరుక్కోవడమే! పాడు లేబర్ మనుషులు. కళ్ళల్లో రక్తం కుక్కుకుని అడిగిందా ... ముండ ఆ దినం. మళ్ళా ఏమన్నా యివ్వాలనే ధ్యానం వుందా?" ముసలావిడ కన్పించనందుకు కిషన్‌తో పాండురంగం అన్నాడు.

"పాపం పెరిగిపోతోంది పొయ్యేదానికి! ధర్మానికి కాలం కాదు" రోడ్డులోకి చూస్తూ అనేసి ఆలోచనలలోకి జారుకున్నాడు, రాత్రి ఎనిమిది గంటల వేళ కిషన్.

* * *

నిజానికి ఆ రోజు అప్పు యివ్వమని చెప్పి వుండేవాడు కాదు, ఆ సమయానికి తన చిన్ననాటి సంఘటన గుర్తుకు రాకుంటే. తన జీవితానికి మరపురాని సంఘటనగా మిగిలిపోయింది అదే! ఆ సంఘటన తనకెప్పుడు గుర్తుకు వచ్చినా వొక విధమైన సంతోషం. ఆ తర్వాత బాధా, వొకప్పటి తన బీదరికపు స్థితి, ప్రేమా గుర్తుకు వచ్చి తన మనసు వొకలా అవుతుంది. తల్లి ప్రేమను ఈ ప్రపంచంలో జీవరాశి ఆరంభమయినప్పటి నుంచీ

జవాబులేని ప్రశ్న

కొన్ని కొన్ని మంది చవిచూసింటారు. కానీ తనలా తల్లి ప్రేమను అనుభవించిన వాడూ, ఆ జ్ఞాపకాలనూ, తల్లినీ గుర్తు పెట్టుకున్నటువంటి వాడు, ఇంతవరకూ లేడనే తన నమ్మకం! ఈ రోజు ఆ తల్లి తన ఎదురుగా లేకున్నా ఒకప్పటి తన బాల్య జీవితపు గొప్ప ప్రేమ దినాలూ, తల్లిని తలుచుకొని గర్వించని రోజు లేదు 'అమ్మ' అనే పదం ఎక్కడ విన్నా తన వొళ్ళు పులకరిస్తుంది

తను పగలేమేం చేసినా రాత్రి అమ్మకు చెప్పాల్సిందే! శ్రద్ధగా వినకపోతే అమ్మమీద కోపం నటిస్తాడు. అమ్మమీద కాలేసి పడుకుంటేనే, అమ్మ తన వీపుమీద వొకచెయ్యి వేసి కాకమ్మ కబురు చెపుతుంటేనే ఈ లోకంలో తనకు నిర్భయం, కమ్మటి నిద్ర! ఎంత చక్కటి మధురమైన రోజులవి. ఈ జన్మకిక రావుకదా?

ఆరేళ్ళ వయసు తనకప్పుడు. అమ్మ తల దువ్వినాక అద్దం ముందు నిలబడి తన బొమ్మ చూసుకుంటే తన బొమ్మ తనకే ముద్దొచ్చేది. బంతిలా, గుండ్రంగా, జీవకళ వుట్టిపడుతూంటే ఎంత ముద్దుగా వుండే వాడినో! స్కూలు కెళ్ళగానే తను ముద్దొస్తే నే రూములోనికి రానిచ్చేది శాంత టీచరు. పాఠం చెపుతుంటే తనకొక్కడికే చెపుతున్నట్లు తన కళ్ళల్లోకి చూస్తూ శ్రద్ధగా చెప్పేది. తనకు చచ్చేంత సిగ్గు. వొదిగొదిగి కూర్చున్నా తనలోకే చూస్తుంటుంది. శ్రద్ధగానే వినేవాడు పాఠం. వొకట్నుంచి మూడుకు ప్రమోషన్, తను 'ఇంటెలిజెంట్' కాబట్టి!


మిగతా పిల్లలు వొకర్నొకరు గుద్దుకుంటున్నా తను అటుచూడడానికి భయం! టీచరు తనలోకే చూస్తూంటుంది. తను చూపు త్రిప్పితే టీచరు అటు చూపు త్రిప్పుతుంది, ఏమి చూస్తున్నావని? వాళ్ళు గుద్దుకున్నది చాలక టీచరు గుద్దులు పడేవి జతగా!

ఒకరోజు మధ్యాహ్నంవేళ టీచరు క్లాసు రూంలో పాఠం చెబుతోంది. మాటలు తనకు తికమకగా వినిపిస్తున్నాయి. అర్థం కావటం లేదు. మండిపోతోంది జ్వరం తలనొప్పితో! కళ్ళు మూతలు పడుతుంటే ఎంత తమాయించుకున్నా లాభంలేక పోయింది. తూలి ఎప్పుడు పడ్డానో క్రింద. దిక్కుతోచలేదు టీచరు కుదిపి లేపుతూంటే!

"ఎందుకు నాన్నా అట్లా వున్నావు?" తన ముఖాన్ని రెండు చేతుల్లోకి దగ్గరగా తీసుకుని అడుగుతోంది.

జవాబు చెప్పడానికి తనకు తెలీలేదు. వెర్రిగా టీచర్ కళ్ళల్లోకి చూస్తున్నాడు తను.

"అరె! వొళ్ళు మండిపోతోందే!" అంది నుదుటి మీద చెయ్యేసి. ఆ మాటే తనకు జ్ఞాపకం! కొట్టంలో 'అమ్మ' తన ముఖంలోకి చూస్తూంది మెళకువ వచ్చి చూస్తే!



"పడుకోమ్మా! అమ్మ వస్తుందిలే. ఎవరితోనన్నా చెప్పి పంపిస్తాను నేను దగ్గరికి, ఇంటికి రమ్మనమని" అని చెప్పి అడికె తలుపు ఓరగించి పోయింది.

ఆయా వెళ్ళిపోయాక తను ఆ కొట్టంలో పడిన బాధను అర్థం చేసుకునే శక్తి రాళ్ళకు వుంటే, కరిగిపోయ్యేవి చూడలేక. ఎలా వర్ణించగలడు తను? మొత్తం ఈ ప్రపంచంలో విషాద కవులందరూ ఏకమైనా తన బాధను వున్నదున్నట్టు వర్ణించగలరా? అసాధ్యం!

అండర్‌గ్రౌండ్‌లో అటంబాంబు పేల్చితే ఎట్లా వుంటుందో అట్లా పేలిపోతోంది తలనొప్పి. వుడికిపోతోంది జ్వరంతో వొళ్ళు. ప్రపంచంలో కోట్ల మంది మనుషులు వున్నారంటారు. అయినా వొక్కడూ ఆ సమయానికి ఓదార్చేవాడు లేడు.


"దేవుడా! నా జ్వరం తగ్గించు స్వామీ!" అని ప్రార్థించడానికి, భయంతో పోగొట్టు కోడానికి ఆ చిన్నారికి తెలీదు. అదుకుంటాడో లేదో, దేవుడున్నాడో లేదో తరువాతి సంగతి. 'అమ్మ రాదే త్వరగ!' అనుకుంటూ అట్లా జ్వరంలో ఎంతసేపుండి నిద్రపోయినాడో!

అతడికి, తలుపు తీసుకుని అమ్మ కొట్టంలో అడుగు పెడుతూంటే మెళకువ వచ్చినట్లు. ఎంతగా అమ్మనే తలచుకుంటూ వుండకపోతే, ఆ సమయంలో కూడా అమ్మ అడుగు పెట్టగానే తనకు మెలకువ వస్తుంది? యుగాలకు ముందే అమ్మ మనసూ, తన మనసూ ఒక్కటయ్యాయి. భుజంమీద పడుకోబెట్టుకుని డాక్టరు దగ్గరికి పోతూ దార్లో అంది అమ్మ—

"నాన్న ఎక్కడ తాగి పడున్నాడో" అని. తనుంచి మౌనమే జవాబు.

డాక్టరు అడిగినంత డబ్బు అమ్మదగ్గర లేదు. డబ్బుకు తగినన్ని మాత్రలు ఇచ్చాడు ఆ పల్లెలో డాక్టరు. రాత్రి ఎట్లా నిద్ర పోయాడో తనకు తెలీదు. ప్రొద్దున్నే మళ్ళీ అదే జ్వరం!

"పూర్వం ఎక్కడా డబ్బు పుట్టలేదే! పాపిష్టిదాన్ని, ఏమి చేస్తే తగ్గుతుందీ ఖర్మం పట్టిన జ్వరం" తనలో తనే అనుకుంటున్నట్లుగా పైకి అంటున్నది అమ్మ, మోకాళ్ళమీద తల వొంచుకొని కళ్ళను పిళ్ళ కుక్క!


శుభవార్త!
रुपया
1
RUPEE
1974
ఇదిగో
భాగ్యలక్ష్మి
మీ తలుపుతడుతుంది!
మీ అదృష్టానికి అలంకారంగా అతి త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లాటరీ
భాగ్యలక్ష్మి మిమ్మల్ని వరించబోతోంది.
మీ ఇంట ధనరాసులు కురిసే తరుణం ఆసన్నమైంది సిద్ధపడండి!
లక్షాధికారి కావటానికి భాగ్యలక్ష్మి లాటరీ ఒక్కటే మార్గం!
భాగ్యలక్ష్మి లాటరీ టిక్కెట్లు అమ్మే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రేడింగ్ కార్పొరేషన్ ఏకైక ప్రతినిధిగా నియమించబడింది.
స్టేట్ లాటరీస్ డైరెక్టరేట్ చే జారీ చేయబడినది.
ఏజెంట్లుగా ఉండదలచుకొన్నవారు
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్,

జవాబులేని ప్రశ్న

రాత్రి తినడానికి అన్నంలేదు అమ్మకు! అప్పుడప్పుడూ తన కుటుంబానికి పస్తులు మామూలే! ఆ వళ్ళలో ఒకరోజు పనుంటే రెండ్రోజులు పని వుండదు.

తన చిన్ని మనసు కూడా బాధ పడుతోంది ఈ కష్టాలకు! ఏ శక్తి పట్టింగో, ఏ ప్రేమ బంధంతో ఆ సమయానికి టీచరు వచ్చింది యింటికి. అమె గొప్ప మనసుతో, బ్యాగలోంచి డబ్బులు తీసిచ్చింది అమ్మకు. మందులిప్పించమని [illegible] చేసుకున్న, అప్పుడు అమ్మ కళ్ళల్లో కనిపించిన ఆ వెలుగూ, కృతజ్ఞతా భావం, మళ్ళీ యింత వరకూ ఎవరి కళ్ళల్లోనూ చూడ్లేదు, ఈ మధ్య ఆ ముసల్దానిలో తప్ప!

ఆ దీనస్థితిలో తన టీచరే ఆదుకోకుంటే పరిస్థితి విషమించి అమ్మ చనిపోయి వుంటే చేసేదేముంది? ఏంటకుండి చనిపోవడం లేదు అట్లా?

"ఏమిటి సార్! బాధపడుతున్నారు. కళ్ళల్లో నీళ్ళెందుకు" పాండురంగం అడుగుతుంటే, ఆలోచనల నుంచి తేరుకుని కళ్ళు తుడుచుకున్నాడు మౌనంగా?

మరొక నాలుగైదు రోజులు గడిచిపోయాయి. రోజుకు ఒక్కసారైనా ఆ ముసలవిడను తలుచుకుంటూనే వుండేవాడు కిషన్ కుమార్! రాత్రి తొమ్మిది గంటల సమయం! షాపు కట్టేద్దామా అనుకుంటూంటే, [illegible] రోడ్డుకెదురుగా దూరంనించి తన షాపువైపే వస్తూ కన్పించింది. ఆవిడను చూడగానే కిషన్‌కు చెప్పరాని సంతోషం! తన ఊహ తప్పు కాలేదు. ఇప్పటికైనా వారోజు తప్పకుండా వస్తుందనే [illegible] తన నమ్మకం! పాండురంగం కూడా ఆవిడను గమనించాడు. నోరు తెరుచుకొని ఆశ్చర్యంగా చూస్తున్నాడు. రాగానే బొడ్లో దోపుకున్న డబ్బు తీసిచ్చింది ఆమె!

"వస్తావో, రావో అనుకున్నాను. [illegible]దవ్వా!" పాండురంగం అన్నాడు డ్రాయర్‌లో డబ్బు వేస్తూ.

కిషన్ నవ్వుకున్నాడు. ఆవిడా నవ్వింది.

"ఎంత మాట నాయనా! చెప్పానుకదా ఆ రోజే! పది రూపాయలు ఎగవేస్తే నేను మూటకట్టుకుని పోయే దేమిటని? ప

ప్రశ్నావళి!

కె. రామలక్ష్మి

కె. జి. హెచ్. రెడ్డి. - కూనవరం

ఎక్కువమంది డాక్టర్లు పేషంట్లని కసురుతూ ట్రీట్‌మెంట్ చేస్తారెందుకు?

కొందరు పేషంట్లు రోగం వచ్చినప్పుడె బంగాళాదుంప వేపుడు తినవచ్చా? బచ్చలి కూర పులుసు తినవచ్చా అంటూ ప్రాణాలు తీస్తారు కనుక!

అబద్ధం కథ అయితే నిజం ఏమవుతుంది?

వాస్తవం కావాలి— అదే జీవితం కావాలి.

జర్నలిస్టుల ఎదుట రాజకీయవేత్తలు మనసు విప్పి మాట్లాడరట.

ఏమి రాస్తారో అని భయం. కాని జర్నలిస్టులు గాసిప్ మాంగర్స్ కాదు. వార్త ఉంటేనే రాస్తారు.

ఎన్నికలలో పనికిరానిది ఏది?

నిజం!

కె. ఎల్. ఆర్. జి. - బళ్ళారి

ఆడపిల్లలకు తండ్రిపై ఎక్కువ ప్రేమ ఉంటుంది. ఎందుకు?

తండ్రి ముద్దు చేస్తాడు. తల్లి ఆంక్షలు పెడుతుంది. అందుకే తల్లి రాక్షసిలాగా, తండ్రి దేవుడిలాగా అనిపిస్తారు పిల్లలకి.

వి. ఎస్. ఎన్. — విశాఖపట్నం

ఆడపిల్ల పుట్టిందా? ఆడవాళ్ళపై మీ అభిప్రాయం? మా అబ్బాయికి కాస్త కట్నం చాలనే అమ్మలపై వరకట్న నిర్మూలన ఎంతవరకు జరుపగలం?

ఆడపిల్లని నవమాసాలు మోసిన ఆమె ఒక భారం అన్న సంగతి గ్రహించే తల్లులలా అనుకుంటారేగాని నిజంగా భారం అనికానే కాదు. నిజానికి తల్లిదండ్రులపై ఆడపిల్లకుండే అభిమానం ఆప్యాయత అబ్బాయిలకి ఉండనే ఉండదు. ఇక కాస్తంత కట్నాల కోర్కె— తల్లుల మీద నెట్టడం— తాము తప్పించుకోడానికే— అమ్మ ఒప్పుకోదు ఏంచేద్దాం అన్న వంకే కాని నిజం కాదు. అన్నిటా తమ పంతాలు నెగ్గించుకొనేవాళ్ళు— ఈ ఒక్క విషయంలో తల్లి కొంగు చాటున దాక్కోవడం ఎందుకో?

కబీరు — తిరుపతి

పెళ్ళయ్యాక, అత్తవారింటికి భర్త వెంట భార్య పోకుండా, భర్తనే తల్లిగారింటికి పిలుచుకు పోయే స్థితికి ఆడవాళ్ళు రాగలరా?

ఆడదానికిష్టం లేకపోయినా — జీవితం సుఖంగా బాధ్యతలు లేకుండా సాగిపోతుందంటే — మగవాడె— అందుకు సిద్ధం అవుతాడేమో ఎవరూ చూడొచ్చారు?!

వి. ఎస్. — బృందావన్ (యు. పి.)

కట్న పిశాచం రెండు చేతులతో మధ్యతరగతి కుటుంబాలను కబళిస్తున్న ఈ కాలంలో భార్యాభర్తలు ఒప్పుకున్న పక్షంలో ప్రభుత్వం బైగమీ చట్టాన్ని ఎమెండు చేయవచ్చును కదా? అవ్ కోర్సు కట్నం తీసుకోకుండా!

ఏమి ఔదార్యం మహాశయా ఆడదాని కష్టాలమీద! బైగమీ చట్టం ఉండగానే రెండేసి సంసారాలు బాహాటంగా చక్కపెడుతున్నారే— అదిసవరిస్తే— రెండు చేతులా కట్నం గుంజి, సంపాదించే ఇద్దరు పెళ్ళాలని కట్టుకట్టుకుని — హాయిగా కాలం— క్లబ్బుల్లోనో, బార్‌ల్లోనో గడపవచ్చుననా? చూడండి, మహార్యులకి భయం లేనట్టు సంస్కారం లేనివాళ్ళని చట్టం ఏం చెయ్యలేదు. అయినా ఆడదానికి పెళ్ళి మినహా ఇంకో దారి లేదా? సంపాదింపకల ఆడది—సంపాదించే మగవాడికేం తీసిపోయిందో నా కర్థం కాదు. ప్రకృతిరీత్యా ఆడది మగవాడికంటే గొప్పది. వృత్తిరీత్యా అతనికి సమ ఉజ్జీ.

యు. యు. యు. - ఎమ్మిగనూరు

అజ్ఞానానికి తోబుట్టువు స్వోత్కర్ష అంటే?

ఏముందీ! గొప్పగా ములగ చెట్టెక్కేసి కింద పడ్డం! ఎవరేనా ఎక్కిస్తే ఎక్కడం తెలివి తక్కువ. తావే ఎక్కడం అజ్ఞానం!

ఆర్. బి. ఎస్. — గుడివాడ

మీరు రేపూర్లో ఉంటారు? అనుమానంవచ్చింది.

1944 నుంచీ మద్రాసులోనే వాసం!

భరోసా లేకుండా జాలి తలచి యిచ్చిన మీమ్మల్నే మరచిపోతే అంతకన్నా పాపం ఇంకొకటుంటుందా? మీలాంటి ధర్మప్రభువులు అక్కడక్కడా వుండబట్టే ఈ ప్రపంచం ఇప్పటికీ వుంది.'' బదులుగా ఆ అవ్వ అంది. కిషన్ మౌనంగా విన్నాడు.

ఖచ్చితంగా ఇటువంటి మాటలే తన ఆరోగ్యం బాగయ్యాక అమ్మ టీచర్‌తో చెప్పి, డబ్బులు తిరిగిచ్చి తన కృతజ్ఞతను వెల్లడించుకుంది.

''పిల్లాడికి వొళ్ళు బాగుందా అవ్వా? పిలుచుకొని రాకూడదూ మరి!'' కిషన్ అన్నాడు.

పాండురంగం మీది చూపు కిషన్‌మీదికి త్రిప్పింది మెల్లగా అవ్వ!

ఆషాపులో కొన్ని క్షణాలు మౌనం తాండవించింది. ఉన్నట్టుండి ఆవిడ కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. 'ఇదేదో చెడు వార్తలా వుందే!' అనుకున్నాడు కిషన్.

''ఏ జన్మలో ఏ పాపం చేసానోనాయనా పాపిష్టి దాన్ని, నన్ను తీసుకొనిపోక మిగిలిన ఆ వొక్క వొక్క మనుమన్ని తీసుకుపోయాడు ఆ రాతి గుండె దేవుడు, ఈ జీవచ్ఛవాన్ని మిగిల్చి! బాధతో పగిలినన్నా పగలలేదు నా గుండె...'' ఇంకా ఏమిటో చెప్పబోతున్నది. కిషన్ మనసును ఈ వార్త చావుదెబ్బ తీసింది. ఆవిడ మాటల కడ్డంవస్తూ—

''మందులు వాడలేదా?'' కళ్ళల్లో నీళ్ళు తిరుగుతూంటే తమాయించుకుంటూ అడిగాడు.

''రెండ్రోజులు వాడినా పాడు జ్వరం తగ్గలేదు. డాక్టరు 'అత్యవసరం' అని మళ్ళీ మందులు రాసిచ్చాడు. ఎవరిస్తారు మళ్ళీ నాకు అప్పు అంత ఖరీదువి! నా అశక్తతకూ, దురదృష్టానికీ నాలో నేను కుమిలిపోతూ ఆ మంచం దగ్గరే మూడు రోజులు కాచుకుని పడివున్నాను. ఆ ఉదయం మంచంలో వూపిరి ఆడి పోయింది...'' మాట రాక భోరుమని ఏడుస్తూ, నోటో గుడ్డ కుక్కుకుని కనుచూపు మరుగైపోయింది.

''తాము చేసిన సహాయం ఫలితమివ్వక పోయినా, తనకు కష్టాలెన్నిఉన్నా తిరిగి ఆ డబ్బును యిచ్చిన'' ఆమె నిజాయితీని మెచ్చుకోకుండా వుండలేకపోయారు కిషన్, పాండురంగంలు.

ఆరోజు తాము మాట్లాడిన మాటలకూ, నిర్లక్ష్యానికీ ఆవిడకు క్షమాపణ చెప్పుకోవాలనుకున్నారు యిద్దరూ.

''ఎవరిస్తారు మళ్ళీ నాకు అప్పు?'' అన్న ప్రశ్న ప్రశ్నగానే మిగిలిపోయింది. ఎందరో అనాథలు ఆటువంటి వాళ్ళు! ఆ ప్రశ్నకు తన దగ్గర జవాబులేదు.

ఆవిడ మళ్ళీ కనిపిస్తుందని కిషన్ నమ్ముతూనే వున్నాడు కొన్నినెలలకు కూడా! ఆ రోజు రాత్రి ఊరికి దూరంగా బావిలో ఆ వూపిరి ఆగిపోయిందనీ, ఆవిడిక కనిపించదనీ ఆ 'బ్రహ్మ'కు తెలుసు కానీ వాళ్ళకేం తెలుసు పాపం!

ప్రశ్నావళి

జె బి. ఆర్. — మొలగపల్లి

కామం పవిత్రమైనదని అనుకోవడం మంచిదా? లేక కామం పాపమైనదనుకోవాలా?

"పవిత్రమైనదనుకొంటున్నారు కనుకనే తీరని కామాలూ, ఆమె రాత్రులూ, ఆమె యవ్వనాలూ— ఆంధ్రలో సబ్ టైటిల్స్ కూడాలేకుండా ఆడేస్తున్నాయి— తెలుగు సినిమాలలో పోటీపడి.

బి. ఎల్. బి - అలంపూరు

ఆడవాళ్లు అలంకరణ పేరుతో మన నాగరికతను మరిచిపోతున్నారు.

మనవాళ్లు ఆధునికులు కావచ్చును గాని— ఆడది కాకూడదా?! నాగరికత మన మనస్తత్వంలో వుండదు. మన మాటల్లో చేతల్లో ప్రవర్తనలో వ్యక్తం అవుతుంది.

ఎస్. కె ఆర్. — విశాఖ

ఆంధ్రపత్రిక వీక్లీలో చూసేది మీ ప్రశ్నావళి కాలమ్ మాత్రమే. అదీ చూడడం మానమంటారా? లేక వ్యక్తిగతమయిన చౌకబారు ప్రశ్నలకి సమాధానం ఇవ్వడం, మానేస్తారా?

ఏవి చౌకబారు బ్రదర్— వ్యక్తిగత ప్రశ్నలా? సమాధానాలా?— నా దృష్టిలో సరదా చౌకబారు కాదు. ఏదో కుతూహలం కొద్దీనో, కొంటెతనంతోనో అడిగేవాటికి మండిపడ్డం చేతకానట్లే — ఇగ్నోర్ చేయడం కూడా చేతకాదు నాకు— దీన్లో వో వికేరియస్ ప్లెజర్ లేదంటారా? అరుద్రగారి గెడ్డం మీదా, నా పిల్లల మీదా— మా ఇంట పిల్లలకీ, కుక్కకీ ఉన్న స్నేహం మీదా అడగనివ్వండి— తప్పేముంది? రాసిన ప్రతి ప్రశ్న ప్రతి సమాధానం — సర్వజనామోదకరంగా ఉండడం— ఇంపాసిబుల్. గాసిప్ ఈజ్ నో సిన్!

ఎస్. ఎస్. ఆర్. — మణుగూరు కాలనీ

ఉల్లిపాయకూ, కళ్లకూ ఎందుకంత వైరం.

ఏం లేదు. మరీ కత్తిపీటకి ముఖం ఆన్చి ఉల్లిపాయలు తరిగితే— అంతే అవుతుంది. ఉల్లిపాయలు తరగడానికి ముందు కత్తిపీటపై భాగంలో ఒకటి సగం కోసి ఉంచేస్తే మిగిలినవి హాయిగానే తరుక్కోవచ్చు.

వై. ఆర్ ఆర్. — ఖర్గపూరు


ఆనాటి సినిమా కథ హావభావాలతో నిండి ఉంది. మరి ఈనాటి సినిమా కథ హేయభావాలతో నిండియున్నది. మరి మీ దృష్టిలో?


అంటే ప్రేక్షకాభిరుచిలో అంత మార్పు వచ్చిందన్నమాటేగా?

డి. బి. ఆర్. — మిట్టపల్లి

'తొలి వలపే తీయనిది'. మరి మలి వలపు?

తొలివలపు నిజంగా తీయనిదైతే, మలి వలపునకు అవకాశమే లేదు కదా!




తమ పిల్లల పౌష్టిక ఆహారం
గురించి తల్లులు బాధపడుతుంటారు.
అయితే సుచిత్రకు ఆ చింత లేదు...
"ఎందుకంటే, నేను మాపిల్లలకు రోజూ హార్లిక్స్
ఇస్తాను. హార్లిక్స్ ఇమ్మని డాక్టరు చెప్పినప్పటినుంచి,
ప్రతి రోజూ హార్లిక్స్ త్రాగటం మా పిల్లలకు
అలవాటు చేసాను. హార్లిక్స్ రోజంతా వారిని
ఆరోగ్యంగా, చలాకీగా ఉంచుతుందని
నాకు తెలుసు.
మీ పిల్లలకు మీరు కూడా
హార్లిక్స్ ఇస్తారు. అవును కదూ?"
"హార్లిక్స్ ప్రధాన పుష్టిదాయక పానీయం. పుష్టిదాయకమైన ఆహార పదార్థాలతో అద్భుతంగా దాన్ని రూపొందించారు. హార్లిక్స్ ఏళ్ళ తరబడి నిరంతరంగా సత్ఫలితాలను చూపిస్తోంది. మీ కుటుంబ సభ్యుల ఆరోగ్యం కాపాడేందుకూ, వారు ప్రతిరోజూ చురుగ్గా ఉండేందుకూ నేను హార్లిక్స్‌ను మీకు సిఫార్సు చేస్తున్నాను."
Horlicks
THE IDEAL FOOD DRINK
Hx-6082 Tel
హార్లిక్స్
మంచి పుష్టికరమైనది

హైదరాబాదు నోట్‌బుక్

శ్రీ దిగవల్లి వేంకట శివరావు


'ఒక జట్కా సాయిబు తల్లికి కోడలి మీద కోపంవచ్చి, ఉమ్మెత్త విత్తులు నూరి అన్నంలో పెట్టింది. ఇంటిల్లిపాదికీ చచ్చేటంత డోకులు ప్రారంభమయాయి. విషప్రయోగంతో హత్యా ప్రయత్నం చేసిందని పోలీసులు ఆమెపై కేసుపెట్టారు. జట్కా సాయిబువచ్చి అయ్యా! మా అమ్మ బుద్ధి గడ్డితిని విషం పెట్టింది. నా పరువు, ఆమె ప్రాణాలూ పోతాయి. ఆమెను కాపాడండి అని బ్రతిమాలినాడు. నాకు అదే మొదటి కేసు. సరేనన్నాను. ఆలోచించాను. విరుద్ధాహారాలు తింటే విషమవుతుందని ఆయుర్వేదంలోను, అన్య వైద్య గ్రంథాల్లోను వుంది. కోర్టులో ఫిర్యాదీలను క్రాసు పరీక్ష చేయవచ్చుగదా! అప్పుడు పట్టుకుందామని నిర్ణయించుకొన్నాను. క్రాసు పరీక్షలో వీరు చేపలుతింటారా? అనడిగాను. అవునన్నారు. ఎండుచేపల పులుసుకాచుతారా? అనడిగాను. అవునన్నారు. ఎండుచేపలు చెడిపోతే ఉమ్మెత్తగింజల విషం వంటి విషం పుడుతుంది. ఇది చేపల పులుసులో కలిగిన విషంగాని, ఉమ్మెత్త విత్తనాల విషంకాదు యువర్ ఆనర్. ఎంత దుర్మార్గురాలయినా, తల్లి, తనకొడుకు కుటుంబాన్నంతా కూలుస్తుందా? అని వాదించాను. మేజిస్ట్రేటు కేసు కొట్టివేశారు. ముసలమ్మ బతికింది. జట్కా సాయిబు వేయిదండాలు పెట్టాడు' అని సహాస్యాధిక వాక్సజీవి. ప్రముఖ న్యాయవాది శ్రీ దిగవల్లి వేంకటశివరావు అన్నారు. వృత్తిపృత్తితోను, చాల విషయాలు తెలుసుకోవడం అవసరం. ముఖ్యంగా రచయితకు, న్యాయవాదికీ చాల విషయాలు తెలియాలి. దానికితోడు హృదయస్ఫూర్తి కూడా కావాలి అంటారు దిగవల్లివారు. ఆయన పందొమ్మిదవ శతాబ్దం చివర [1898]న జన్మించారు. ఆయన ఒక సజీవ గ్రంథాలయం, నడయాడే విజ్ఞాన సర్వస్వం. ఆయన అభిమాన విషయం చరిత్ర. ఆయనతో ఇదు నిమిషాల సత్సాంగత్యంతో, యాభై పుస్తకాలు వ్రాయడానికి తగినంతసామగ్రి ఉచితంగా లభిస్తుంది. ఆయనొక సముద్రం. ఉప్పు కావలసినవారు ఉప్పు, చేపలు కావలసినవారు చేపలు, రత్నాలు కావలసినవారు రత్నాలు తీసుకు వెళ్ళవచ్చు. 82 సంవత్సరాలయినా కంఠంలో జీర లేదు. స్మృతిలో పొరలేదు. విశ్లేషణలో వైశద్యం వీడిపోలేదు. సత్యదృష్టిలో నిశితత్వం కొరవడ లేదు. ఆయన 1910 లో రాజమహేంద్రవరంలో వీరేశలింగం ఆస్తికోన్నత పాఠశాలలో ఫస్టుఫారం చదువుతుండగానే వందేమాతరం ఉద్యమ ప్రభావానికి లోనయ్యారు. "వందేమాతర మంచు నేడు వార్త యెటకటింపు పుట్టెనే, విపినచంద్రపాలు చేతవిత్తనము నాటెనే" "వందే వందే సదా స్వదేశ మాతరం సదయ హృదయ జనని నీకు చక్క మ్రొక్కెదం" అనే గీతాల నాదాలలో ఉర్రూతలూగారు. మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో బి. ఎ. చదివి, మద్రాసు లా కాలేజీలో న్యాయశాస్త్ర పట్టభద్రులయ్యారు. న్యాయవాది వృత్తి అవలంబించారు. ఇరవయ్యవ శతాబ్దం పూర్వార్ధం ఒక విధంగా న్యాయవాది యుగ మనవచ్చు. రాజకీయ, సాహిత్య, చరిత్ర, నాటకాది రంగాలలో ఎటుచూచినావారే. దిగవల్లివారుకూడా దీనికి అపవాదంకాదు. ఆయన తనకు అభిమాన విషయమయిన చరిత్రను తరచడం ప్రారంభించారు. దాని ఫలితమే కథలూ — గాథలూ [నాలుగు సంపుటాలు] విశాలాంధ్రం విస్మృతాంధ్రం, బెజవాడ బార్, మన పోలీసు వ్యవస్థ, సన్యాసుల స్వాతంత్ర్య సమరం, 1857 పూర్వరంగం, నీలాపనింద — మున్నగు రత్నాలు. పరిశోధకులకు కూడ తెలియని అపార చారిత్రక సామగ్రీతుందిలాలు దిగవల్లివారి గ్రంథాలు. 1857 పూర్వరంగంలో మద్రాసులోని అప్పటి లిటరరి సొసైటీ, ఏనుగుల వీరాస్వామి, గాజుల లక్ష్మీనరసింహసెట్టి, మున్నగు మహోద్దండ నాయకుల వివరాలు, దేశస్వాతంత్ర్యానికి మూలబంధం తీర్చిన వీరాగ్రేసరుల, చరిత్రలు ఎప్పటికప్పుడు కొత్తగా కానవస్తాయి. ఈ పూర్వరంగం ప్రేరణే విశ్వనాథ సత్యనారాయణగారి ప్రళయ నాయకుడు నవల ఆవిర్భావం. ఈషణత్రయాన్ని మించింది కీర్తిషణం. కీర్తికండూతిలేని జీవి అరుదు. దిగవల్లి వారిని ఈ కీర్తిషణ సోకలేదు. 1975లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలో సన్మానిస్తాము దయచేయండి — అని రాష్ట్ర ప్రభుత్వం కోరితే నిస్సంకోచంగా నిరాకరించారు. ఆయన తెలుగు సాహిత్యానికి, తెలుగు దేశానికి ఎనలేనిసేవ చేసిన బ్రౌనును స్మరించని ప్రపంచ తెలుగు మహాసభలో నాకు సన్మానమెందుకంటారాయన. [సత్యాగ్రహోద్యమ కాలంలో ఆయన నిర్మాణ కార్యక్రమంపై వ్రాసిన గ్రంథాలను అప్పటి ప్రభుత్వం నిషేధించింది. స్మరించుకొని నవ్వుతూ, తన కిష్టంలేని వారిని నేటి ప్రభుత్వం కూడ అలానే నిషేధిస్తున్నదేమోనన్న భావం ప్రకటించారు] నిరంతర పరిశోధన పరాయణులయిన దిగవల్లివారు ప్రస్తుతం గ్రామ దేవతలను గురించి పరిశోధన చేస్తున్నారు. గ్రామ దేవతారాధన శాక్తంలో ఒక భాగమని, ఇది తెలుగు దేశం నుంచి దక్షిణాపథమంతటా వ్యాపించిందని, దానికి నేడు తమిళ హరిజనులలో తెలుగులిపిలోని మంత్రాల తాయత్తులుకట్టుకోడం తార్కాణమని ఆయన అన్నారు. నేడుముఖ్యంగా సరైన విమర్శనంలేదు. ఆకాశానికెత్తడం, లేదా అధః పాతాళానికి తొక్కడం, అంతేకాని, వివేచనతో కూడిన విమర్శ కనిపించదు. ప్రాచీన భారతీయ సాంఘిక వ్యవస్థను గురించి తెలుసుకోవడానికిజరుగవలసినంత కృషి జరుగలేదు. 19 వ శతాబ్దికి సంబంధించిన చారిత్రక విశేషాలూ, ఆధారాలూ ఎన్నో లభిస్తున్నాయి. కాని మన ఉపేక్షవల్ల, అవి క్రమంగా మాయమై పోతున్నవి అని దిగవల్లి వారి ఆవేదన. ఈ ఆవేదనను గ్రహించి విద్యావేత్తలు, పరిశోధకులు ఈ అపార, అగాధ విజ్ఞాన పారావారాన్ని వినియోగించుకొని, తెలుగుజాతిని సుసంపన్నంచేయాలి. 19వ శతాబ్దంలో పుట్టిన విజ్ఞానమూర్తులు మనకు కొందరే మిగిలారు. వారిని వినియోగించుకొని, దీపమున్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలనే సామెతను సార్థకం చేసుకోవాలి. లేకపోతే, చేతులు కాలిన పిదప ఆకులు పట్టుకొన్నట్టు అన్న సామెత అవుతుంది. తెలుగువారు ప్రాప్తకాలజ్ఞతకు ప్రతీక. మరి ఎట్లా ప్రవర్తిస్తారో

ఉపశ్రుతి :

మా ఆశ్రయంవల్ల ఫలానావాడు రాణించాడు. ఒక లక్షాధికారి అయ్యాడు అన్నాడు ఒక పత్రికాధిపతితో ఒక రచయిత తన్ను గురించి "నిజమే! ఒక లక్షాధికారే అయ్యాడు. మూడు లక్షల సర్క్యులేషన్ ఉన్నపత్రికను ఒక లక్షకు దింపాడు" అని అన్నాడు పత్రికాధిపతి.

— తిరుమల రామచంద్ర





శ్రీ వి. వి. గిరి కాలధర్మం!



మాజీ రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి (85) మద్రాసులో స్వర్గస్థులైనారు. జూన్ 24వ తేదీ ఉదయం ఐదున్నర గంటలకు లేచి కాలకృత్యాలు తీర్చుకుని, మనుమడ్ని గిరివాధ్‌ని పిలిచి, కాసిన్ని లేంబ ఖర్జూర కాయలు తెమ్మని — ఆనక కప్పు పాలు కూడా తెమ్మని, అవి తీసుకుని మనుమడు తిరిగి వచ్చేలోగానే హాయిగా పడుకుని ప్రశాంతంగా అంతిమ శ్వాస తీసుకున్నారు. దేశం 7 రోజులు సంతాపం పాటించింది.

ఉత్తరాలు

(7వ పేజీ తరువాయి)

కథలు


30—5—80నాటి ఆంధ్రపత్రిక వారపత్రికకు విరిసిన మందారంలా "మధువాహిని" ముఖాభినయంతో శోభాయమానంగా ఉంది. గడ్డిపరకలు, మాడిపోయిన క్షీరం కథలు బాగున్నాయి. పూత కొత్త తరహాలో ఉంది. కాంచనగంగ సీరియల్ ఆసక్తికరంగా సాగుతోంది. అనుభూతి—అనుబంధం సీరియల్ రసవత్తరంగా ఉంది. ఈ సీరియల్ ఎంతో అనుభూతిని కల్గిస్తుంది. ప్రచురించిన కార్టూన్స్ హైలైట్. ముఖ చిత్రంలో వివాహం తీసుకుంటున్న శ్రద్ధ హర్షదాయకం.

వై. హేమసుందరరావు [డోర్నకల్]

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.



చతుర
నవలా ప్రపంచం...



ప్రేమతో పెంచుకుంటున్న మీ చిన్న లైబ్రరీ కోసం మీరు మక్కువతో సేకరించుకున్న నవలలు ఎన్ని...? ఎన్నో లేవా...? చుక్కల్ని తాకే ధరల్లో ఎన్నని కొనగలం అని మీ పఠనాసక్తిని అణచి పెట్టుకుంటున్నారా...?

ఆ ఇబ్బందిని సునాయాసంగా అధిగమింపజేస్తుంది 'చతుర'. నెల నెలా ఒక సమగ్ర నవలను సర్వాంగ సుందరంగా అలంకరించి అతి తక్కువ ధరకు అందజేసే ఏకైక నవలా వేదిక చతుర... ఇప్పటి వరకూ వెలువడిన 30 సంచికలలోనూ 30 నవలలను తెలుగు పాఠకులకు సమర్పించింది చతుర. కథా వస్తువులో వైవిధ్యం, రచనా సంవిధానంలో నిండుదనం, రూపురేఖలలో నూతనత్వం 'చతుర' ప్రత్యేకతలు.

132 పేజీల పత్రికలో నెల నెలా ఒక సమగ్ర నవలతో పాటు ఎన్నో మినీ కతలు, అద్భుతమైన చతుర ప్రపంచ విచిత్రాలు కూడా అందజేస్తోంది 'చతుర'. తెలుగు నవలలతోపాటు మధ్య మధ్య మణిపూసల్లాంటి ఇతర భాషల నవలల్ని కూడా అందజేస్తున్న ఏకైక మాస పత్రిక చతుర. అల్ప కాలంలోనే తెలుగు పాఠకులను ఆకట్టుకున్న నవ నవలా వేదిక 'చతుర'.



132 పేజీలు — **చతుర** — 125 పైసలే

ప్రతి నెలా 1వ తేదీకి వెలువడే నవలా తరంగం 'చతుర'.



"మామిడికాయ పచ్చడి అంటే ఇష్టం లేనిదెవరికి?
'ప్రియ' మామిడికాయ పచ్చడి అంటే
నాకు మరీ మరీ ఇష్టం." ... జయప్రద

ఇంట్లోచేసినంత జాగ్రత్తగా-స్వచ్ఛమైన
నూనె, మేలైనమసాలాలు తగుపాళ్ళలో మేళవించి
చేసిన 'ప్రియ' మామిడికాయ పచ్చడి రుచిని మీారెంతో
అభిమానిస్తారు.

మీారు కోరే పలురకాల్లో
•మామిడికాయ•నిమ్మకాయ•టమాటో•అల్లం•గోంగూర.

ఎంతో రుచి... ఎంతో రుచి... ప్రియ

KIRON/PF/807

ప్రియ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్
పోరంకి, కృష్ణాజిల్లా.

Marketed by
Margadarsi
Marketing PRIVATE LIMITED

